ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-11-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 277 పేజీలు: 12 వెల: 6.50

మీ నమ్మకమే మా తరగని సంపద
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం




శుక్రవారం వందేమాతరంగీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టాంపును విడుదల చేసిన ప్రధాని మోడీ

## భరతమాత ఆరాధన మంత్రం 'వందేమాతరం'

### 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక స్టాంపును విడుదల చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 7:** వందేమాతరం గేయం మన చిరకాలస్వప్నం లాంటిదని, ఒక ధృఢ సంకల్పానికి బీజం వేసిందని, ఒక నిత్యపఠనమే పరమావధిగా ఉన్న మంత్రమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. భరత మాత ఆరాధన సాధన అని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని ఇవి దేశప్రజలకు ఎంతో ప్రేరణనిస్తాయని మోడీ అన్నారు. వందే >>2

# రాష్ట్రంలో 3 మెగా సిటీలు



### క్లస్టర్‌వారీ విధానంలో పారిశ్రామికాభివృద్ధి

### 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధికి చర్యలు

### పెట్టుబడుల సదస్సుకు ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు

### 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సిఎం చంద్రబాబు

### రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు, 85,870 ఉద్యోగాలకు ఎస్ఐపిబిలో ఆమోదం

**విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు అవి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు, విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సిఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపిబి ఆమోదించింది. వీటి ద్వారా రూ.1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపిబి సమావేశాల ద్వారా మొత్తంగా రూ.8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండాచూడాలి. క్షేత్రస్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరిత గతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గతపాలకులు భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభంకాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజె క్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు >>2

## వి.కావేరి ట్రావెల్స్ యజమాని అరెస్టు

### బస్సు దగ్ధం కేసులో ఎ2 ముద్దాయిగా వినోద్ కుమార్

**కర్నూలు, నవంబరు 7, ప్రభాతవార్త :** ట్రావెల్స్ బస్సు దగ్ధం కేసులో వేమూరి కావేరి ట్రావెల్స్ యజమాని వేమూరి వినోద్ కుమార్‌ను శుక్రవారం కర్నూలు పోలీసులు అరెస్టుచేశారు. 2025 అక్టోబర్ 24వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో కర్నూలుజిల్లా ఉలిందకొండ పీఎస్ పరిధిలోని కల్లూరు >>2

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా

### సాస్కి నిధుల సాయంతో పల్లెపండుగ-2: డి.సిఎం పవన్



శుక్రవారం పల్లె పండగ 2.0, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన మంచి నీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని పవన్ కల్యాణ్ వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు.జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమా చారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కి నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని >>2

## అమరావతికి రూ.7,500 కోట్ల భారీ ఆర్థిక సహకారం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబరు 7:**ప్రజారాజధాని అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరిగేలా "నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సంస్థ (ఎన్ఎబిఎఫ్ఐడి) సంస్థ రూ.7,500 కోట్ల రుణాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(ఏపీ సిఆర్డిఏ)కు మంజూరు చేసింది. ఈ రుణం ద్వారా రాజధాని నగరంలోని ముఖ్యమైన నిర్మాణ పనులు వేగవంతం కానున్నాయి.రుణం మంజూరుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం అమరావతిలో నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ సామ్యూల్ జోసెఫ్, ఎన్ఎబిఎఫ్ఐడి బ్యాంకు అందించే రుణాలు ప్రాజెక్ట్ ఫైనాన్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్ కె.దినేష్, ఏపీ సిఆర్డిఏకమిషనర్ కె.కన్నబాబుకు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,మంత్రి డా.పొంగూరు నారాయణ పాల్గొన్నారు. అమ రావతి నిర్మా ణానికి లభించిన ఈ యొక్క ఆర్థిక సహకారం ద్వారా రాజధాని నిర్మాణ అభివృద్ధి పనులు వేగంగా జరగనున్నాయి.ప్రజారాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో తీర్చిదిద్దడంలో ఎన్ఎబిఎఫ్ఐడి అందజేసిన ఆర్థిక సహకారం ముఖ్యమైనదిగా పరిగణించబడుతోంది.




**Vijayawada: Andhra Prabha Colony:** Mithra Auto Agency: 7337540033. 8886063544 | **Varun Motors: Ring Road:** 9885701729 **Enikepadu:** 9885104222, 9885706831 | **Kanuru: Santosh Auto:** 7799787967 | **Eluru:** Reddy & Reddy Motors: 9533290285 | **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948424555 | **Guntur: Jayalakshmi Automotives:** 7396669031 | **Varun Motors:** 8977752604 | **Nellore: Vishnu Cars:** 7995088876 | **Bhargavi Automobiles:** 9848357778 | **Ongole: Jayalakshmi Automotives:** 9949033433.

8-11pg2exHMNWJQER 2_8-11pg2exHMNWJQER.qxd 08/Nov/25 12:10 AM Page 1



# రాష్ట్రంలో 3 మెగాసిటీలు

>> రద్దు చేయాలి. ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవ కాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసుకుని క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సా హకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆలస్యమైనా రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులు చేజారకుండా చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సా హకాలపై సంప్రదింపులు జరుపుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్దం చేసు కోవాలి. అలాగే ఎవరైనా ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు:** రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి. అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిథ్య రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రముఖ బ్రాండ్లకు చెందిన హోటళ్ల నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి" అని సీఎం చెప్పారు.

**పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి:** ఈ నెల, 14, 15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపిబి ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. తనతో పాటు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించానని.. వారు ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు.

విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సం దర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టిజి భరత్, నారాయణ, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, బిసి జనార్దన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. **12వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు:** రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్స్ లిమిటెడ్ రూ.202 కోట్లు, 436 మందికి ఉద్యోగాలు, ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్లు, 1,000 మందికి ఉద్యోగాలు, ఎన్‌పిఎస్‌పిఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,081 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు, క్రయాన్ టెక్నాలజీ లిమిటెడ్ రూ.1,154 కోట్లు, 1500 మందికి ఉద్యోగాలు, ఎస్‌సిఐసి వెంచర్స్ ఎల్ఎల్పీ రూ.550కోట్లు, 1130 మందికి ఉద్యోగాలు, ఇండిచిప్ సెమీ కండెక్టర్స్ లిమిటెడ్ రూ.22,976 కోట్లు, 1241 మందికి ఉద్యోగాలు, ఫ్లూయింట్‌గ్రిడ్ లిమిటెడ్ రూ.150 కోట్లు, 2,000 మందికి ఉద్యోగాలు, మథర్సన్ టెక్నాలజీ సర్వీస్ లిమిటెడ్ రూ.110 కోట్లు, 700 మందికి ఉద్యోగాలు, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.115 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు, కె.రహేజా కార్ప్ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,172 కోట్లు, 9,681 మందికి ఉద్యోగాలు, విశాఖ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,200 కోట్లు, 30వేల మందికి ఉద్యోగాలు, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.119కోట్లు, 2,000 మందికి ఉద్యోగాలు, ఎస్ఏఇఎల్ సోలార్ పీ12 ప్రైవేట్ లిమిటెడ్ రూ.1728 కోట్లు, 860 మందికి ఉద్యోగాలు, నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ రూ.7972 కోట్లు, 2,700 మందికి ఉద్యోగాలు, మైరా బే వ్యూ రిసార్ట్స్ రూ.157 కోట్లు, 980 మందికి ఉద్యోగాలు, విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.51 కోట్లు, 750 మందికి ఉద్యోగాలు, సుగ్నా స్పాంజ్ అండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1247 కోట్లు, 1,100 మందికి ఉద్యోగాలు, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ రూ.8570 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు, వాల్సన్ ల్యాట్స్ ప్రైవేట్‌లిమిటెడ్ రూ.1682 కోట్లు, 415 మందికి ఉద్యోగాలు, ఏఎమ్‌జీ మెటల్స్ అండ్‌మెటీరియల్స్ లిమిటెడ్ రూ.44,000 కోట్లు, 3000మందికి ఉద్యోగాలు, వాసంగ్ ఎంటర్ ప్రైస్ రూ.898 కోట్లు, 17,645 మందికి ఉద్యోగాలు, బిర్లాను లిమిటెడ్ రూ.240 కోట్లు, 588 మందికి ఉద్యోగాలు. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.1,090కోట్లు, 1250 మందికి ఉద్యోగాలు, భారత్ డైనమిక్స్ రూ.489 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు, డాజ్కో ప్రైవేట్ లిమిటెడ్ రూ.1234 కోట్లు, 1454 మందికి ఉద్యోగాలు, శ్రీవేదా ఇన్నోవేషన్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.12 కోట్లు, 1500 మందికి ఉద్యోగాలు కల్పించనున్నాయి.



శుక్రవారం సిఎం చంద్రబాబుతో సమావేశమైన మహిళా క్రికెటర్లు మిథాలీ రాజ్, శ్రీచరణి, మంత్రి లోకేష్

## మహిళా క్రికెటర్ శ్రీచరణికి రూ.2.5 కోట్ల ప్రోత్సాహకం

### ఇంటి నిర్మాణం కోసం వెయ్యి చ.గ స్థలం

### గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని సిఎం నిర్ణయం


**విజయవాడ,నవంబరు 7, ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీచరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్‌కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచు కున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకో వడం ద్వారా భారత దేశ మహిళల సత్తాచాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఆమెకు వీణ బొమ్మను జ్ఞాపికగా అందజేసారు. శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టుమాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘనస్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీచరణికి స్వాగతం పలికారు.

## వి.కావేరి ట్రావెల్స్ యజమాని అరెస్టు

>> మండలం చెట్ల మల్లాపురం గ్రామం వద్ద 44వ జాతీయ రహదారిపై చోటుచేసుకున్న వి.కావేరిట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 19మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బస్సు డ్రైవర్ మరియు యజమాని మీద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు, విచారణలో భాగంగా మొదటినిందితుడు మిరియాల లక్ష్మయ్యను అక్టోబర్ 28న అరెస్ట్ చేశారు. విచారణాధికారి పత్తికొండ డీఎస్పీ వెంకట రామయ్య నేతృత్వంలో దర్యాప్తు కొన సాగగా, ఈ కేసులో రెండవ ముద్దాయి అయిన వి కావేరి ట్రావెల్స్ బస్సు యజమాని వేమూరి వినోద్ కుమార్‌ను శుక్రవారం ఉదయం 7.30 గం.లకు పోలీసులు అరెస్ట్‌చేశారు. దర్యాప్తు కొనసాగుతున్నదని, మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు కర్నూలు పోలీసులు పేర్కొన్నారు.

## ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి సరఫరా

>> ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. డీసీఎం పవన్ కల్యాణ్ తన క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని పవన్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ టెక్నాలజీ ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో అటువంటి వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో దీనికి సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంచుకుని ఈ వ్యవస్థకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో జరుగుతున్న పనుల పరోగతిని పరిశీలించే అవకాశం ఉంటుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం" అని పవన్ కల్యాణ్ అన్నారు. గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని, పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి 1,158 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించామని తెలిపారు. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయాలని, ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని పవన్ సూచించారు. పల్లె పండగ పల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని పవన్ అన్నారు. రూ.2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షి ంచాలని అన్నారు. సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, సర్వే విభాగం కార్యదర్శి శ్రీ కూర్మనాథ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజినీర్ శ్రీ బాలూ నాయక్, శ్రీమతి గాయత్రి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం అమరావతిలో ఎన్‌బిఎఫ్ఐడి కార్యక్రమంలో బ్యాంక్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ

## బనకచర్లపై ఎపి వెనక్కి

### డిపిఆర్ టెండర్లు రద్దు: పోలవరం అథారిటీ సమావేశంలో వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్7:** బనకచర్లపై ఆంధ్రప్రదేశ్ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి డిపిఆర్ కోసం చేపట్టిన టెండర్ల ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన పోలవరం అథారిటీ సమావేశంలో ఈ అంశాన్ని వెల్లడించింది. అంతరాష్ట్ర నదీ జలాల ఒప్పందాలకు విరుద్ధంగా ఏపీ ఈ ప్రాజెక్టును చేపడుతోందని తెలంగాణ రాష్ట్రం మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వచ్చింది. దీనిపై కేంద్రానికి, సిడబ్ల్యుసికి ఫిర్యాదు చేసింది. న్యాయ పోరాటానికి సిద్దమైంది. దీంతో ఏపీ ఈ ప్రకటన చేసినట్లు సమాచారం. ఫలితంగా పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఇప్పట్లో లేనట్లేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ప్రాజెక్టుపై ఇరు రాష్ట్రాలకు ఎలాంటి వివాదం లేకుండా మరో ప్రణాళికతో కూడా ఏపీ ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు.

### వారం - వర్జ్యం

08-11-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
తదియ ఉ.7.33, చవితి తె.4.26
మృగశిర రా.10.06, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.50-7.18
దు.ఉ.6.09-7.43
శుభసమయం : ఉ.10.45-11.15
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** ఆప్తులనుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**వృషభం :** కుటుంబ సమస్యలు కొంత వరకు తీరతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం. ఆర్థికపరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మిథునం:** బంధువులతో వ్యక్తిగత విషయాలపై సంప్రదిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**కర్కాటకం :** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు. కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** ఓర్పుతో నేర్పుతో ముందుకు సాగుతాయి. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పెట్టుబడులకు అనుకూలం.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**తుల :** ఆస్తి విషయాలలో నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి. ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు.

**వృశ్చికం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. నూతన సంస్థలనుండి ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితులకు మాట సహాయం అందిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం. ఆరోగ్యంపట్ల మెలకువ అవసరం.

**మకరం:** సంఘసేవా సంస్థలకు డబ్బు రూపేణా మీ వంతు సహాయాన్ని అందిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. వాహనసౌకర్యం కలదు.

**కుంభం:** భూమి, ఇళ్ల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరమైన లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి.

**మీనం :** నూతన కార్యక్రమాలను ప్రారంభించాలో నిర్ణయించుకొనడం కష్టతరమవుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఆరాధన మంత్రం 'వందేమాతరం'

>> మాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదలచేసామని, ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుందని అన్నారు. మన వందేమాతరం మూలభావం భారత్, తల్లి భారతి అని అన్నారు. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్‌స్టేడియంలో వందేమాతరం 150వ సంస్మరణ దినోత్సవంలో పాల్గొని మాట్లాడిన మోడీ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తినింపిందని గుర్తుచేసారు. 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలునిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. వందేమాతరం గీతం 1875 నవంబరు ఏడోతేదీ బంకింగ్ చంద్ర ఛటర్జీ రచించారు. ఈ గీతం తొలిసారిగా ఛటర్జీ రాసిన ఆనంద్‌మఠ్ నవలలో ప్రచురించారు. అప్పటినుంచి జాతీయ గీతంగా ఆలాపనలోకి వచ్చింది.

**వందేమాతరం చరణాలు తొలగించేసారు!**

వందేమాతం జాతీయ గీతానికి 150 యేళ్లు నిండాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ ఉత్సవంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ.. వందే మాతరం గీతంలోని కొన్ని ముఖ్యమైన చరణాలను 1937లో తొలగించినట్లు ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ మోడీ ఆ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. విభజనకు చెందిన కొన్ని చరణాలను ఆ గేయం నుంచి తొలగించారని, ఇప్పటికీ లాంటి విభజన మైండ్‌సెట్ దేశానికి సవాల్‌గా మారిందని ప్రధాని మోడీ అన్నారు. ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో వందేమాతరం 150 ఏళ్లకుచెందిన సంస్మరణ స్టాంపు, నాణాన్ని ప్రధాని రిలీజ్ చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ఈ దేశ స్వరంగా మారిందన్నారు. ప్రతిభారతీయుడు తమ మనోభావాలను ఆ గేయం ద్వారా వ్యక్తపరి చారన్నారు. కానీ 1937లో దురదృష్టవశాత్తు, వందేమాతరం గేయంలోని కొన్ని చరణాలను తొలగించారని, వందేమాతర గీత విభజన దేశ విభజనకు బీజం వేసిందన్నారు.

## ఎపిలో మైక్రోసాఫ్ట్ భారీ క్వాంటమ్ కంప్యూటర్

### రూ.1,772 కోట్ల పెట్టుబడి ప్రతిపాదన

### విట్‌వర్సిటీలో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ,నవంబరు 7,పభాతవార్త ప్రతినిధి:** ఏపీలో మైక్రోసాఫ్ట్ భారీ క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి రానున్నది. ఈ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్...రాష్ట్రంలో రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదించింది. ఇందులో భాగంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిక్ సామర్థ్యమున్న (50 లాజికల్ క్యూబిక్స్) భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులతో అధికారులు జరిపిన సంప్రదింపులు ఫలవంతం కానున్నాయి. మైక్రోసాఫ్ట్ కోసం క్వాంటమ్ వ్యాలీలో 4వేల చదరపు అడుగుల .విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. అమరావతిలో 133 క్యూబిక్ సామర్థ్యంతో ఐబీఎం సంస్థ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది. క్వాంటమ్ వ్యాలీలో పెట్టుబడులు పెట్టేందుకు మరిన్ని సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. జపాన్‌కు చెందిన ఫుజిసు 64 క్యూబిక్ క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం....రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ కింద అందించే నిధులకు మరో 50 శాతం వెచ్చించి ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదించింది. క్వాంటమ్ వ్యాలీలో పరిశోధనలు నిర్వహించే సంస్థలకు దశల వారీగా 90 లక్షల చదరపు అడుగుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం నిర్మించనున్న ఐకానిక్ టవర్ వల్ల 40 వేల చదరపు అడుగులు అందుబాటులోకి వస్తాయి. టవర్ నమూనాను ఎల్అండ్‌టీ సంస్థ రూపొందించింది. రాష్ట్రాన్ని క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇప్పటికే 50 ఎకరాలను "క్వాంటమ్ వ్యాలీ" కోసం సీఆర్డీఏ కేటాయించింది. ఈ క్వాంటమ్ వ్యాలీలో దేశీయ, అంతర్జాతీయ యూనివర్సిటీలు, స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలు, ఇండస్ట్రీలు అందరికీ అత్యాధునిక కంప్యూటింగ్ సేవలను అందించనుంది. దీనిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఏక్యూసీసీ) అనే ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేశారు. ఇప్పటికే బోర్డు నిర్ణయాల ప్రకారం వివిధ కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ పత్రాలు (ఇవోఐ) ఆహ్వానించారు. ఇక అమరావతిలోని విట్ యూనివర్సిటీలో కూడా క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బెంగళూరుకు చెందిన క్యూపై ఏఐ సంస్థ అభివృద్ధి చేసిన చిన్న క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దాని కోసం అయ్యే సుమారు రూ.6 కోట్ల ఖర్చును విట్ స్వయంగా భరిస్తుంది. ఈ ప్రాజెక్టుకు అద్దె లేదా వినియోగ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రాన్ని డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ క్రమంలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు కీలక మలుపు కానుంది. క్వాంటమ్ వ్యాలీ ద్వారా సైంటిఫిక్ రీసెర్చ్‌కు కొత్త అవకాశాలు, స్టార్టప్‌లకు ఆధునిక టెక్నాలజీ యాక్సెస్, పరిశ్రమలకు పోటీ శక్తికి పెంపొందించడంతో పాటు, ప్రపంచ టెక్నాలజీ మ్యాప్‌లో అమరావతి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.



శుక్రవారం వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

## వెలుగొండ ఆయకట్టుకు 2026 కల్లా నీరు

### యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టు పనులు

### నిపుణులతో కలిసి పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

**పెద్దదోర్నాల, ప్రభాతవార్త:** వెలిగొండ ప్రాజెక్టు పనులు వచ్చే సంవత్సరానికి పూర్తి చేసి ఆయకట్టు రైతాంగానికి పూర్తి స్థాయిలో నీరు అందిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వెలిగొండ ఫీడర్ కెనాల్‌ను ఇరిగేషన్ నిపుణుల బృందంతో, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుతో కలిసి శుక్రవారం ఆయన వెలుగొండ ప్రాజెక్టు పరిశీలించారు. మొంథా తుఫాన్ వర్షాలకు వెలుగొండ ఫీడర్ కెనాల్ 850 మీటర్ వద్ద, వంద అడుగుల పొడవున 30 అడుగుల లోతులో పడిన గండిని చూశారు. జంట సొరంగాలలోకి 9కి.మీ చొచ్చుకు వచ్చిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో కూడా వచ్చే వరదలను దృష్టిలో పెట్టుకుని ఫీడర్ కెనాల్ సీసీ వాల్ లైనింగ్ నిర్మాణంలో డిజైన్స్ అప్రూవల్ చేయమని సూచించారు. ఈ సందర్భంగా వెలిగొండ క్యాంప్ ఆఫీసర్‌లో ప్రాజెక్టు పెండింగ్ పనులపై అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 30 ఏళ్ల కిందట తన భూమి పూజ చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన చెందినట్లు రామానాయుడు చెప్పారు. అందువల్లనే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెలిగొండపై ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులను పరుగులు తీయిస్తున్నారు అన్నారు. ఈ నేపథ్యంలోనే మేమంతా రేయింబవళ్లు శ్రమించి వెలిగొండ పూర్తికి కంకణం కట్టుకున్నామన్నారు. వాస్తవాలు ఇలా ఉండగా వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసిన జగన్, తన అబద్దాల వేదిక సాక్షి మీడియాలో వెలిగొండపై అవాకులు చవాకులు పేలడం ఆశ్చర్యం గొలుపుతోందన్నారు ఏడాదిన్నరగా ప్రాజెక్టు పనులు కుంటుపడ్డాయని విమర్శలు చేయడం విడ్డూరం కాక మరేమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా, ఫ్లోరైడ్ బాధిత జిల్లా అయిన ప్రకాశం జిల్లా వాసులను మోసం దగా చేశాడు అన్నారు. తల్లిని, చెల్లిని మోసం చేసిన అతనికి ప్రకాశం జిల్లా ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాకపోవచ్చున్నారు. నిర్వాసితులకు రూ.900 కోట్లకు పైగా పరిహారం అందించాల్సి ఉండగా తన ఐదేళ్ల హయాంలో ఒక్క రూపాయి అందించలేదని దుయ్యబట్టారు. నాడు2014-19లో టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు రూ.1373 కోట్లు నిధులు కేటాయించి రూ.1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చు చేశారని చెప్పారు. పూర్తి కాకుండానే పూర్తయిపోయింది అని జాతికి అంకితం చేసిన జగన్ జమానా తరువాత కూడా.. టన్నెల్ -2లో ఇంకా 4.2 కి.మీ లైనింగ్ పనులు, బెంచింగ్ పనులు చేయడంతో పాటు, టీబీఎం మెషిన్ తొలగించాల్సి ఉందన్నారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ 3 కి.మీ పొడవున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల కోసం ఇటీవలే రూ.456 కోట్లతో టెండర్లు పిలిచామని రామానాయుడు వివరించారు. ఈ నెలలోనే ఫీడర్ కెనాల్ పనులు మొదలు పెట్టబోతున్నట్లు చెప్పారు. టన్నెల-2లో బీటీఎం మెషిన్ తొలగించడానికి సాంకేతిక నిపుణుల కమిటీని నియమించామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు 2026 కల్లా వెలిగొండ పూర్తి చేసి, ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో రేయింబవళ్లు పని చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఇటీవలే హంద్రీనావా కాలువల ద్వారా రాయలసీమకు కృష్ణా జలాలను తరలించి చూపించామన్నారు. అలాగే వెలిగొండకు కూడా 2026 నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నీరందించటం ఖాయమన్నారు. అలోగానే నిర్వాసితుల కాలనీలు పూర్తి చేయటం, పరిహారం పంపిణీ తదితర సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గత హయాంలో ఈ ప్రాజెక్టుకి సంబంధించి ఏడు కాలనీలలో నాలుగు కాలనీలు నిర్మించినట్లు చెప్పారు. ఆ పనులు తాలూకు బిల్లులు ప్రభుత్వం వచ్చిన తర్వాతే చెల్లించామన్నారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధమైన కృషి జరుగుతుందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. జగన్ హయాంలో చిల్లిగవ్వ కూడా ఇవ్వని కారణంగా వెలిగొండ నిర్వాసితులకు ఇంకా 900 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉందన్నారు. 2026 సంవత్సరం చివరికి ప్రాజెక్టు పూర్తితో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని రామానాయుడు చెప్పారు.

08-11Pg3 gnt 3 GNT_08-11Pg3 gnt.qxd 08/Nov/25 1:02 AM Page 1



# అమరావతి వెంకటపాలెంలో శ్రీవారి ఆలయం విస్తరణ



తిరుమలలో డయల్ యువర్ ఇఒ కార్యక్రమం

- ఆలయ ప్రాకారం, కల్యాణోత్సవమండపం, రాజగోపురం పనులు
- డిసెంబర్ 30నుండి పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు - టిటిడి ఇఒ ఎకెసింఘాల్

**తిరుమల,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వెంకటపాళెంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం విస్తరణ పనులు చేపడుతున్నట్లు టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ వెల్లడించారు. ఆలయంలో ఆలయ ప్రాకారం, కల్యాణోత్స వమండపం, రాజగోపురం తదితర అభివృద్ధి పనులు ఈనెల 27వతేదీ నుండి ప్రారంభవుతాయన్నారు. భక్తుల సూచనల మేరకు శ్రీవారి దర్శనాలకు సంబంధించి శ్రీవాణి,ఇతర దర్శన టోకెన్లు జారీచేసే విధానంపై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు టిటిడి ధర్మకర్తలమండలి ఒక కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబర్ 30వతేదీ నుండి 2026 జనవరి 8వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నామని, టిక్కెట్లు, టోకెన్లు జారీ విధానం త్వరలోనే ప్రకటిస్తామన్నారు. శుక్రవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం మీడియాతో భక్తులు సూచనలు, సలహాలు, ఇంకా చేపట్టే పలు అంశాలపై వివరించారు. ప్రతినెలా ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, దివ్యాంగులు,వృద్దుల దర్శనాల టిక్కెట్లు బుక్‌చేసుకోవడంలో ఇబ్బందులను అధిగమించి ఒక స్పష్టమైన విధానం అమలుచేయనున్నామని ఇఒ సింఘాల్ తెలిపారు. ఇక అంగప్రదక్షణకు సంబంధించి ఆన్‌లైన్ లక్కీడిప్‌లో జారీచేసే టోకెన్లను ఇకనుండి ముందువచ్చిన వారికి ముందన్నట్లు ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి నెలకోటా కేటాయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఏటిసి(ఆళ్వార్ ట్యాంక్ విశ్రాంతి భవనం)నుండి గోగర్భమ్ డ్యామ్ కూడలి వరకు శాశ్వత షెల్టర్లు, క్యూలైన్లు, స్టీల్ ఫుట్‌వేర్‌బ్రిడ్జిలు, మరుగుదోడ్లు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో 750 కోట్ల రూపాయలతో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో ఐదువేల భజనమందిరాలు నిర్మాణం చేపడతామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి ఆలయాల్లో భక్తుల రద్దీకి తగ్గట్లు అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇఒ చెప్పారు. ఇక ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి దళారులను నమ్మి మోసపోవద్దని, భక్తులు ఆన్‌లైన ద్వారానే దర్శన టిక్కెట్లు పొందాలని ఇఒ విజ్ఞప్తి చేశారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో టోకెన్ల జారీవిధివిధానాలు త్వరలోనే తెలియజేస్తామని ఆయన వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్ణయం తీసుకుని పాదర్శకంగా టోకెన్లు కేటాయించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు ఎస్వీవి రామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఎస్వీబిసి సిఇఒ ఫణికుమార్‌నాయుడు ,పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

## 30 యేళ్లు దాటిన మహిళలు స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవాలి

### ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్

**విజయవాడ.నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఇంటింటికీ వచ్చి చేసే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జి.వీరపాండియన్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారంనాడు కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశాతో కలిసి మహిళలకు ప్రత్యేక క్యాన్సర్ పరీక్షకు ఆహ్వానం పేరుతో రూపొందించిన ఇన్విటేషన్ కార్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నాలుగో విడత ఎన్సీడీ(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) స్క్రీనింగ్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 17న ప్రారంభించారని, ప్రత్యేకించి ఇది క్యాన్సర్ స్క్రీనింగ్ ఉద్దేశించినదని తెలిపారు. శుక్రవారం నుండి క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని విజయవాడ నుంచి ప్రారంభిస్తున్నమన్నారు. మూడవ విడత ఎన్సీడీ స్క్రీనింగ్ లో ఎదురైన అనుభవాలు, సవాళ్లను పరిశీలించిన అనంతరం 4వ విడతలో ప్రత్యేకించి క్యాన్సర్ స్క్రీనింగ్ పై దృష్టిపెట్టాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారన్నారు. 4వ విడత ఎన్సీడీ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున ప్రచారాన్ని చేపట్టామని, ఇందుకోసం ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ మరియు కమ్యూనికేషన్(ఐఇసి) కార్యక్రమం కింద పోస్టర్లు, కరపత్రాల్ని ప్రచురించి జిల్లాలకు పంపించామన్నారు.

## భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

రేపల్లె నవంబరు 7 ప్రభాతవార్త: మండలంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల,వడ్డేవారిపాలెం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆత్మవారి సౌజన్యంతో బాపట్ల సంచార భూసార పరీక్షా కేంద్రం ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ ప్రోగ్రాం పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి యు.లోకేశ్వరి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే భూసార పరీక్షలు,వాటి ఫలితాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు రేపల్లె మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు,ఎంఇఒ సంపత్, ఎంపిఇఒ ప్రసాద్ పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాల మేరకే క్రీడా కోటా ఎంబిబిఎస్ అభ్యర్థుల తుది జాబితా

- బెంగాల్ ఐపిఎస్ అధికారి కుమార్తెకు సీటు కేటాయింపుపై శాప్ స్పష్టత

**విజయవాడ,నవంబరు 7,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి క్రీడా కోటా ఎంబీబీఎస్(నీట్) అభ్యర్థుల తుది జాబితాను రూపొందించి సంబంధిత విశ్వవిద్యాలయానికి సమర్పిస్తామని శాప్ తెలిపింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ ఐపీఎస్ అధికారి కుమార్తెకు నిబంధనలకు విరుద్ధంగా ఏపీ క్రీడా కోటాలో ఎంబీబీఎస్ సీటు కేటాయించినట్లు కొన్ని ప్రసార మాధ్యమాల్లో తప్పుడు వార్తలు వచ్చాయని పేర్కొంది. గురువారం ఓ ప్రకటనలో వాటిని ఖండించింది. కేటాయింపులో శాప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమేయం ఉందని వచ్చిన ఆరోపణలు అవాస్తవమని స్పష్టం చేసింది. 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్ ప్రవేశాలకు సంబంధించి క్రీడా కోటా కింద అభ్యర్థుల ప్రాధాన్య క్రమ జాబితా(టెంటేటివ్ ప్రయారిటీ లిస్టు)ను గత నెల 9న ప్రకటించాం. దీనిపై అభ్యంతరాల స్వీకరణకు ఏడు రోజులు గడువిచ్చాం. తన కుమార్తె పద్మావతికి ఏపీ క్రీడా కోటా కింద సీటు మంజూరు చేయాలని ఐపీఎస్ అధికారి వీఎస్ఆర్ అనంతనాగ్...శాప్‌నకు అర్జీ పెట్టారు. ఈ మేరకు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఆమెకు సీటు కేటాయించాలని ఏపీ హైకోర్టు బుధవారం ఉత్తర్వులిచ్చింది'.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్లు

### చిలకలూరిపేటలో ఘనంగా వేడుకలు ర్యాలీ,

చిలకలూరిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు మరియు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత జాతీయ గీతం ఖివందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో ఈ చారిత్రక కార్యక్రమాన్ని నిర్వహించారు.



కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా గారు, టౌన్ ప్రెసిడెంట్ సమద్ ఖాన్ పట్టణ కార్యదర్శి మద్దిమల రవి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, విద్యార్థులు, మున్సిపల్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తిని చాటుతూ పట్టణ పుర వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. వందేమాతరం నినాదాలతో పట్టణం మారుమోగింది ర్యాలీ అనంతరం పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని ఘనంగా నివాళులర్పించారు.వందేమాతరం గీతం యొక్క గొప్పదనం, చరిత్ర మరియు స్వాతంత్య్ర పోరాటంలో దాని పాత్రపై కౌన్సిలర్‌లు ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పి శివకుమారి, కే ప్రమీల, కంచర్ల కరుణ,బేరింగ్ మోలాలి, జాలాది సుబ్బారావు, జంగ సుజాత, షేక్ నసీమా బేగం, బిట్రా రాజేంద్ర,టీడీపీ మహిళ నాయకురాలు నేతలు, నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర పాల్గొన్నవారంతా ముక్తకంఠంతో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అన్నదాన కార్యక్రమం



చిలకలూరిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో సాదినేని చౌదరయ్య వర్ధంతి సందర్భంగా "ఇంట్రాక్ట్ క్లబ్ ఆఫ్ హీలియోస్ " చే నరసరావుపేట రోడ్డులోని ప్రశాంతి వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం లో రోటరీ సభ్యులు మరియు ఇంట్రాక్ట్ సభ్యులు పాల్గొన్నారు



## భారతదేశ ప్రేమ, ఐక్యతకు ప్రతీక 'వందేమాతరం'

**తిరుపతి,నవంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** 1875లో రచించిన వందేమాతరం గేయం భారతదేశ ప్రేమ, ఐక్యతకు, భక్తి భావానికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిందని పలువురు వక్తలు కొనియాడారు. భారతీయ సంప్రదాయం,చేనేతను ప్రోత్సహించాలనే సంకల్పంతో కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, ఆచార్యులు, హ్యాండ్లూమ్ చీరలు ధరించారు. చేనేత వస్త్రాలను ధరించాలనే సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా శుక్రవారం పద్మావతి మహిళ వర్సిటీ ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో పండుగ వాతావరణంలా నిర్వహించారు. పద్మావతి వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజని, వివిధ విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదే: డిసిఎం పవన్



**విజయవాడ,నవంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతరం అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ గారు రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించింది. స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చింది. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయపెట్టింది. భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశారు. ఈ రోజుకీ వందేమాతరం ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి నిండుతుంది. ఒళ్ళు పులకరిస్తుంది. శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ గారు మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అది. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియచేయాలి. ఈ గేయం శుక్రవారం నాటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకొంటుంది. దేశవ్యాప్తంగా నిర్దేశిత సమయంలో ప్రజలందరూ వందేమాతరం ఆలపించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు

రేపల్లె,నవంబరు 7,ప్రభాతవార్త:భట్టిప్రోలు మండలంలోని ఐలవరం గ్రామంలో శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.అలాగే




జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఎన్.సి.సి, స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాడెట్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాచర్ల మోహనరావు,ఎన్.సి.సి ఆఫీసర్ కె.దాదిమ్మ,తాండవ కృష్ణ,పడమట బాబు,స్థానిక పి.హెచ్.సి ఏ.ఎన్.ఎంలు పాల్గొన్నారు.

**పల్లెకోనలో...**

రేపల్లె,నవంబరు 7,ప్రభాతవార్త: భట్టిప్రోలు మండలంలోని పల్లెకోన నార్త్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వందేమాతరం 150వ



వార్షికోత్సవం జరిగింది.వందేమాతరం విశిష్టత గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు ప్రసంగించారు .వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

## మత్స్యకారులకు నిత్యావసర సరుకుల పంపిణీ

రేపల్లె,నవంబరు 7,ప్రభాతవార్త: భట్టిప్రోలు మండలంలోని పల్లెకోనలో శ్రీ వేంకటేశ్వర మత్స్యకార సొసైటీ మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం తరపున శుక్రవారం తుఫాన్ సహాయం కింద నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రములో రాష్ట బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాయన ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రావూరి వరప్రసాద్, ఎంపిటిసి డి.తిరుపతిబాబు,మాజీ ఎంపిపి వేజళ్ళ సతీషు బాబు,



మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు, వేజళ్ళ సోమశేఖరరావు, పర్చూరి శ్రీనివాసరావు,చిలుమూరి రఘు,పురమా నాగరాజు, సొసైటీ అధ్యక్షుడు చింతా సుబ్బయ్య,వైస్ ప్రెసిడెంట్ కె.కృష్ణ,ఎం.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో నూతనంగా ఆటో స్టాండ్ ఏర్పాటు

చిలకలూరిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త: పట్టణంలోని 52 ఎకరాల సముదాయం టిడ్కో గృహాల వద్ద శుక్రవారం ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి అధ్యక్షులు పేలూరి రామారావు మాట్లాడుతూ ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గంలో కార్మికుల శ్రేయస్సు కొరకు అనేక



కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. నూతనంగా పోలీస్ వారి అనుమతితో టిడ్కో గృహాల వద్ద ఆటో స్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనివల్ల పట్టణంలో నుంచి టిడ్కో గృహాలకు, అదేవిధంగా టిడ్కో సముదాయాల నుంచి పట్టణ ప్రాంతానికి ఆటో సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పూర్వపు ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐ మాజీ పట్టణ కార్యదర్శి నాయుడు శివ, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎన్ కృష్ణ, కోటేశ్వరరావు, రెడ్డి, మహమ్మద్ రసూల్ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పరిశ్రమల శాఖ
టెండరు నోటీసు

No.CCEP-11021/14/2025-M SEC-COCEP/Telugu, తేది: 07.11.2025

14.11.2025 నుండి 27.11.2025 వరకు న్యూఢిల్లీలోని భారత మండపంలో జరగనున్న భారత అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన (IITF) 2025 ఫుడ్‌కోర్ట్‌లో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ స్టాల్ ఏర్పాటు మరియు నిర్వహణ గురించి. టెండర్లు దాఖలు చేయు చివరి తేది: 10.11.2025, ఉ.11.00గం.ల వరకు. తదుపరి వివరాలకు: https://tender.apeprocurement.gov.in. ఫోన్ నెం. 7893752255.

సం/-. సంయుక్త సంచాలకులు (వాణిజ్య మరియు ఎగుమతుల అభివృద్ధి)

DIPR.NO. 17976/CL/ADVT/1/1/2022-23 తేది: 07.11.2025

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro1.drt_vskp@outlook.com. ఫోన్: 0891-2957044

**ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు**

(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)

R.P. No. 29 of 2020 in OA No. 547 of 2019

(1) కెనరా బ్యాంక్, వేణుగోపాల్‌నగర్ బ్రాంచ్, గుంటూరు వర్సెస్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరులు మధ్యనున్న ఓ.ఎ. నెం.547/2019నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు బుణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19, సబ్-సెక్షన్ (22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 04.11.2020 తేదిన జారీచేయబడినది & దానిని అమలుపరచు నిమిత్తం క్రింది సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.53,85,679.97/- (అక్షరాల యాభై మూడు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మరియు తొంభై ఏడు పైసలు) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.సి. నెం.29/2020 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీమతి తూనుగుంట్ల రామసీత, డి.నెం 16-04-47 3/1, యాదవ వీధి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా-522001.

(CD-2) శ్రీమతి తూనుగుంట్ల రామసీత, భర్త: శ్రీ టి. శ్రీనివాసరావు, డి.నెం 16-04-47 3/1, యాదవ వీధి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా-522001.

(CD-3) శ్రీ తూనుగుంట్ల శ్రీనివాసరావు, తండ్రి: టి. సుబ్రహ్మణ్యం, డి.నెం 16-04-47 3/1, యాదవ వీధి, పాత గుంటూరు, గుంటూరు జిల్లా-522001.

(3) తేది 17.10.2025 నాటికి బకాయి రూ. 1,76,03,336.02/- (తేది 17.10.2025 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 10.12.2025, సా॥ 4 గం.ల వరకు — వేలం తేది: 12.12.2025

| షెడ్యూలు | స్థిరాస్తి వివరములు | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూలు ఆస్తి "బి" | 205 చ॥గ॥ లేదా 171.40 చ॥మీ॥ విస్తీర్ణంలోని ఖాళీ ప్లాట్ లేఅవుట్ ప్లాన్ కింద | రూ. 28,96,200 | రూ. 2,89,620/- | రూ. 10,000/- | ఉ॥11.00 - మ॥ 12.00 గం.ల వరకు |

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, వేణుగోపాల్‌నగర్ బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0002642 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 11.12.2025 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ పల్లిపోగు హరీష్, సీనియర్ మేనేజర్ (మొబైల్ నెం.8331015718), ఇ-మెయిల్ ఐడి: cb2642@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్-బి ఆస్తి: (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6313/2013 తేది. 04.12.2013 ప్రకారం 3వ డిఫెండెంట్ అయిన శ్రీ తూనుగుంట్ల శ్రీనివాసరావు పేరున గల ఆస్తి) గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, అగతవరప్పాడు గ్రామ పంచాయితీ మరియు గ్రామం, పెదకాకాని, లే-అవుట్ ప్లాన్ ప్రకారం డెవలప్ చేసిన మొత్తం ఎ. 1.53 సెంట్లులో ప్లాటు నెం. 9, డోర్ నెం. 82/బి1 కలిగిన 205 చ॥గ॥ లేదా 171.40 చ॥మీ॥ ఆస్తి యావత్తు. హద్దులు: తూర్పు: బుష్ హద్దు - 55 అ॥, దక్షిణం: డి.నెం. 82/బి1 హద్దు భూమి - 32 అ॥, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు హద్దు - 30 అ॥, ఉత్తరం: ప్లాట్ నెం. 10 హద్దు - 55 అ॥.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.22-10-2025 న జారీచేయడమైనది)

సం/- (అవసరాల అనీల్), రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** — NIWAS HOUSING FINANCE

(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: శ్రీ కిషోర్ కాగిత-9966111777

**[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనగా credauction.com యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నదీ అలా ప్రాతిపదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|
| LNGUN0HL-03210016273 బ్రాంచి : గుంటూరు-అరండల్‌పేట రుణగ్రహీత: లక్ష్మి కోనంకి సహ-రుణగ్రహీత(లు): ఏడుకొండలు కోనంకి | 14.06.2024 రూ.8,07,258/- (రూపాయలు ఎనిమిది లక్షల ఏడు వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే) 13.06.2024 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.4,40,000/- రూ.44,000/- రూ.10,000/- | 26.11.2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| అస్తి కలిగి ఉన్నది: ఇ.నం.43-1a, ఇ.నం.2-72/A కలిగి ఉన్న, 108-9 చ.గజాలు M యొక్క విస్తీర్ణం యొక్క స్థలం RCC ఇల్లుతో, క్రోసూరు మండలం, ఐయ్యవరం గ్రామ పంచాయితీ, ఐయ్యవరం గ్రామం, గుంటూరు జిల్లా వద్ద ఉన్నది ఆస్తి యొక్క మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు: ఉత్తరం: గల్లీ బజార్ 70 లింకా, దక్షిణం: చెన్నవరపు రామయ్య యొక్క ఇల్లు 70 లింక్‌లు, తూర్పు: 6 అ. వెడల్పు దారి శివాలయానికి మార్గం, 33 లింక్‌లు, పడమర: గల్లీ బజార్, 31 లింకా. | | | |
| LNGUNLAP-10210019398 బ్రాంచి : గుంటూరు-అరండల్‌పేట రుణగ్రహీత: శ్రీనివాసరావు మార్తాల సహ-రుణగ్రహీత(లు): విజయ మల్లేశ్వరి మార్తాల | 15.05.2024 రూ.4,89,813/- (రూపాయలు నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనిమిది వందల పదమూడు మాత్రమే) 14-మే-2024 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.5,50,000/- రూ.55,000/- రూ.10,000/- | 26.11.2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| అస్తి కలిగి ఉన్నది: గుంటూరు జిల్లా, నరసారావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పెదకూరపాడు ఉప-జిల్లా, పెదకూరపాడు మండలం, లగడపాడు గ్రామ పంచాయితీ ఏరియా, లగడపాడు గ్రామం వద్ద ఉన్న ఇ.నం.88/1, ఎక.3-18 సెంట్లులో, ఇ.నం.3-95, అసెస్‌మెంట్ నం.549, 144-2 చ.గ. యొక్క విస్తీర్ణం యొక్క స్థలంతో 20 సంవత్సరాల పాత RCC ఇల్లుతో అందులోని అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతో ఉన్నవన్నీ. ఆస్తి యొక్క మొత్తం అదంతా. సరిహద్దులు ఈ క్రింది విధంగా: తూర్పు: గురజాల రామచంద్రరావు యొక్క ఇల్లు 43 అ., పడమర: పంచాయితీ బజార్ 45 అ., ఉత్తరం: అనుమల నాగేశ్వరరావు ఇతరుల యొక్క ఇల్లు 32 అ., దక్షిణం: ముల్పూరి శ్రీనివాసరావు మరియు ఇతరుల యొక్క స్థలం 27 అ. | | | |
| LNGUN0HL-10230036834 బ్రాంచి : గుంటూరు-అరండల్‌పేట రుణగ్రహీత: హరి శంకర్ మురుగు సహ-రుణగ్రహీత(లు): జ్యోతి మురుగు | 16.01.2025 రూ.8,72,443/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల నలభై మూడు మాత్రమే) 10-జనవరి-2025 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.7,97,000/- రూ.79,700/- రూ.10,000/- | 26.11.2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |
| అస్తి కలిగి ఉన్నది: గుంటూరు జిల్లా వద్ద ఉన్న, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మునిసిపల్ పట్టణం సర్వే వార్డ్ నం.1, బ్లాక్ నం.16, ఎక.0-18 సెంట్లు కలిగి ఉన్న కంటిగ్యూవస్ ప్లాట్‌లోనిది, TS. నం.570/2లో, ఎక.0-35 సెంట్లు, TS. నం.571లో ఎక.0-05 సెంట్లు, TS. నం.572/1లో ఎక.0-42 సెంట్లు, TS. నం.572/2లో, ఎక.0-43 సెంట్లు, TS. నం.573/3లో అతి సమీప ఇ.నం.13-17-13, 100 చ.గజాల యొక్క విస్తీర్ణం యొక్క స్థలం, ఆస్తి యొక్క మొత్తం అదంతా. అందులోని అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లతోసహా. సరిహద్దులచే: తూర్పు: మునిసిపల్ బజార్, 20-11 అ॥ పడమర: నాసిరెడ్డి రమాదేవి ఇతరులకు అమ్మిన స్థలం 20-11 అ॥, ఉత్తరం: విక్రేత/రామిరెడ్డి విజయలక్ష్మి యొక్క మిగిలిన స్థలం 43 అ॥, దక్షిణం: గుగ్గులోతు మోతీబాయి యొక్క స్థలం 43 అ॥. | | | |

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, Credauction.com యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాబోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణలకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును.
Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సెల్. నం.: +91 9137100020 & 9819167197 మరియు ఇ-మెయిల్ ID: balram@credsolv.com లేదా amit@credsolv.com NHFPL యొక్క అధీకృత అధికారి కాగిత కిషోర్ - 9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

ప్రదేశం : గుంటూరు, పెదకూరపాడు, ఆంధ్రప్రదేశ్ — తేదీ : 08.11.2025
సం/ అధీకృత అధికారి, నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్** — NIWAS HOUSING FINANCE

(పూర్వపు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్) 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు NHFPL అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో NHFPL వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNGUN0HL-12180007466, LNGUN0HL-12180007467 | 1. సావిత్రి తాడికొండ (రుణగ్రహీత) 2. తాడికొండ సురేష్ కుమార్ (సహ-రుణగ్రహీత) | రూ.7,34,809/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై నాలుగు వేల ఎనిమిది వందల తొమ్మిది మాత్రమే) తేదీ: 07-ఆగస్టు-2025 | 05.11.2025 | సింబాలిక్‌గా స్వాధీనం |
| అస్తి కలిగి ఉన్నది : గుంటూరు జిల్లా, తాడికొండ ఉప జిల్లా, తాడికొండ మండలం, తాడికొండ గ్రామ పంచాయితీ & తాడికొండ గ్రామం W-B: 0-2 సర్వే: 835/1, ఇ.నం.270, విస్తీర్ణం: 145 చ.గ. ఖాళీ స్థలం, R.C.C భవనం, గ్రౌండ్ ఫ్లోర్ 840 st మొదటి అంతస్తు 840 అ. కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. ఈ క్రింది సరిహద్దులు: ఉత్తరం: పంచాయితీ బజార్, దక్షిణం: ఈదర లక్ష్మీనారాయణ స్థలం, తూర్పు: పంచాయితీ బజార్, పడమర: ఎగ్జిక్యూటెంట్ పెద్ద కొడుకు కానుక ఆస్తి. | | | | |

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNGUN0HL-01210015718 | 1. హనుమ వర ప్రసాద్ రామిశెట్టి (రుణగ్రహీత) 2. కృష్ణ కుమారి రామిశెట్టి (సహ-రుణగ్రహీత) | రూ.8,70,996/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల తొంభై ఆరు మాత్రమే) తేదీ: 14-ఆగస్టు-2025 | 05.11.2025 | సింబాలిక్‌గా స్వాధీనం |
| అస్తి కలిగి ఉన్నది : గుంటూరు జిల్లా, నర్సారావుపేట RD, క్రోసూరు సబ్ డిస్ట్రిక్ట్, క్రోసూరు మండలం, 88 తల్లూరు గ్రామ పంచాయితీ ఏరియా, 88 తల్లూరు గ్రామం, ఇ.నం.5-144, ఇ.నం.309-2, 96.8 చ.గ. యొక్క విస్తీర్ణంలో యొక్క స్థలం, అందులో R.C.C బిల్డింగ్. ఈ క్రింది సరిహద్దులలో: తూర్పు: మాగంటి సుబ్బమ్మ యొక్క స్థలం 20 అ., దక్షిణం: మాగంటి సుబ్బమ్మ ఇల్లు యొక్క స్థలం 43.6 అ., పడమర: మాగంటి సాంబయ్య ఇల్లు యొక్క స్థలం 20 అ., ఉత్తరం: రోడ్ 43.6 అ. ఈ సరిహద్దులలో 96.8 చ.గ. యొక్క విస్తీర్ణం లేదా 81.31 చ.మీ. యొక్క స్థలం, అందులోని R.C.C బిల్డింగ్ అన్ని సౌకర్యాలతోసహా R.C.C 800 వ.అ. మొదటి అంతస్తు. | | | | |

ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్ — తేదీ : 08.11.2025
సం/ అధీకృత అధికారి, నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

వార్త

ధైర్యం అన్నదే అసలయిన సంపద. ధైర్యం కోల్పోయినట్లయితే అన్నీ కోల్పోతాం.

-జేమ్స్ చెర్రీ

# కల్తీకి కాపలాదారులా?


మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకపెద్దలు చేస్తున్న ప్రయత్నాలుఏమాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధులవరకు సేవించే పాలల్లో కల్తీ, అదీ ఇది అని తేడా లేకుండా అంతా కల్తీమయంగా మారిపోతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఈ కల్తీ ప్రభావం సామాన్య జనంతోపాటు ముఖ్యంగా ప్రభుత్వ వసతి గృహాలపై తీవ్రంగా చూపుతున్నది. ఇటీవల కలుషిత ఆహారం తినిప్రభుత్వ వసతి గృహాల్లోఉన్న ఎంతో మంది విద్యార్థినీవిద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరించినా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ విస్తరిస్తున్నది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా లక్షలాది మంది అధికారులు ఉన్నారు. కోట్లాది రూపాయల జీతభత్యాల రూపేణా తీసుకుంటున్నారు. కానీ కల్తీని ఏమాత్రం నియంత్రించలేకపోతున్నారు. ఈ కల్తీ భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా మానవజీవనానికి సవాలుగా మారుతున్నా మనదేశంలో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇది మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ రహస్యమే. అన్నింటికంటే ముఖ్యంగా ఆహార కల్తీ పెరిగిపోతున్నది. కొందరు దళారులు, వ్యాపారులు లాభాల కోసం పప్పుదినుసుల్లో, మసాలాలు వంటి నిత్యావసర సరుకుల్లో కల్తీ చేస్తున్నారు. అనేక హోటళ్లలో కల్తీ ఇష్టారాజ్యాంగా సాగిపోతున్నది. కల్తీ అడ్డుకట్ట ప్రమాణాల చట్టం 2006లో తీసుకువచ్చినా పట్టించుకునేవారే లేరు. ఇది ఎన్నో ప్రమాదాలను హెచ్చరిస్తున్నది. ఇక భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ ఎఫ్ఎస్ఎస్ఐ అమలు గూర్చి దాదాపు మరిచిపోయారనే చెప్పొచ్చు. మార్కెట్లో విక్రయించే ఆహార పదార్థాల తయారీకి ఎఫ్ఎస్ఎస్ఐ అనుమతి తప్పనిసరి. కానీ వ్యాపార సంస్థలేవీ అనుమతులు తీసుకోవడం లేదు. ఈ చట్టాన్నే కాదు కల్తీని నిరోధించేందుకు ఉద్దేశించిన అనేక చట్టాలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. 1947 నాటి వంటనూనెల నియంత్రణ చట్టం, 1955 నిత్యావసర సరుకుల్లో కల్తీ నియంత్రణ చట్టం, 1992 పాల ఉత్పత్తుల్లో కల్తీ నియంత్రణ చట్టం, అన్నిటికంటే ముఖ్యంగా 1954 నాటి ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని పూర్తిగా మరిచిపోయారని చెప్పొచ్చు. ఇక్కడా, అక్కడా అనికాదు. దేశవ్యాప్తంగా కల్తీ విజృంభించిపోతున్నది. కోట్లాది మంది ఈ కల్తీ కారణంగానే రకరకాల రుగ్మతులకు గురవుతున్నారు. కల్తీకాటుకు యేటా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది రకరకాలవ్యాధుల బారిన పడుతుంటే లక్షల సంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. అన్నిటికంటే బాధాకరంగా మరణిస్తున్న వారిలో ముప్పైశాతానికి మించి ఐదేళ్లలోపు వయసున్న బాలబాలికలే. ఇక పాలల్లో కల్తీ అదుపు తప్పిపోతున్నది. డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేకపోవడంతో ఆ వ్యత్యాసాన్ని పూడ్చేందుకు రకరకాల మార్గాల్లో కృత్రిమ పాలను తయారు చేస్తున్నారు. చక్కెర, ఉప్పు, గంజిపొడి, బియ్యంపిండి, యూరియా, గ్లూకోస్, హైడ్రోజన్ పెరాక్సైడ్, కాస్టిక్ సోడా, వంట సోడా, డిటర్జెంట్, మైలమాన్‌పొడి, నూనె, తదితర పదార్థాలతో కల్తీపాలను తయారు చేస్తున్నారు. ఈ కల్తీపాలను తాగితే అజీర్తి సమస్యలతో ప్రారంభమై కడుపు నొప్పితోపాటు మూత్రపిండాలు, కాలేయం, నాడీ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రసాయనికాలతో కూడిన పాలను తీసుకుంటే క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకే ప్రమాదంఉందని కూడా వైద్యులు చెబుతున్నారు. ఇక పాలల్లో చిక్కదనం కోసం మైలమన్ రసాయనిక పొడిని కలుపుతున్నారు. ఇక క్రిమిసంహారక మందులను పిచికారి చేసిన మేతను పశువులకు వేయడంతో దుష్ప్రభావాలకు కారణాలవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి సోకినప్పుడు పాలు పితకకూడదు. కానీ అవేమీ పాటించడం లేదు. ఇలాంటి ఎన్నో కారణాలతో పాలు కల్తీ అయిపోతున్నాయి. ఈ పాలద్వారా తయారు చేసే రకరకాల తీపి పదార్థాలు కూడా కలుషితమైపోతున్నాయి. భారతదేశానికి సంబంధించి ఎన్నో సందర్భాల్లో దేశసర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. దేశప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్షాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడోవెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీ నిర్వహిస్తే అధిక శాతం కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపైపాలకులు ఏం చేస్తున్నారో చెప్పండంటూ నిలదీసి అడిగింది. ఈ దురాగాతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికార గణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు కల్తీ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్త చట్టాల సంగతి దేవుడెరుగు. ఉన్నచట్టాలను త్రికరణ శుద్ధిగా అమలు చేసేందుకు ప్రయత్నంచేయాలి. ముఖ్యంగా కల్తీని నిరోధించేందుకు కృషిచేయాల్సిన కొందరు అధికారులు కాపలాదారులుగా వ్యవహరించడం దురదృష్టకరం.

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.



ఐ.జాన్సన్

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రండ్ రస్సెల్

# ప్రజావాక్కు



## భయపెడుతున్న రోడ్డు ప్రమాదాలు!

రాష్ట్రంలోరోడ్డు ప్రమాదాలసంఖ్యభయంగొలిపే స్థాయిలో పెరిగిపోతోంది. ఏవార్తాపత్రికలను తిరగేసినా భయంకరమైన రోడ్డుప్రమాదాల్లో పదుల సంఖ్యలో మృత్యువాతకు గురైనఅభాగ్యుల ఫోటోలు ప్రతిరోజూ పత్రికలలో దర్శనమిస్తాయి. వాహనాలసంఖ్య విపరీతంగా పెరిగిపోయాయి. రోడ్లపరిస్థితి అధ్వానంగా తయారుకావడం, ట్రాఫిక్ నిబంధనలను కనీసంగాకూడా పాటించకపోవడం, మితిమీరిన వేగం, కాలంచెల్లిన వాహనాలు, పరిమితికి మించిన లోడ్ పరుగులు తీసే లారీలు, ట్యాంకర్లు రోడ్డు ప్రమాణాలకు నేపథ్యంగా నిలుస్తున్నాయన్నదివాస్తవం. దీనికితోడు ఇటీవల కాలంలో 'సెల్ రైడింగ్'విపరీతంగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. జనంతో కిక్కిరిసిన నగర రోడ్లు, వాహనాలు దార్లు తీరిన హైవేలలో అష్టకష్టాలు పడుతూ సెల్‌ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్‌చేయడం మంచిదికాదు.

- సింగు లక్ష్మీనారాయణ, చింతకుంట, కరీంనగర్ జిల్లా

## ట్రంప్‌కు బెదరని ఓటర్లు

అమెరికన్ ప్రజల మనోభీష్టం అధ్యక్షుడైన డోనాల్డ్ ట్రంప్ మీదఉన్న అయిష్టం ఏదో విధంగా వ్యక్తపరచడమే. అందుకే వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నారు. న్యూయార్క్ సిటీమేయర్ ఎన్నికల్లో డిమొక్రాటిక్ అభ్యర్థి భారత్ మూలాలు కలిగిన 34 ఏళ్ల మజ్దాని కన్సర్వేటివ్ అభ్యర్థిని చిత్తుగా ఓడించడం, అలాగే 61 సంవత్సరాల డిమొక్రాటిక్ పార్టీకి చెందిన భారత సంతతి మహిళ గజాలా ఫిర్దౌస్ హాష్మీ వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నరుగా, మరో భారతీయ అమెరికన్ అఫ్తాబ్ కర్మసింగ్ పురేవల్ సిన్సినాటి పట్టణ మేయర్‌గా ఎన్నికల దుంధుభి మోగించారు. ఈ విజయాలు ట్రంప్ పరిపాలన మీద రిఫరెండమ్‌గా భావించవచ్చు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బకాయి నిధులను విడుదల చేయాలి

రాష్ట్రప్రభుత్వంసకాలంలో ఫీజురియంబర్స్మెంటు, ఉపకార వేతన నిధులను విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలయాజమాన్యం ఆర్థికఇబ్బందులతో కళాశాలలను సక్రమంగా నిర్వహించకపోవడం వల్లవిద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య అందడం లేదు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం కాలేజీలను బంద్‌చేయడంతో విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నారు.

- బూర్గుపల్లి కృష్ణ యాదవ్, విద్యానగర్, హైదరాబాద్

## స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించాలి

తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో పెట్టుబడుల ఆకర్షణకు మరింత సమగ్ర ప్రయత్నం అవసరం. పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత తయారీకేంద్రాలు, ఔషధ ఉత్పత్తి, సమాచార సేవలు, పర్యాటకం వంటి అనేక రంగాలలో అపారమైన అవకాశాలు ఉన్నప్పటికీ, ఇవి పూర్తిస్థాయిలో విని యోగం కావడంలేదు. ఇతరరాష్ట్రాల్లో గుజరాత్ చేపట్టిన వైభవ గుజరాత్", మధ్యప్రదేశ్ నిర్వహిస్తున్న 'పెట్టుబడిదారుల మహాసభ' వంటి కార్యక్రమాలు రాష్ట్ర బ్రాండ్ ప్రతిష్టను పెంచి, దేశ విదేశీ పెట్టుబడులనుఆకర్షించాయి. ఇదేనమూనాలో తెలుగురాష్ట్రాలు కూడా విశాలస్థాయిపెట్టుబడిసభలను ప్రతీసంవత్సరం నిర్వహించాలి. ఇలాంటి సభలు కేవలం అధికారుల ప్రసంగాలు, ప్రదర్శనలు మాత్రమే కావు. పెట్టుబడి ఒప్పందాల్లో కేవలం పరిశ్రమ స్థాపనకే ప్రాధాన్యం ఇవ్వకుండా, స్థానిక ప్రజల సామర్థ్యాన్ని పెంచే విధంగా నిబంధనలు చేర్చాలి.

-డా॥ సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పునర్జీవం పొందుతున్న ప్రజాకళ

ఆదిలాబాద్ జిల్లాలో ప్రజా కళారూపమైన జడ్కొప్పులాట మళ్లీ ప్రాణం పోసుకుంటుండడం సంతోషకరమైన పరిణామం. ఈ కళ కేవలం వినోదం మాత్రమేకాదు, గ్రామీణ జీవన విధానానికి అద్దం పట్టే ఒక విలువైన సాంస్కృతిక సంపద. పాత కాలంలో ఈ కళారూపం ద్వారా ప్రజలకు విద్య, సామాజిక సందేశాలు, నైతిక బోధనలు అందించేవారు. కానీ నేటి ఆధునిక కాలంలో యువతలో మొబైల్ ఫోన్లు, సినిమాలు, సోషల్ మీడియా వంటి ఆధునిక వినోదాల ప్రభావం పెరిగింది. దీని ఫలితంగా జడ్కొప్పులాటలాంటి సాంప్రదాయ కళలు క్రమంగా మరుగున పడుతున్నాయి. పాతకళాకారులు చెబుతున్నట్టుగా, కొత్త తరం ఈ కళల పట్ల ఆసక్తిచూపకపోవడం ఆందోళన కలిగించే విషయం.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## లెంకలగడ్డ లో ప్రకృతి విలయ తాండవం

ప్రకృతి బీభత్సానికి జయశంకర్‌భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని లెంకలగడ్డ గోదావరి అటవీ ప్రాంతంలో చెట్లు, మిర్చి, పత్తిపంటలకు భారీనష్టం వాటిల్లింది. మంగళవారం సాయంత్రం లంకలగడ్డ సమీపంలోని గోదావరి వద్ద ఒక్కసారిగా సుడిగాలి బీభత్సం సృష్టించింది. సుమారు 4గంటలపాటు గాలి రావడంతో అటవీ ప్రాంతంలో చెట్లు నేల కొరిగాయి. వందలఎకరాల్లోపత్తి, మిర్చిపంటలకునష్టంవాటిల్లింది.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆధ్యాత్మిక ముసుగులో నకి'లీలలు'

**పెద్దపెద్ద అధికారులు, రాజకీయనేతలే కాళ్లమీద పడి మొక్కుతుంటే మనమెంత అని సామాన్యులు కూడా క్యూలు కడుతున్నారు. వారికెక్కడలేని ప్రాధాన్యత సంతరించుకుంటున్నది. సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఏదిఏమైనా కుల, మత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు, కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమై అట్టుడికిపోతున్న మానవ హృదయ కుహరాల నుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషి మనిషిగా మనగలగడానికి మార్గోపదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామిజీల వ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత విచారకరం, బాధాకరం. ఈ విషయంలో పాలకులు మనస్సు పెట్టాలి. మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసే కంటే ముందుగానే నిఘా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇలాగే కొనసాగితే మొత్తం ఈ వ్యవస్థ మీదనే నమ్మకాలు సన్నగిల్లుతాయి.**

దామెర్ల సాయిబాబ

సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదో విధమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరిక లేని మనిషి లేడనే చెప్పొచ్చు. కోరికలు పెరిగే కొద్దీ మన శ్శాంతి కరవుకాక తప్పదు. వారివారి స్థాయిని బట్టి, అవసరాలను బట్టి, ఈ కోరికలు పెరుగుతుంటాయి. అందుకే అంటారు 'ధనము కలిగిన వానికి ధనము దాచుట రంధి (వ్యధ)ధనము లేకున్ననూ పొట్టరంధి, సంతుకలిగిన వానికి సాదలేకనూ రంధి, సంతులేకున్న చాలా రంధి... అలా రకరకాల సమస్యలతో కోరికలతో మనశ్శాంతి కరవైన పరిస్థితుల్లో ఆధ్యాత్మికం, భక్తి, ముఖ్యంగా స్వామిజీ ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమ తమ సమస్యలకు పరిష్కారం దొరికి కొంతైనా ప్రశాంతత లభిస్తుందనే ఆశతో స్వామిజీలను, బాబాలను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ సంస్కృతి రానురాను పెరిగిపోతున్నది. అయితే భారతీయ ఆధ్యాత్మిక వాహినిలో స్వామిజీలు, గురువుల పాత్ర మహోన్నతమైనది. 'నిధి చాలా సుఖమా! రాముని సన్నిధి చాలా సుఖమా అంటూ ప్రశ్నించి రాముడి పదసన్నిధి వైభవాన్ని కీర్తనలుగా పాడి తాను తరించి కోట్లాది ఆధ్యాత్మిక హృదయాల్లో త్యాగయ్య చిరంజీవిగా నిలిచారు. అలాగే వేలాది కీర్తనలతో తిరుమలేశుని సేవలో అన్నమయ్య తరించారు. ఏ భక్తుడి చరిత్రచూసినా మనలను తరింప చేసేందుకు జన్మించిన మానవ మూర్తులుగా వారు సాక్షాత్కరిస్తారు. ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలు కూడా మొలకెత్తడం మన గ్రహచారం, దురదృష్టకరం. స్వామిజీలను ఆశ్రయించి తమ సమస్యల పరిష్కారం కొరకు అన్వేషించే అమాయకులను లక్ష్యంగా చేసుకొని కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి ప్రజలను మోసం చేయడమేకాక చేయరాని, చేయకూడని పనులు చేస్తున్నారు. అందరు స్వామిజీలు, బాబాలు అలా చేస్తున్నారని చెప్పడం లేదు. త్రికరణశుద్ధిగా దైవాన్ని నమ్ముతూ, ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే స్వామిజీ లు ఎందరో ఉన్నారు. కానీ ఈ నకిలీ ఆధ్యాత్మిక గురువుల సంఖ్య రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. ఇది కూడా ఒక వ్యాపారంగా మారిపోయింది. పెద్దగా పెట్టు బడి లేకుండా కుబేరులుగా మారడానికి ఇవి దగ్గర దారిగా ఎంచుకుంటున్నారు. దీనికి కావల్సిందల్లా ప్రజానమ్మకం, విశ్వాసం, బలహీనతలే. అవే పెట్టుబడులు. ప్రజల బలహీ నతలను, నాడిని పట్టుకొని విశ్వాసం కలిగిం చగలిగితే కనక వర్షం కురిసినట్లే. దీనికి కనీస అర్హతలంటూ ఏమీలేవు. వయసుతో నిమిత్తం లేదు. రాత్రికి రాత్రేకాషాయ వస్త్రాలు ధరించి, తెల్లవారే సరికి స్వామిజీలుగా, బాబాలు గా అవతారం ఎత్తవచ్చు. చిన్న పరిశ్రమ పెట్టాలన్నా, మరే చిన్నదుకాణం ఏర్పాటు చేసుకోవాలనుకున్నా ఎన్నో లైసె న్సులు, అనుమతులు, మరెందరో అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుంది. దీనికి అలాంటి ఇబ్బందులు లేవు. అనుమతులు కానీ, లైసెన్సులు కానీ అవసరంలేదు. నాయకులనో, అధికారులనో తమ దారికి మళ్లించుకోగలిగితే ప్రభుత్వపరంగా రాయితీలపై భూములు పొందవచ్చు. అందుకే దేశవ్యాప్తంగాఎక్కడపడితే అక్కడ బాబాలు, స్వామి జీలు వెలుస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే కనీసం తమ పేరును కూడా రాసుకోలేనివారు కాషాయ వేషధారణతో ఏవోచెప్పి ప్రజలను నమ్మిస్తున్నారు. దక్షిణతాంబూలాలతో పాటు పాదపూజలు చేయించుకుంటున్నారు. అలాంటి వారు కొందరు చేసే వికృతచేష్టలు అమాయక గ్రామీణుల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. తమ మంత్రాలతో రోగాలను నయం చేస్తామంటూ కిందపడేసి తొక్కడం, వాతలు పెట్టడం, ఇష్టాను సారంగా కొట్టడం, ఒక్కటేమి

ఒక్క మాట

టి వారికి తోచిన ఆటవిక చర్యలన్నీ చేస్తున్నారు. ఇదంతా చిన్న, ఛోటా స్వాముల లీలలు. ఏదైనా సంఘటన జరిగి ఫిర్యాదు అందితే పోలీసులు రంగప్రవేశం చేసి కేసులు పెట్టి అరెస్టు చేయడం, ఆ తర్వాత మరిచిపోవడం సాధారణమైపోయింది. కొందరు స్వామిజీలు ఆ ప్రాంతాన్ని వదిలి మరో ప్రాంతానికి వెళ్లి కొత్త పేరుతో నూతన అవతారం ఎత్తి వ్యాపారాన్ని సాగించుకుంటున్నారు. ఇక బడాస్వాముల సంగతే వేరు. వారి కార్యకలాపాలు, సంపాదన, కూడబెట్టిన కోట్ల రూపాయల ఆస్తులు చూస్తుంటే ఆశ్చర్యం కలగక తప్పదు. వారు సల్పుతున్న రాసలీలు, అమ్మాయిల ఎగుమతులు, గంజాయి, కొకైన్ వంటి మాదక ద్రవ్యాల వ్యాపారంతదితరాలు బయటపడుతుంటే 'ఛీ'వీరా మనస్వాములు? వీరికా ఇంతకాలం మనం పూజలు చేసిం ది అంటూ వారి భక్తులే ఛీదరించుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఎందరో స్వామిజీలు కేసులను ఎదుర్కొంటున్నారు. మరికొందరు జైళ్లల్లో కాలం గడుపుతున్నారు. మొన్న సెప్టెంబరులో పేరుమోసి తనకు తానుగా దైవస్వరూపంగా ప్రకటించుకుంటున్న స్వామిజీని ఆగ్రాలో పోలీసులు అరెస్టు చేశారు. తన ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలో ఉన్న మహిళా విద్యార్థులను లైంగిక వేధిం పులకు గురిచేశారనే ఆరోపణపై ఈ అరెస్టులు జరిగాయి. రాజస్థాన్‌లో మరొక ప్రముఖ గురువు న్యాయవిభాగం విద్యార్థినిని మానభంగం చేశారనే కేసులో అరెస్టు అయ్యా రు. మరొకస్వామిజీ చేసిన నేరాలకు జీవితఖైదు శిక్షను అనుభవిస్తూ జైలులోనే మరణించారు. ఇలా చెప్పుకుంటూ పోతే దైవభక్తి ముసుగులో ఎందరో ఇలాంటి అరాచకాలు, అత్యాచారాలు చేసినట్లు తెలుస్తుంది. అంతకుముందు కూడా ఎందరో స్వామిజీలు ఇలాంటి కార్యక్రమాలు చేసి జైళ్లకు వెళ్లిన సందర్భాలున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో పేరొందిన ఒక స్వామిజీని ఆరుగురు యువతులతో రెడ్‌హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్నారు. ఈ ముసుగులో ఆయన దాదాపు రెండువందల మంది అందమైన యువతులను విలాసవంత మైన హోటళ్లకు సరఫరా చేసేవారని పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది. ఆయన చరిత్రను ఒకసారి పరిశీలిస్తే స్వామిజీ వేషంలో ఎంత సులభంగా మోసంచేసి కోట్లాది రూపాయలు ఆర్జించవచ్చో ఆచరణలో చేసి చూపించారు. ఉత్తరప్రదేశ్ లోని ఒక కుగ్రామం నుంచి కట్టుబట్టలతో ఢిల్లీకి వచ్చిచాలా సంవత్సరాలపాటు ఒక హోటల్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేశారు. ఆ తర్వాత కొంతకాలం మసాజ్ సెంటర్‌లో పనిచేసి అవేమీ అంత లాభదాయకంగా లేకపోవడంతో స్వామిజీ అవతారం ఎత్తారు. అంతే ఆయన స్టార్ తిరిగిపోయింది. పదేళ్ల తిరగకుండానే వందల కోట్లకు అధిపతి అయ్యాడు. ఒకటి, రెండుసార్లు పట్టుబడినా తన పలుకుబడిని, డబ్బును ఉపయోగించి బయటపడ్డాడు. ఇక తమిళనాడులో ఒక స్వామిజీ పదమూడు మానభంగాలు, ఒక హత్యానేరం కింద జైలుపాలయ్యారు. తెలుగురాష్ట్రాలకు సంబంధించి మరొక స్వామిజీ నకిలీ నోట్లు, నీలిచిత్రాలతో పట్టుబడ్డాడు. ఇలా చెప్పుకుంటూపోతే ఎందరినో ఉదహరించ వచ్చు. ఇవన్నీ పోలీసుల దృష్టికి వచ్చిన నకిలీ స్వాముల లీలలు. మూడోకంటికి తెలియకుండా, తెలిసినా బయటపడ కుండా నిరాటంకంగా సాగుతున్న ఈనకిలీ స్వామిజీల అరా చకాలు మరెన్నో ఉండొచ్చు. ఇక అన్నింటికంటే ముఖ్యంగా దురదృష్టకరమైన విషయం ఏమిటంటే కొందరు నాయకులు అధికారులు ముఖ్యంగా పోలీసు అధికారులు ఇలాంటివారికి భక్తులుగా మారి ప్రదక్షిణలు, పాదపూజలు చేయడంతో సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. నమ్మకం, విశ్వా సం, శ్రద్ధాశక్తులు అనేది పూర్తిగా వారి వారి వ్యక్తిగతం. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. వారికి ఎలాంటి ఉద్దేశ్యాలు ఉండకపోవచ్చు. కానీ వారి రాకను, వారికి చేసే పూజా కార్యక్రమాలను ముందుగానే మీడియాకు తెలిపి విస్తృతప్రచారం చేసుకుంటున్నారు. కొన్ని ఆశ్రమాల్లో దేవుని ఫోటోల కంటే ఈ అధికారులు, మరికొందరు నాయకులు వారికి చేసేపాదపూజ కార్యక్రమాల ఫోటోలతో ఆశ్రమమంతానింపేస్తున్నారు. సామాన్యుల్లో విశ్వాసం పెంచేందుకు వీటిని ఎంతగానో ఉపయోగించుకుంటున్నారు. పెద్దపెద్ద అధికారులు, రాజకీయ నేతలే కాళ్లమీద పడి మొక్కుతుంటే మనమెంత అని సామాన్యులు కూడా క్యూలు కడుతున్నారు. వారికెక్కడలేని ప్రాధాన్యత సంతరించుకుంటున్నది. సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఏదిఏమైనా కుల, మత, వర్గ, వైషమ్యాలతో విచ్ఛిన్నకర విపరీత ఆలోచనా విధానాలు, కక్షలు, కార్పణ్యాలు, స్వార్థంతో అతలాకుతలమై అట్టు డికిపోతున్న మానవ హృదయ కుహరాలనుండి తమస్సును తరిమికొట్టి మనస్సును నింపి మనిషి మనిషిగా మనగలగడానికి మార్గో పదేశం చేసే అత్యంత పవిత్రమైన గౌరవప్రదమైన స్వామిజీలవ్యవస్థలోకి ఇలాంటి చీడపురుగులు ప్రవేశించడం అత్యంత విచారకరం, బాధాకరం. ఈ విషయంలో పాలకులు మనస్సు పెట్టాలి. మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేసిన తర్వాత పోలీసులు రంగప్రవేశం చేసేకంటే ముందుగానే నిఘాఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఇలాగే కొనసాగితే మొత్తం ఈ వ్యవస్థ మీదనే నమ్మకాలు సన్నగిల్లుతాయి. ●

# భావితరాల సంపూర్ణ వికాసానికి ఉద్యాన వన సేవ!

మెరుగు భాస్కరయ్య

ఈ పంచ అభివృద్ధి ప్రక్రియలో పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, యాంత్రీకరణ, పల్లెల నుంచి పట్టణాలకు వలసల ఫలితంగా వాతావరణంలో పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం, కరవు పరిస్థితులు, అకాల వర్షాల వల్ల వ్యవసాయం కుంటుపడుతోంది. గ్రామాల్లో వ్యవసాయం చేసే వారి సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. వీటికి తోడు నేటి యువతలో పర్యావరణం, ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహనలోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితి నుంచి భావితరాలను కాపాడటానికి పాఠశాల స్థాయి నుంచే పిల్లలను సన్నద్ధం చేయాలి. పర్యావరణం, ఆహారం, ఆరోగ్యానికిగల సంబంధాన్ని పిల్లలకు అర్థమయ్యేలా నేర్పించాలి. పాఠశాలల్లో తోటల పెంపకాన్ని పాఠ్యాంశంగా చేర్చడంవల్ల ఈ బృహత్తరకార్యాన్ని నెరవేర్చవచ్చు. ఈ కార్యక్రమాన్ని నేడు అన్ని ఉన్నతపాఠశాలల్లో అమలు చేయాల్సిన అవసరం ఉంది. విద్యార్థులను క్లాసుల వారీగా లేదా బృందాల వారీగా విభజించాలి. తరగతి గదులకు దూరంగా ఒక చోట గుంతను తీసి పాఠశాల ఆవరణను శుభ్రపరచగా వచ్చిన చెత్త, వ్యర్థ పదార్థాలను పోగుచేసి ఈ గుంతల్లో వేసి కంపోస్టు ఎరువు తయారు చేయాలి. ఈ విధానాన్ని విద్యార్థులకు కూడా వివరించాలి. పాఠశాల ఆవరణలో నీటి ఆధారం ఉన్నచోట నర్సరీని ఏర్పాటు చేయాలి. నర్సరీలో పెంచిన మొక్కలను పాఠశాల ఆవరణలో విద్యార్థులతో నాటించాలి. వీటిలో నీడనిచ్చే చెట్లు, అలంకరణ చెట్లు, కూరగాయ లు, పండ్లు, పూల చెట్లు మొదలైనవి ఉండేలా చూడాలి. వాటి ఉపయోగాలను విద్యార్థులకు



తెలియజెప్పాలి. ఈ మొక్కలకు కంపోస్టు గుంతలో తయారు చేసిన ఎరువును వేయాలి. పాఠశాల ఆవరణలో పెంచుతున్న చెట్లకుఅవసరం మేరకు నీరు పెట్టాలి. చెట్లు పెరిగే వివిధ దశల గురించి కూడా విద్యార్థులకు తెలియజెప్పాలి. మొక్కల పెంపకంలో వివిధ దశలైన నేలతయారీ, విత్తనం, ప్రవర్ధనం, నారు పెంపకం, పూత, కోత మొదలైనవి విద్యార్థులకు వివరించి చెప్పాలి. పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ, ఆహారం, ఆరోగ్యంలో మొక్కల పాత్రను విద్యార్థులకు వివరించాలి. విద్యార్థులకు తోటపని చేయడం ద్వారా పనిపైగౌరవం (డిగ్నిటీ ఆఫ్ లేబర్) అలవడుతుంది. పరస్పర సహకారంతో సంఘటితంగా పనిచేయడం విద్యార్థులకు అలవాటవుతుం ది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి దేనినైనా చేయగలమనే సామర్థ్యం సమకూరుతుంది. సహనం నిశిత పరిశీలన అల వాటవుతుంది. పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధంపై అవగా హన పెరుగుతుంది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివార ణపై అధ్యయనానికి వీలు కలుగుతుంది. జీవశాస్త్రంలో వివిధ అంశాలను నేరుగా పరిశీలించేందుకు సహజ ప్రయోగశాలలుగా తోటలు ఉపయోగపడతాయి. ఆరోగ్యం, సంతులిత ఆహా రం పట్ల అవగాహన పెరుగుతుంది. విద్యార్థుల్లో మొక్కల పెంపకం, పంటల సాగుపై ఆసక్తి పెరుగుతుంది. పాఠశాల ఆవరణలు పరిశుభ్రంగా ఉండి విద్యాభివృద్ధికి దోహదపడుతుంది. విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ఉపయోగకరంగాఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలలన్నింటిలోనూ ఈ కార్యక్రమాన్ని చేపట్టి, అమలుకు అవసరమైన సాంకేతిక సూచనల కోసం మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, అటవీ శాఖ అధికారుల సహాయసహకారాలు పొందవచ్చు. ●

# తిరుమల దర్శనాల్లో ఆన్‌లైన్ ఆధిపత్యం

అప్పన్న గొనప

తిరుమలలో సాధారణ భక్తుల కష్టాలు పెరుగుతున్నాయి. కరోనా మహమ్మారి అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అనేక మార్పులు తీసుకువచ్చింది. భక్తుల సౌకర్యం కోసం అని చెప్పుకుంటూ, దాదాపు అన్ని దర్శన టిక్కెట్లు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంచారు. కానీ ఈ నిర్ణయం అనుకోకుండా వేలాది మంది సాధారణ భక్తులకు ఇబ్బందులను తెచ్చిపెడుతోంది. ముఖ్యంగా వయోవృద్ధులు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, ఆన్‌లైన్ వేదికలను సరిగ్గా వినియోగించలేని వారు ఇప్పుడు పూర్తిగా దర్శన అవకాశాల నుండి దూరమవుతున్నారు. టీటీడీ వెబ్‌సైట్‌లో సర్వర్ సమస్యలు, టిక్కెట్ స్లాట్లు క్షణాల్లో ఖాళీకావడం, మోసపూరిత వెబ్‌సైట్లు పెరుగుతుండడం వంటి అంశాలు ప్రజలలో తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయి. తిరుమలలో ఇప్పటికీ సీనియర్ సిటిజన్లకు, దివ్యాంగులకు ఆఫ్‌లైన్ దర్శనం ప్రారంభం కాలేదు. గతంలో ఈ రెండు వర్గాలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఉండేవి. భక్తులు తాము నిర్దేశిత సమయానికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే సౌలభ్యం ఉండేది. కానీ ప్రస్తుతం ఆ అవకాశమూ లేదు. జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసిన టీటీడీ ఈ దర్శన్ కౌంటర్లు కూడా నెలలుగా మూతపడ్డాయి. ఇది గ్రామీణ ప్రజలకు పెద్ద దెబ్బగా మారింది. ఎందుకంటే వారు ఆన్‌లైన్ రిజర్వేషన్లకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేని పరిస్థితుల్లో తమకు దర్శన టిక్కెట్ పొందడం అసాధ్యమవుతోంది. ఈ దర్శన్ కేంద్రాలు తిరిగి ప్రారంభిస్తే ఈ వర్గాల భక్తులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉంది. కానీ ఇప్పటి వరకు వాటిని పునఃప్రారంభించాలన్న ఎటువంటి చర్యలూ కనిపించడం లేదు. టీటీడీ అధికారుల వాదన ప్రకారం ఆన్‌లైన్ విధానం పారదర్శకత కోసం అని చెబుతున్నారు. కానీ వాస్తవంలో, దాని వల్ల సామాన్య ప్రజల చేరికకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ప్రతి నెల టిక్కెట్ కోటాలు విడుదలవగానే, కొద్దిసేపులోనే అన్ని స్లాట్లు పూర్తవుతున్నాయి. ఫలితంగా సాధారణ భక్తుడు స్వామివారి దర్శనం కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఇంటర్నెట్ వసతులు సరైన రీతిలో లేని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఈ విధానం పెద్ద భారమవుతోంది. తిరుమల శ్రీవారి సేవ అంటే భక్తి, అనుభూతి, సమర్పణ. కానీ ఇప్పుడు అది ఒక డిజిటల్ పోటీగా మారింది. ప్రతిరోజు



లక్షలాది మంది భక్తులు తిరుమల వెళ్లాలని ఆశపడుతున్నారు. కానీ టిక్కెట్ లేకపోవడం వల్ల చాలా మంది భక్తులు తిరుపతిలోనే ఆగిపోవలసి వస్తోంది. కొందరు ఆలయంలో ఉన్న లడ్డూ ప్రసాదం తీసుకుని తిరిగి వెళ్లిపోతున్నారు. భక్తుల భావాలను, వారి ఆకాంక్షలను గౌరవించడం దేవస్థానం ప్రధాన బాధ్యత. కానీ ఇప్పుడు అది కేవలం సాంకేతిక వ్యవస్థల ఆధారంగా నడుస్తోంది. సీనియర్ సిటిజన్ల విషయానికి వస్తే, వీరికి నడకలో, క్యూలైన్‌లో నిలబడటంలో ఇబ్బందులు ఉంటాయి. గతంలో ప్రత్యేక దర్శన సమయాలు ఇవ్వడం వలన వారు సౌకర్యంగా దర్శనం చేసుకునే వారు. ఇప్పుడు వారిని కూడా ఆన్‌లైన్ పోటీకి దిగమంటున్నారు. ఇది మానవతా విలువలకు విరుద్ధంగా ఉంది. దివ్యాంగులకు కూడా ఇదే పరిస్థితి. వారు ప్రత్యేక ప్రవేశ ద్వారం ద్వారా వెళ్లే అవకాశం లేకపోవడంతో తిరుమల యాత్రకు వెళ్లడమే ఒక సవాల్‌గా మారింది. ఈ పరిస్థితులు టీటీడీ ప్రతిష్ఠకు అనుకూలం కావు. ఆలయ వ్యవస్థ అంటే కేవలం ఆర్థిక నిర్వహణకాదు, భక్తుల భావోద్వేగాలను కూడా గౌరవించడం అవసరం. గతంలో ఆఫ్‌లైన్ విధానంలో కూడా పారదర్శకతతో వ్యవహరించిన అనేక సందర్భాలు ఉన్నాయి. భక్తులు రాత్రి క్యూలైన్లలో నిలబడి అయినా స్వామిని దర్శించేవారు, అది వారికి భక్తి పరాకాష్టగా అనిపించేది. ప్రస్తుతం డిజిటల్ ఆధారిత టిక్కెట్ విధానం వల్ల మధ్య తరగతి, పేద ప్రజలు వెనుకబడుతున్నారు. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందే వారు ప్రధానంగా నగరాల వారే. గ్రామాల్లోని వృద్ధులు, రైతులు, రోజువారీ కూలీలు ఈ వ్యవస్థలో స్థానం లేకుండా పోతున్నారు. ప్రభుత్వాల, దేవస్థానాల ప్రాధాన్యత భక్తులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఉండాలి కానీ సాంకేతిక పరిమితులు పెంచడంలో కాదు. టీటీడీ ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవాలి. తిరిగి జిల్లా కేంద్రాలలో ఈదర్శన్ కౌంటర్లను ప్రారంభించడం అత్యవసరం. అలాగే సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, గ్రామీణ ప్రాంతాల భక్తుల కోసం ప్రత్యేకంగా ఆఫ్‌లైన్ కోటాలను కేటాయించాలి. భక్తుల ప్రవాహం పెరిగిందని చెప్పి అందరికీ ఒకే విధమైన డిజిటల్ విధానాన్ని రుద్దడం న్యాయబద్ధం కాదు. భక్తి అంటే నమ్మకం. ఆ నమ్మకం సాంకేతిక సౌకర్యాలతో కాదు, అనుభూతితో పెంపొందుతుంది. తిరుమల శ్రీవారి దర్శనం ప్రతి ఒక్కరికీ సమానంగా లభించాలనే దైవ ధర్మాన్ని టీటీడీ గుర్తుంచుకోవాలి. ఈ భూమ్మీద ఎంత ఆధునికత వచ్చినా, భక్తుడి కన్నీరు, మనసులోని వినయమే దైవానికి దగ్గర చేస్తాయి. ఆ భక్తిని కంప్యూటర్ స్క్రీన్ ముందు నిలబెట్టకూడదు. అందువల్ల తిరుమలలో సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, గ్రామీణ ప్రజల కోసం ఆఫ్‌లైన్ దర్శనాలను తిరిగి ప్రారంభించాలి. ఈదర్శన్ కేంద్రాలను పునఃప్రారంభించి ప్రతి జిల్లాలో టిక్కెట్లు సులభంగా అందుబాటులో ఉంచాలి. టీటీడీకి భక్తుల నమ్మకం అంటే దైవం ఇచ్చిన విశ్వాసం. ఆ విశ్వాసం కాపాడటం వారి ప్రధాన కర్తవ్యం కావాలి. ●

## కృష్ణా నదిలో దూకి వివాహిత మృతి



**రేపల్లె,నవంబరు 7,ప్రభాతవార్త:** రేపల్లె పురపాలక సంఘంలోని 5వ వార్డుకు చెందిన గరికపాటి రమాదేవి(27) శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో పెనుమూడి వారధిపై నుండి కృష్ణానదిలోకి దూకి ఆత్మహత్య చేసుకుందని రేపల్లె సిఐ మల్లిఖార్జునరావు తెలిపారు.రమాదేవికి 10 సంవత్సరాల క్రితం లక్ష్మణరావుతో వివాహం జరిగింది. కొన్ని నెలలకే భార్యాభర్తలు విడిపోయారు.అప్పటి నుంచి తల్లి మహాలక్ష్మి వద్ద ఉంటోంది.ఇళ్లల్లో పనులు చేసుకుంటూ జీవనం గడుపుతోంది.గురువారం రాత్రి ఇంటి పనులు విషయంలో రమాదేవి, మహాలక్ష్మి గొడవపడ్డారు.తనకు తోడు ఎవరూ లేరని మనస్థాపం చెందిన రమాదేవి ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. మృతురాలి తల్లి మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ మల్లిఖార్జునరావు తెలిపారు.




## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక వాహన తనిఖీ

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, నవంబర్ 7:** రాష్ట్రడీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాలను అనుసరించి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్గదర్శకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మరియు ఇతర రాష్ట్రాల్లో ఇటీవల చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా గుంటూరు జిల్లాలో 07 ప్రదేశాలలో విస్తృతంగా ప్రత్యేక వాహన తనిఖీలు గుంటూరు జిల్లా పోలీసులు మరియు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహించారు. వాహన తనిఖీలు నిర్వహించిన 7 ప్రదేశాలు :1. కాజా టోల్ ప్లాజా, మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్







పరిధి. 2. తాడికొండ అడ్డరోడ్డు, తాడికొండ పోలీస్ స్టేషన్ పరిధి. 3. పేరేచర్ల జంక్షన్, మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధి. 4. నారాకోడూరు జంక్షన్, చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధి. 5. నందివెలుగు అడ్డరోడ్డు, తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి. 6. వాసవి క్లాత్ మార్కెట్ సెంటర్, పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధి. 7. చుట్టుగుంట సెంటర్, నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి. ఈ తనిఖీలలో ట్రావెల్ బస్సులు, భారీ మరియు మధ్యతరహా సరకు రవాణా వాహనాలు (లారీలు, మినీ లారీలు, ట్రాక్టర్లు) మరియు ఇతర వాహనాల సామర్థం, వాహన ధ్రువపత్రాల చెల్లుబాటు, అనుమతులు, డ్రైవర్ల లైసెన్సులు, పాటించవలసిన సురక్షిత నియమాలు మరియు డ్రైవర్ల మద్యం సేవన స్థితి వంటి పలు అంశాలను పోలీసులు మరియు రవాణా శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించారు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 8 మందిని, అలాగే హెల్మెట్ లేకుండా, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ లేదా అతివేగంతో వాహనాలు నడిపిన ఇతర 8 మందిని గుర్తించి (మొత్తం 16 మంది) మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేశారు. మరలా ఇలాంటి తప్పిదాలు పునరావృతమైతే సంబంధిత డ్రైవర్ల లైసెన్సులు రద్దు చేయబడతాయని హెచ్చరించారు.

రవాణా శాఖ అధికారులు వాహనాల సామర్థం, ధ్రువపత్రాల చెల్లుబాటు, డ్రైవింగ్ లైసెన్సులు, అధిక సరకు బరువు, సీటు బెల్ట్ వినియోగం, మరియు ఇతర భద్రత ప్రమాణాల ఉల్లంఘన పరంగా 78 వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ.7,79,720/ నగదు జరిమానా విధించారు. భద్రతా ప్రమాణాలు పాటించని రెండు ప్రైవేట్ బస్సులు మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒక అంబులెన్స్‌ను సీజ్ చేశారు. రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారు బాధ్యతగా వ్యవహరించాలని, వాహనాల సామర్థం, ధ్రువపత్రాల చెల్లుబాటు మరియు భద్రతా ప్రమాణాలను ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి, లైసెన్స్ లేకుండా, హెల్మెట్ లేకుండా, అతివేగంతో లేదా అధిక బరువుతో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీస్ మరియు రవాణా శాఖ అధికారులు తెలిపారు.

## ఏఎన్‌యులో రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్7, ప్రభాతవార్త: ఏఎన్‌యు వేదికగా రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలు శుక్రవారం జరిగాయి.ఈ పోటీలకు 22 జిల్లాల నుంచి 230మంది విద్యార్థులు, 50మంది పర్యవేక్షకులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమానికి ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ అభివృద్ధిలో భాగంగా ఆధునిక కాలంలో వస్తున్న ఆవిష్కరణలపై దృష్టిసారించాలని సూచించారు. తద్వారా ఉత్తమ శాస్త్రవేత్తలుగా



ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సైన్స్ డ్రామా పోటీలలో మొదటి రెండు స్థానాలు సాధించిన వారు బెంగళూరులో జరిగే సౌత్ ఇండియా సైన్స్ డ్రామా కాంపిటేషన్స్‌కు ఎంపికచేస్తామని నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఎన్.వి. నాగమణి పేర్కొన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఏఎన్‌యు థియేటర్ ఆర్ట్స్ ప్రొఫెసర్ ఆచార్య నాగభూషన్ రావు వ్యవహరించారు. అనంతరం విజేతలను ప్రకటించారు. మొదటి స్థానంలో కృష్ణా, రెండవ స్థానంలో బాపట్ల, 3వ స్థానంలో నెల్లూరు, 4వ స్థానంలో కాకినాడ, 5వ స్థానంలో కడప జిల్లాలు నిలిచాయి. విజేతలకు ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి, ప్రొఫెసర్ ఎన్.వి.నాగమణి తదితరులు బహుమతులు అందజేశారు.

## 9న అవగాహన...లో ఆరోగ్యసభ

గుంటూరు కల్చరల్,నవంబర్ 7,ప్రభాతవార్త : అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం జన విజ్ఞానవేదిక జాతీయ అధ్యక్షుడు,వేలాది ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ వి.బ్రహ్మారెడ్డితో సభ నిర్వహించనుంది.నవంబర్ 9తేది ఆదివారం ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించే ఆరోగ్యసభలో ఖర్చులేని వైద్యం,మీఇంట్లో మీరే డాక్టర్ అన్న అంశంపై ఆరోగ్యసభ నిర్వహించబడుతుందన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

ప్రభాత వార్త
స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
H 35 ఏళ్ళ లోపు వయస్సు
H స్థానికంగా నివాసం
H ఇంటర్ లేదా డిగ్రీ
H ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
న్యూస్ కంట్రిబ్యూటర్లు కావల్సిన కేంద్రాలు
నాదెండ్ల, దుర్గి, రెంటచింతల, అమరావతి, తాడికొండ, మేడికొండూరు, భట్టిప్రోలు, నిజాంపట్నం, నగరం, దుగ్గిరాల, అమృతలూరు
ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు
13.11.2025 గురువారం
'వార్త' యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
బ్రాంచి మేనేజర్ ఫోన్: 89786 45935

## వర్సిటీ పరిధిలో ఎంపిఇడి ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్7, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో ఎంపియిడి కోర్సుకు జులైలో జరిగిన 2వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు శుక్రవారం విడుదల చేశారు. 98మందికి 93మంది ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 17వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1860 చెల్లించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

**బి.టెక్.రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో జూలైలో జరిగిన బి.టెక్ 2/4 2వ సెమిస్టర్, 3/4 1వ, 2వ సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేసినట్లు సిఇ తెలిపారు.





శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ను కలిసిన టీమిండియా ఉమెన్ క్రికెటర్ శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్. (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## ఈ తరానికి స్ఫూర్తి వందేమాతరం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్7, ప్రభాతవార్త: నేటి తరానికి వందేమాతర గీతం జాగృతిగీతంగా నిలుస్తుందని కర్నూల్‌లోని క్లస్టర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఆర్.ప్రసాద్ రెడ్డి అన్నారు. వర్సిటీలోని చరిత్ర-పురావస్తు శాఖా విభాగం 150వ జాగృతిగీతం వందేమాతరం దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విభాగాధిపతి ఆచార్య ఎస్.మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న ఆచార్య ప్రసాద్ రెడ్డి




మాట్లాడుతూ వందేమాతర గీతం కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు అందరినీ ఒక్కటి చేసిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతర గీతం ఒక కీలకమలుపుగా పేర్కొన్నారు. యువత నేటి పరిస్థితుల్లో దేశ గౌరవాన్ని నిలిపేందుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిరంతరం చేస్తామన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ వందేమాతరం గీతం 6పాదాలతో ఉంటుందని, మనం 2పాదాలను మాత్రమే ఆలపిస్తున్నట్లు వివరించారు. ఆచార్య మురళీమోహన్ మాట్లాడుతూ బెంగాల్‌కి చెందిన బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తిని నింపిందన్నారు. 1875లో ఇదే రోజున వందేమాతరగీతం రచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సి.ఎస్.ఎన్.రాజు, ఆచార్య జి.చెన్నారెడ్డి, డాక్టర్ రమ్మీబేగం,డాక్టర్ బాబు, డాక్టర్ వసంతరావు, జి.సతీష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### జీసికెవిఎన్ డిగ్రీ కళాశాల్లో 'వందేమాతరం' గీతాలాపన

గుంటూరు విద్య,నవంబర్ 7,ప్రభాతవార్త : స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150సంవత్సరాలైన సందర్భంగా,భారత ప్రధాని



నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపుమేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మహాంకాళీ శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ 1 మరియు 2 ఏ.శ్రీధర్, వై.చంద్రశేఖర్లు పర్యవేక్షించారు.తొలుత కళాశాల ప్రిన్సిపాల్ మహాంకాళీ శ్రీనివాసరావు విద్యార్థులచే "వందేమాతరం" గీతాన్ని పాడించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్లమంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గీతాన్ని నవంబర్ 7, 1875వ సంవత్సంలో బంకింగ్‌చంద్ర చటర్జీ రచించారని,ఆనాటి నుండి నేటి వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ప్రతీ కార్యక్రమాల్లో,ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లోను ఈ గీతాన్ని ఆలాపించడం విశేషం అని అన్నారు.

## వివిఐటియు బాలోత్సవ్-2025

గుంటూరు విద్య,నవంబర్ 7,ప్రభాతవార్త : వివిఐటియు బాలోత్సవ్-2025 వేడుకలు వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు.15వేలకు పైగా పోటీదారులతో ప్రారంభమైన బాలోత్సవ్ 20అంశాలు 61విభాగాల్లో మూడు రోజులపాటు 32వేదికలపై వేడుకగా నిర్వహించనున్నారు.ఈ వేడుకలను అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి,ఏపిఎస్‌ఆర్‌టి అధ్యక్షుడు డాక్టర్ కె.రవికుమార్ వేమూరి,ఈనాడు





సంపాదకులు ఎం.నాగేశ్వరరావు,వివిఐటి చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ విశిష్ట అతిథులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు.వివిఐటి విసి వాసిరెడ్డి విద్యాసాగర్,మండలి బుద్ధప్రసాద్, అతిథులు గంట మ్రోగించి పోటీలను ప్రారంభించారు.మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ బాలోత్సవ్ ద్వారా చిన్నారుల్లో సృజనాత్మకత నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేస్తున్న వివిఐటియు విసి వాసిరెడ్డి విద్యాసాగర్ కృషిని కొనియాడారు.కళల పట్ల అభిరుచి ఆసక్తి గల చిన్నారులను ప్రోత్సహిస్తే జాతి సంస్కృతికి ఎలాంటి ఢోకా ఉండదన్నారు.దేశం గర్వించదగ్గ అద్భుతమైన కళాకారులుగా బాలోత్సవ్ పాల్గొనే చిన్నారులు రూపాంతరం చెందుతారన్న అభిప్రాయం వ్యక్త పరిచారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి మాట్లాడుతూ చదువుతోపాటు ఉన్నత శిఖరాలు చేర్చడానికి కళలు దోహదపడతాయని,బాలోత్సవ్ వంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో స్నేహభావం పెంపొందుతుందని సమాజం,సంస్కృతిపై అవగాహన పెరుగుతుందన్నారు ఏపిఎస్‌ఆర్‌బి అధ్యక్షుడు డాక్టర్ రవి కుమార్ వేమూరి మాట్లాడుతూ చిన్న వయస్సులో కళలపట్ల ఆసక్తి కలిగి ఉండడం మంచిదని ఈ తరం చిన్నారులు అన్ని రంగాలో వారి ప్రతిభను ప్రదర్శించడం మంచి పరిణామమన్నారు.వివిఐటియు చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ చిన్నారుల ఆనందంగా ఉంటే అందరం ఆనందంగా ఉంటారని చేసేపని సంతోషంగా చేస్తే విజయం తప్పక వర్తిస్తుందన్నారు.3రోజుల ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని మధురానుభూతులు పొందాలన్నారు.ఈనాడు సంపాదకులు ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వందే మాతరం.. జాతీయ గీతాన్ని ఆలపించిన పోలీసులు

**గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్ 7:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో"మనదేశ జాతీయ గీతం అయిన వందే మాతరం"ను రచించి శుక్రవారం నాటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతాన్ని పోలీసు సిబ్బంది ఘనంగా ఆలపించారు.వందే మాతరం గీతాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు,స్థానిక ప్రజలు పాల్గొని, తమ సుమధుర స్వరాలతో దేశభక్తి తాలూకు ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. భారత దేశం పట్ల గౌరవాన్ని, ప్రేమను, గర్వాన్ని ప్రతిబింబించేలా వాతావరణం దేశభక్తి స్ఫూర్తితో నిండిపోయిందని ఎస్పీ తెలియజేశారు.గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు సమక్షంలో, ఏఆర్ విభాగం, డీసీఆర్‌బీ విభాగం, ఐటీ కోర్ విభాగం, ఈగిల్ విభాగం, అలాగే పరిపాలన విభాగ అధికారులు, సిబ్బంది ఒక బృందంగా పాల్గొని వందే మాతరం జాతీయ గీతాన్ని ఏక స్వరంతో ఆలపించారు.ఎర్ డి.ఎస్పీ వై.ఏడుకొండల రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మనం"వందే మాతరం" గీతాన్ని ఆలపించడం ద్వారా ఆనాటి స్వాతంత్ర్యోద్యమ స్మృతులను, స్ఫూర్తిని స్మరించుకుంటున్నాము. ఇది కేవలం ఒక గీతం మాత్రమే కాదు భారతదేశం యొక్క స్వేచ్ఛ, ఐక్యత, గర్వం, దేశభక్తికి ప్రతీక






అన్నారు.ఈ గీతాన్ని 1875 నవంబర్ 07న బెంగాలీ ప్రముఖ రచయిత బంకిం చంద్ర ఛటర్జీ రచించారని తెలిపారు. తరువాత ఆయన రచించిన ఆనంద మఠం (1882) నవలలో ఇది ప్రచురించబడిందని తెలిపారు.1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఈ గీతాన్ని అధికారికంగా జాతీయ గీతంగా ఆమోదించిందని వివరించారు.అంతేకాకుండా మొట్టమొదటిసారిగా రవీంద్రనాథ్ ఠాగూర్ "వందే మాతరం"కు స్వరపరచారని,భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ఈ గీతం యోధులకు ప్రేరణగా మారిందని విన్నవించారు. "వందే మాతరం" నినాదం దేశవ్యాప్తంగా ప్రజల హృదయాల్లో జ్వాలలా రగిలించటం దేశ భక్తుల మనోభావాలకు నిదర్శనం అన్నారు. డీసీఆర్‌బీ సీఐ ఆనంద్ అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు, పోలీస్ కార్యాలయ తివీ వెంకటేశ్వర రావు, ఏఆర్ డిఎస్పీ ఏడుకొండల రెడ్డి, శంకర్ రావు, సీఐ ఆనంద్, సురేష్, శివ రామకృష్ణ, లు సంపంగి రావు, సునీల్,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com
స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.27.11.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.
ఇ-వేలం తేది & సమయం : తేది.27.11.2025, మ॥02.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 27.11.2025, మ॥ 12.00 గం॥ల లోపు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 27.11.2025, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
|---|---|---|---|
| ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ మెస్సర్స్ ఓమ్ శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ ఇందుర్తి వెంకట రాయుడు, తండ్రి : రామారావు, శ్రీ అరెమండ వెంకట సుబ్బారావు, తండ్రి : శ్రీరామమూర్తి మరియు (హామీదారు) శ్రీ ఇందుర్తి రామారావు, తండ్రి : నాయుడమ్మ, బకాయి మొత్తం : రూ.81,03,997.87 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | డాక్యుమెంట్ నెం.2612/1985 ప్రకారం శ్రీ ఇందుర్తి రామారావు, తండ్రి : నాయుడమ్మ గారి పేరున కలదు: గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, తెనాలి మున్సిపల్ ఏరియా, డోర్ నెం.32-5-8 దగ్గర, తెనాలి గ్రామం, ఎస్.నెం.119/2 లోని ఎ.0.91 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 174.5 చ॥గ॥లు లేదా 144.36 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. | రూ. 31.10 లక్షలు | రూ. 3.11 లక్షలు |
| ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి) | ఆస్తి వివరములు | రిజర్వు ధర (రూ.లలో) | ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%) |
| గుంటూరు మెయిన్ 2 బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ ఎన్‌విఆర్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీ నందిపాటి బుర్రయ్య, తండ్రి : వెంకట సుబ్బయ్య, హామీదారు: శ్రీమతి నందిపాటి శ్యామలమ్మ, భర్త: బుర్రయ్య మరియు శ్రీ నందిపాటి విశ్వనాధ్, తండ్రి : బుర్రయ్య. బకాయి మొత్తం : రూ.2,45,26,593.10 పై + వడ్డీ + ఇతర ఖర్చులు | డాక్యుమెంట్ నెం.లు 824/1978, 825/1978, 826/1978 మరియు 827/1978 ప్రకారం శ్రీ నందిపాటి బుర్రయ్య, తండ్రి : వెంకట సుబ్బయ్య గారి పేరున కలదు. ఐటమ్ నెం.1: లేమల్లెపాడు గ్రామం, డి.నెం.155/సి లోని ఎ.0.09 సెంట్లు లేదా 435.6 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. హద్దులు : డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.2: లేమల్లెపాడు గ్రామం, డి.నెం.155/సి లోని ఎ.0.05 సెంట్లు లేదా 242 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. హద్దులు : డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.3: లేమల్లెపాడు గ్రామం, డి.నెం.155/సి లోని ఎ.0.02.1/2 సెంట్లు లేదా 121 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. హద్దులు : డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.4: లేమల్లెపాడు గ్రామం, డి.నెం.155/సి లోని ఎ.0.02.1/2 సెంట్లు లేదా 121 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం. హద్దులు : డీడ్ ప్రకారం. పైన తెలిపిన ఆస్తి CERSAI Id : 400004839743 | రూ. 15.63 లక్షలు | రూ. 1.56 లక్షలు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.25.11.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో పర్చాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.
బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 50 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.1,00,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb" . హెల్ప్ డెస్క్ : 7046612345/6354910172/8291220220/ 9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com
తేది : 03-11-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## వ్యభిచారగృహ నిర్వాహకుల అరెస్ట్

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 7 (ప్రభాతవార్త): వ్యభిచారగృహం నిర్వహిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసిన త్రీటౌన్ సిబ్బంది. శుక్రవారం పోలీసులకు అందిన సమాచారం మేరకు చెంచుపేట లోని రైల్వే స్టేషన్ దగ్గరలోని కోనేరు బజారు వీధిలో ఒక నివాస గృహంలో వ్యభిచారం జరుగుతుందని తెలిసి, ఒక లోకల్ ఛానల్ రిపోర్టర్ ని ఉపయోగించుకొని పక్కా ప్రణాళికతో మాటువేసి ఆగృహం పై దాడి చేయగా ఆ గృహంలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరూ మధ్య వయసు కలిగిన ఆడవాళ్లను, ఒక యువతని అదుపులోకి తీసుకున్నారు. మరియు విటుడు అక్కడ నుండి తప్పించుకుని పారిపోయినాడు. విటుడు ఆర్గనైజర్ కి చెల్లించిన ఫోన్ పే ఆధారంగా విటుడు ఆచూకీ కొరకు దర్యాప్తు చేస్తున్నామని, వీరందరిపై కేసు నమోదు చేసామని, త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

## ఆర్.వి.ఆర్. జె.సి లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

గుంటూరు విద్య ప్రభాతవార్త : సమైక్య భారత నిర్మాతగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ది:31.10.2025 న



శుక్రవారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది "ఏక్తా దివాస్" పేరుతో ప్లై కార్డులు ప్రదర్శిస్తూ కళాశాల ప్రాంగణం నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందరూ దేశ ఐక్యత, సమైక్యత, జాతీయ అభివృద్ధి కోసం ప్రతిజ్ఞ చేశారు. వల్లభ్ భాయ్ పటేల్, భారత దేశ తొలి ఉప ప్రధానిగా, తొలి హోమ్ శాఖా మంత్రిగా పని చేసిన తన పదవీ కాలంలో భారత దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తనదైన పద్ధతితో పరిష్కరించి, సంస్థానాలు భారతదేశములో విలీనం చేసి ఉక్కు మనిషిగా కీర్తింపబడ్డారని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాస రావు, కళాశాల యెన్ ఎస్ ఎస్ యూనిట్స్ కోఆర్డినేటర్స్, కళాశాల యెన్ సి సి యూనిట్స్ ఆఫీసర్స్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 63 వేల బీసీ ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

గుంటూరు విద్య ప్రభాతవార్త: గత 9 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 63 వేల బీసీ , ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను, కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర సిఎం నారా చంద్రబాబు నాయుడు ని ప్రతిపాడు ఎం ఎల్ ఏ బి. రామాంజ నేయులు సారథ్యం లో శుక్రవారం ఇన్నర్ రింగ్ రోడ్డులో హెలిప్యాడ్ వద్ద అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ కలసి వినతి పత్రం అందజేశారు. అలాగే 1998 డీఎస్సీ సెలెక్టెడ్ 1480 అభ్యర్థుల అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు కి విజ్ఞప్తి చేస్తూ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వ్రాసిన లేఖ ను సిఎం కు వరప్రసాద్ యాదవ్ అందజేశారు . 98 డీఎస్సీ మిగిలిన అభ్యర్థులుకు త్వరలో న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. బీసీలకు సామాజిక రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు లోకి తీసుకురావాలని వరప్రసాద్ యాదవ్ సీఎం చంద్ర బాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు .

## ప్రభుత్వం టీచర్లకు న్యాయం చేస్తుంది

గుంటూరు విద్య, ప్రభాతవార్త: : టెట్ పై సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ దాఖలు చేసినట్లు మాజీ ఎమ్మెల్సీ శ్రీ పి అశోక్ బాబు తెలిపారు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తుందని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గుంటూరు జిల్లా శాఖ నూతన కమిటీ సభ్యులు ఈరోజు టిడిపి కేంద్ర కార్యాలయం ఇన్చార్జ్ మరియు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఇన్చార్జ్ అయిన శ్రీ పి. అశోక్ బాబును కలిసి ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన నేపథ్యంలో అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా నూతన కమిటీని అభినందించిన శ్రీ అశోక్ బాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గుంటూరు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును పెంచాలని, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మండల కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బి హైమారావు, రాష్ట్ర కార్యదర్శి శ్రీ షేక్ అబ్దుల్ ఖలీల్, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ పి సాయి విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీ యన్ భాస్కరరావు, కోశాధికారి కే నాగ శేషు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కూరపాటి రాజా మాస్టారు తదితరులు పాల్గొన్నారు

## నిత్య నూతనం వందేమాతరం గేయం

గుంటూరు విద్య, ప్రభాతవార్త : భారతమాతను గొప్పగా కీర్తించే అమోఘమైన గేయం వందేమాతరం అని, భారతజాతికి నిత్య స్ఫూర్తి మంత్రం వందేమాతరం అని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ అన్నారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యావత్ భారతదేశం జరుపుకుంటున్న నిత్య నూతన పండుగను పురస్కరించుకొని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో ఏసుబాబు మాదిగ వందేమాతరం గేయం వార్షికోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకం ఇచ్చిందన్నారు. సామాన్యులను సమరయోధులుగా మార్చిందని గుర్తు చేశారు .1875 నవంబర్ 7వ తేదీన బంకిమ్ చంద్ర చటోపాధ్యాయ తన కలంతో భారతమాతను ఆరాధ్యంగా వందేమాతరం గేయాన్ని సమర్పించారన్నారు. డిప్యూటీ మెజిస్ట్రేట్ గా బ్రిటిష్ సేవలో ఉన్న ఆయనకు ఒక తెల్ల జాతి అధికారి చేసిన అవమానం ఆ గేయం ఆవిర్భవించడానికి నాంది పలికింది అనే విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గాడ్ సేవ్ ద కింగ్ జాతీయ గీతం గా చేయాలన్న వలస పాలకుల యత్నం ఆయనను మరింత కుదిపేసింది అన్నారు. అప్పుడు ఆయన కలము నుంచి జాలువారిన ఆ పదాలు సుజలాం సుఫలాం మలయజ శీతా లాల్ మాతరం భారత భూమిని దేవతగా భావించిన ఆత్మీ నినాద మయ్యాయి. 1882లో ప్రచురితమైన ఆనంద్ మఠ్ నవలలో ఈ గేయానికి చోటు దక్కిందని పేర్కొన్నారు. 1947 ఆగస్టు 15 ఉదయం పార్లమెంట్లో ఓం ప్రకాష్ వందేమాతరం గేయాన్ని ఆలపించారన్నారు. రాజ్యాంగ సభ 1950లో దీనికి జనగణమనతో సమాన హోదా ఇచ్చిందన్నారు. ఇది కేవలం ఒక గీతం కాదని ఇది భారత ఆత్మ యొక్క ప్రతిధ్వని అని ఆయన పేర్కొన్నారు.

## జై భారత్ స్కూల్లో కంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన

క్రోసూరు(నవంబర్ 7 (ప్రభాతవార్త): కంటి సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, చూపును నిర్లక్ష్యం చేస్తే కంటికే ప్రమాదమని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కో ఆర్డినేటర్ బి మల్లేష్ పేర్కొన్నారు. ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సేవ ఆర్గనైజేషన్ వారు మండల కేంద్రమైన క్రోసూరులోని జై భారత్ స్కూల్లో ఏర్పాటు చేసిన కంటి సమస్యలపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కండ్లు ప్రపంచానికి గేట్‌వే లాంటివి అని చెప్పారు. కాంతులను, రంగులను



అనుభూతి చెందడానికి ఉపయోగపడే అవయవాలు కండ్లు అని, మనకున్న అనుభవాలన్నీ మన కంటి దృష్టిపైనే ఆధారపడి ఉంటాయని అన్నారు. చదువుకునే విద్యార్థులలో దృష్టి లోపం ఉంటుందని దీనిని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆకుకూరలు, పండ్లు బాగా తినాలని సూచించారు. ఈ సందర్భంగా జై భారత్ స్కూల్ లో విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి దృష్టి లోపం ఉన్న 280 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేసారు. అనంతరం కో ఆర్డినేటర్ బి మల్లేష్ , సేవ ప్రాజెక్టు అసిస్టెంట్ ప్రదీప్ ను జై భారత్ స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. జై భారత్ స్కూల్ డైరెక్టర్ టి. జైనేంద్ర రెడ్డి డైరెక్టర్ టి. జైనేంద్ర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు షేక్ ఖదీర్, ఉపాధ్యాయ బృందం శ్రీ లక్ష్మి, ప్రవల్లిక, రజని, నాగరాజు, నాగలక్ష్మి, గౌతమి, సాఫ్ట్ స్కిల్స్ ఫ్యాకల్టీ గౌహర్, జయకర్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ముప్పాళ్ళ సెప్టెంబర్ 7(ప్రభాత వార్త: రేపటి శనివారం రోజు న ముప్పాళ్ళ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల 11కెవి ఫీడర్స్ మరమ్మతులు చేయవలసినందున ముప్పాళ్ళ మండలంలోని, గోళ్లపాడు, కుందురవారిపాలెం, తురకపాలెం, లి కూరపాడు, చాగంటివారిపాలెం, ముప్పాళ్ళ , మాదల , ఇరుకుపాలెం, శి.శి పురం, బొల్లారం, దమ్మాలపాడు, రుద్రవరం , పలుదేవర్లపాడు మరియు నార్నెపాడు గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది కనుక విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ బి.సుచరిత తెలిపారు.

## నేడు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం

చిలకలూరిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త: నేడు రెండో శనివారం కారణంగా సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు, లైన్ల మరమ్మత్తులు, ట్రీ కటింగ్ కారణముగా గృహ, వాణిజ్య , పరిశ్రమలకు మరియు వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డిఇఇ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. రూరల్ మండలం చిలకలూరిపేట రూరల్ మండల పరిధిలోని మానుకొండవారి పాలెం, మిట్టపాలెం, గొట్టిపాడు, దండమూడి, నాగభైరువారిపాలెం, గుడేవారిపాలెం, కుక్కపల్లివారిపాలెం, పసుమర్రు, చిన్న పసుమర్రు మద్దిరాల , రాజాపేట గ్రామములకు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. యడ్లపాడు మండలం లోని అన్ని గ్రామములకు మరియు నాదెండ్ల మండలం లోని అన్ని గ్రామములకు ఉదయం ,9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు

# గంజాయి ముఠాను పట్టుకున్న పోలీసులు

**గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్ 7:** గంజాయి సేకరించి అమ్ముతూ ఉన్న ముఠాను నగరం పాలెం పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వీరిలో మైనర్ కూడా ఉన్నాడు. వీరి వద్ద నుండి 30వేల విలువ చేసే3కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీనిలో బాగంగా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గుంటూరు వెస్ట్ డిఎస్పీ అరవింద్ పర్యవేక్షణలో ది, త్రసత్యనారాయణ అధ్వర్యంలో, శీ. శి. రాంబాబు, వారి సిబ్బందితో నగరం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో యువతను గంజాయి మత్తుకు బానిసలు చేస్తున్న ముఠాను అరికట్టడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వారి కదలికలను నిరంతరం గమనిస్తూ ఉండటం జరిగింది. ఈ క్రమంలో గురువారం సాయంత్రం సుమారు 05:30 సమయంలో నగరంపాలెం సీఐ సత్యనారాయణ రాబడిన సమాచారం మేరకు నగరం పాలెం పోలీస్ స్టేషన్ సమీపంలోని జిల్లా పరిషత్ కార్యాలయ క్వార్టర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో ఎస్సై రాంబాబు కొంతమంది పోలీస్ సిబ్బందితో సదరు ప్రదేశానికి వెళ్లగా, అక్కడ షుమారు 09 మంది వ్యక్తులు సమూహంగా కుర్చుని గంజాయి సేవిస్తూ, పోలీసు వారి రాకను గమనించి పారిపోతుండగా ది, ఎస్సై, తన సిబ్బంది



సహాయంతో వారిని వెంబడించి, 07 మంది వ్యక్తులను పట్టుకోగా, మిగిలిన ఇద్దరు వ్యక్తులు పారిపోవడం జరిగింది. అదుపులోకి తీసుకున్న వారి వద్ద ఉన్న గంజాయి సంచులను స్వాధీనం చేసుకుని, పట్టుకున్న 7 వ్యక్తులను పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి ది, గారు దర్యాప్తు చేపట్టడం జరిగింది. ఈ దర్యాప్తులో పట్టుబడిన వారిలో మొదటి వ్యక్తి అయిన మందా. ఆదాం అనే వ్యక్తి గత కొన్ని నెలలుగా సులువుగా డబ్బులు సంపాదించుకొనుటకు గంజాయి వ్యాపారం నిర్వహిస్తూ, పల్నాడు జిల్లా మాచర్ల ప్రాంతం నుండి గంజాయి కొని తెచ్చుకొని, తన కొడుకైన మందా. దావీదు(కొడుకు) సహాయంతో ఆ గంజాయిని స్థానికంగా గంజాయి అమ్మే వారికి కొంత అమ్మి, మిగిలిన గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ లలో ప్యాక్ చేసి తండ్రి కొడుకులకు పరిచయం ఉన్న యువతకు, దారినపోయే వారికీ అధిక లాభమునకు అమ్ముకుంటున్నారని తేలింది. మందా. ఆదాం(తండ్రి) సుమారు వారం రోజుల క్రితం మాచర్ల వెళ్లి గంజాయి కొనుక్కొని గుంటూరు తీసుకువచ్చి, తన కుమారుడు దావీదు(కొడుకు) మరొక వ్యక్తి నిమ్మకాయల. ఏసుబాబుల సహాయంతో వారి ప్రాంతానికి(కొండా వెంకటప్పయ్య కాలనీ 1వ లైన్) చెందిన గంజాయి అమ్మే షేక్. గౌస్ భాషా, రెడ్డి. జెమినీ రామ్ లకు, గంజాయి త్రాగే అలవాటు ఉన్న మరో నలుగురు వ్యక్తులకు జిల్లా పరిషత్ క్వార్టర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తుండగా, పోలీస్ వారికి అందిన సమాచారం మేరకు దాడి చేసి 07 మంది గంజాయి అమ్మేవారు, కొనేవారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు 30 వేల విలువైన 3 కేజీల గంజాయిని, గంజాయి అమ్మగా వచ్చిన రూ. 400/ లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందని అధికారులు తెలిపారు. గంజాయి అమ్మకం దారులైన 1)మందా. ఆదాం, 2)షేక్. గౌస్ బాషా 3) రెడ్డి. జెమిని రామ్ అనే ముగ్గురు వ్యక్తులను కోర్ట్ వారి ముందు హాజరు పరచబోవు చున్నామని వెల్లడించారు. ఈ కేసులో మందా. దావీదు, నిమ్మకాయల. ఏసుబాబు అనే నిందితులు పరారీలో ఉన్నారు. వీరి కోసం ప్రత్యేక బృందాన్ని నియమించడం జరిగింది. వారిని కూడా త్వరలో అరెస్ట్ చేయడం జరుగుతుంది. కేసులోని నిందితులను పట్టుకోనుట, సమాచారం సేకరించుటలో సీఐ సహకరించిన ఎస్సై శి. రాంబాబు , హెడ్ కానిస్టేబుళ్ళు ప్రసాద్, దాసు, కానిస్టేబుళ్లు శ్రీనివాసరావు, ఉదయ్ చాంద్, గంగరాజులను శీశి, వెస్ట్ దీశీశి అభినందించారు.

## జగన్ పాలనలో రాష్ట్ర ఖాతాలో అవినీతి జమ..

## అభివృద్ధి మమా! : పత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 7, ప్రభాతవార్త: డెవలప్ మెంట్ అంటే 16 నెలల జైల్ ట్రీట్మెంట్, పదితరాలకు సరిపడా సెటిల్మెంట్ కాదు జగన్ : ప్రత్తిపాటి.. రాష్ట్రానికి అంతా తానే చేస్తే ప్రజలు 11తో ఎందుకు సత్కరించారో, ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థాయికి ఎందుకు దిగజార్చారో జగనే చెప్పాలి : ప్రత్తిపాటి... ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచేసే చీకటి జీవోలు.. చట్టాలు జగన్ క్రెడిట్లో భాగాలే. : ప్రత్తిపాటి. వేలకోట్ల ఇసుకదోపిడీ.. జే బ్రాండ్ మద్యం.. జే ట్యాక్స్ దెబ్బకు పరిశ్రమల పలాయనం జగన్ ఘనతలే : ప్రత్తిపాటి. బడాచోర్ జగన్ క్రెడిట్ చోరీ అంటుంటే వైసీపీ శ్రేణులే నివ్వెర పోతున్నాయి"జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఖాతాలో అంతులేని అవినీతి, అప్రతిష్ట జమ అయితే..



అభివృద్ధి మమా అన్న విధంగా జరిగింది. ఆయనకు, వైసీపీనేతలకు తమ ఖాతాల్లో అంతులేని అవినీతి సంపద జమైతే, రాష్ట్రానికి, ప్రజలకు మాత్రం ఎప్పటికీ పూడ్చలేని భారీనష్టం జరిగింది. ప్రజాసంక్షేమం నేతిబీరలో నెయ్యి చందంగా అమలైంది. ఐదేళ్లలో నూరేళ్లకు సరిపడా నష్టాన్ని, విధ్వంసాన్ని రాష్ట్రానికి ప్రజలకు కానుకగా ఇచ్చిన క్రెడిట్ జగన్ కే సాధ్యమైంది. క్రెడిట్ చోరీ గురించి జగన్ మాట్లాడుతుంటే ప్రజలతో పాటు వైసీపీశ్రేణులే నివ్వెరపోతున్నాయి. తండ్రి పాలనలో లక్షలకోట్లు కొల్లగొట్టిన బడా చోర్.. క్రెడిట్ చోరీ అంటుంటే ప్రజలు నివ్వెరపోతున్నారు. అంగుళం భూమి.. అరపైసా నిధులు ఇవ్వకుండా విమానాశ్రయాలు, పోర్టులు నిర్మించడం కలల సామ్రాజ్యంలోనే సాధ్యమవుతుందని, డెవలప్ మెంట్ అంటే 16 నెలల జైల్ ట్రీట్మెంట్, పదితరాలకు సరిపడా ప్రజాధనం సెటిల్మెంట్ కాదనే వాస్తవాన్ని జగన్ గ్రహిస్తే మంచిది.. నూరేళ్లకు సరిపడా నష్టమే జగన్ చేసిన అభివృద్ధిఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి నూరేళ్లకు సరిపోయే నష్టమే జగన్ చేసిన అభివృద్ధి. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచేసే చీకటి జీవోలు.. చట్టాలు జగన్ క్రెడిట్లో భాగాలే. వేలకోట్ల ఇసుకదోపిడీ.. జే బ్రాండ్ మద్యం.. జే ట్యాక్స్ ధాటికి పరిశ్రమల పలాయనం జగన్ ఖ్యాతే. స్వప్రయోజనాలు పణంగా పెట్టి పొరుగు రాష్ట్ర నాయకులతో ములాఖత్ లు..ఏపీ సాగునీటి ప్రాజెక్టుల తాకట్లు జగన్ చలవే. నా.. నా అంటూ నమ్మిన ఎస్సీ, ఎస్టీల నోట్లో మట్టి కొట్టి. బీసీలు, మైనారిటీల బతుకుల్లో నిప్పులు పోయడం జగన్ గొప్పతనమే రాష్ట్రానికి అంతా తానే చేస్తే ప్రజలు 11తో ఎందుకు సత్కరించారో, ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థాయికి ఎందుకు దిగజార్చారో జగనే చెప్పాలి. ఎన్నికల ఫలితాల తర్వాత నా అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు అన్యాయం చేశారని, బటన్ నొక్కుడుతో అందించిన డీబీటీ సాయం ఏమైందంటూ గుండెలు బాదుకుంది జగన్ కాదా? చంద్రబాబుకు, ప్రభుత్వానికి మంచిపేరు రాకూడదన్న దుగ్ధతో జగన్ మాట్లాడుతున్నాడుగూగుల్ డేటా సెంటర్ తో రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేదని తన అవినీతి మీడియాలో, పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేయించింది జగన్ కాదా? డేటాకు మైండ్ అప్లై చేస్తే ఏఐ అవుతుందన్నప్పుడే జగన్ కు దూరంగా ఉండాలని వైసీపీనేతలు, ప్రజలు గ్రహించారు. మొక్కుబడిగా చేపట్టిన"అన్నదాతలకు అండగా" షో అట్టర్ ఫ్లాప్ అయినా, పెయిడ్ ఆర్టిస్టుల ప్రదర్శన నీరుగారినా జగన్ మతిభ్రమణానికి బ్రేకులు పడలేదని, చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదన్న దుగ్ధతో జగన్ సోయి లేకుండా మాట్లాడుతున్నాడని సొంతపార్టీ నేతలే చెవులు కొరుక్కుంటున్నారు. అనుకూల మీడియాతో, పార్టీ కార్యక్రమాల్లో గొప్పలు చెప్పుకోవడం తప్ప, అసెంబ్లీకి వచ్చి నోరు తెరిచే ధైర్యం జగన్ కు లేదని ప్రజలకు అర్థమైంది." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు.

## ఏసీఏ ప్రోత్సాహం మరువలేనిది

### - మహిళా క్రికెటర్ శ్రీ చరణి

మంగళగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త: ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రోత్సాహం లేకుంటే ఈ స్థాయికి తాను చేరుకునే దానిని కాదని భారత మహిళా క్రికెటర్ శ్రీ చరణి పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఏసీఏ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, "సీనియర్స్ కష్టం కనబడలేదేమో కానీ వాళ్ల కష్టమే మాకు మార్గదర్శకం" అన్నారు. ఉండవల్లి వద్ద సీఎం



చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్లను శ్రీ చరణి మర్యాదపూర్వకంగా కలిశారు. రెండున్నర కోట్ల నగదు, గ్రూప్-1 ఉద్యోగం, కడపలో స్థలం కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), సెక్రటరీ సానా సతీష్ బాబు, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. శ్రీ చరణి మాట్లాడుతూ "ఏసీఏ శిక్షణతోనే నాకు ఈ స్థాయి వచ్చింది. కుటుంబ మద్దతు, రాష్ట్ర ప్రజల ఆశీస్సులు, అభిమానుల ప్రేమ వలన భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ విజేతగా నిలిచింది" అన్నారు. ఫైనల్లో సౌతాఫ్రికా పై విజయం జీవితంలో మర్చిపోలేనిదని పేర్కొన్నారు. ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని మాట్లాడుతూ,"శ్రీ చరణి రాష్ట్రానికి గర్వకారణం. ఆమె కోసం ప్రత్యేక మహిళా క్రికెట్ అకాడమీ త్వరలో ప్రారంభిస్తాం. ఏసీఏ తరఫున ఆమెకు ఘన సన్మానం, ప్రోత్సాహక బహుమతి అందజేస్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి. విజయ్‌కుమార్, అపెక్స్ కౌన్సిల్ మెంబర్ అస్కార్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభించిన జీ.వీ, మక్కెన

వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త: స్థానిక లయోలా స్కూల్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో క్రీడా పోటీలను ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు, డిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగే చీఫ్‌విప్ జీ.వీ మాట్లాడుతూ విద్యార్థులు





విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చు అని చెప్పారు. మండలాల వారిగా ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. గత వైకాపా పాలనలో ఆడుదాం ఆంధ్ర పేరిటి వేల కోట్లు జగన్ దోపిడి చేశారన్నారు. ఒక్క పీఈటీ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యార్థులను క్రీడలకు దూరం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత మెగా డిఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామన్నారు. 1000 వరకు పీఈటీ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి లోకేష్ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సో ర్ట్స్ కోటా రిజర్వేషన్‌ను 3శాతం వరకు పెంచారని చెప్పారు. విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదిగి రాణించాలని ఆకాంక్షించారు.

## పోలేరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



వినుకొండ, నవంబర్ 7, ప్రభాత వార్త: పట్టణంలోని పోలేరమ్మ దేవాలయం పునర్నిర్మాణంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. 108 కలశములతో అమ్మవారికి అభిషేకాలు, రుద్ర హోమం, చండీహోమం, నవగ్రహ హోమం చేశారు. సాయంత్రం మహిళలు కుంకుమ పూజ తదితర పూజలు నిర్వహించారు. పట్టణంలోని భక్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు బీరువా బహుకరణ

వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త: రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో శావల్యాపురం జెడ్పి పాఠశాలకు బీరువా బహుకరించారు. దాత నాగేంద్రుడు మాస్టారు సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దాత నాగేంద్రుడు మాస్టారును, క్లబ్



సభ్యులను పాఠశాలకు చెందిన ఉపాధ్యా యులు అభినందించి పూలమాలలతో సన్మానించారు. వినుకొండ ప్రాంతంలో రోటరీక్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందుకు సహకరిసుతన్న దాతలకు క్లబ్ తరుపున నుంచి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వై.వి నారాయణ, జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, పొత్తూరి నవీన్, కూచి రామాంజనేయులు, గుత్తా గురునాధమ్, షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మండల నూతన అధ్యక్షులకు చీఫ్‌విప్ జీ.వీ అభినందన



వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని పట్టణంతోపాటు ఐదు మండలాలకు తెదేపా అధ్యక్షుల నియామానికి పార్టీ అధిష్టానం నుంచి అనుమతులు రావటం అభినందనీయమని చీఫ్‌విప్ జీ.వీ తెలిపారు. బొల్లాపల్లి మండల పార్టీ అధ్యక్షులుగా మేరాజోత్ హనుమాన్‌నాయక్, ఈపూరు మండల అధ్యక్షులుగా రాపర్ల మురళి, శావల్యాపురం మండల అధ క్షులుగా గుంటూరు సాంబయ్య, వినుకొండ రూరల్‌కు కర్నాటి వెంకటరెడ్డి, వినుకొండ పట్టణంకు బొంకూరి రోశయ్య, నూజెండ్ల మండల అధ్యక్షులుగా రాధాకృష్ణ (బాబు)లు నియమితులైనట్లు అధిష్టానం వెల్లడించిందని పేర్కొన్నారు.

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న జీ.వీ, మక్కెన

వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీనివాసనగర్ నందు గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ



సభ్యులు, పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వినుకొండలో అభివృద్ధి పనులు శరవేగంగా జరగాలని ప్రార్థించారు.

## ఏపీ ఎస్టీ కమీషన్ సభ్యులు వెంకటప్పను కలిసిన గిరిజన సంఘాలు

వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ సభ్యులు వెంకటప్పను గిరిజన ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. శుక్రవారం విజయవాడ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ఆయనను మార్గమధ్యంలో గిరిజన సంఘాల నేతలు కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ట్రైబల్ రైట్ ఫోరం (టిఆర్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడావత్ మస్తాన్‌నాయక్, బీజేపీ కోస్తాంధ్ర జోనల్ గిరిజన మోర్చా ఇంచార్జి వెంకటేశ్వర్లునాయక్‌లు రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను



తెలియజేసి సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కమీషన్ తరుపున కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మూడవత్ రవినాయక్, నాయకులు రామునాయక్, కోటేశ్వరరావునాయక్, బర్మానాయక్, దాసరియానాయక్, కొండనాయక్, కొండల్‌నాయక్, టౌన్ టీడీపీ ఎస్టీసెల్ అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు 60 అర్జీలు

వినుకొండ, నవంబర్7, ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేట నందు చీఫ్‌విప్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై పట్టణంతోపాటు నియోజకవర్గంలోని గ్రామాలకు చెందిన ప్రజలు 60 అర్జీల వరకు జీ.వీకి అందజేశారు. ఈ



సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో ప్రజలు సమస్యలతో సతమతమయ్యారన్నారు. ప్రజాదర్బార్‌కు వచ్చే ప్రతి అర్జీని అధికారులు త్వరితగతిన పరిష్కారించాలని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య



రేపల్లె,నవంబరు 7,(ప్రభాతవార్త): రేపల్లె పురపాలక సంఘంలోని 26వ వార్డు మోంట్ ఫోర్ట్ పాఠశాల రహదారిలో సూర్య బేకరి వెనుక 30 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు వీఆర్ఓ పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేపల్లె ఎస్ఐ రాజశేఖర్ శుక్రవారం తెలిపారు.ఉరి వేసుకున్న వ్యక్తి తెలుపు,నలుపు గడులు గల చొక్కా ధరించి ఉన్నాడు.రేపల్లె సిఐ మల్లికార్జునరావు సంఘటనాస్థలాన్ని సందర్శించి పరిశీలించారు.

## మెప్మా సిబ్బందిపై మంత్రి నాదెండ్ల ఆగ్రహం

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 7 (ప్రభాతవార్త): స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పట్టణంలోని కొత్తపేట లోగల మహిళా సాధికారత మెప్మా విభాగ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఉదయం 10గంటలు దాటినా కార్యాలయం తాళాలు వేసి



ఉండటం చూసి సిబ్బంది పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మొత్తం 16మంది సిబ్బందికి ఇక్కడ ఎవరు కనిపించటం లేదని ప్రశ్నించారు.అనంతరం అక్కడి రిజిస్టర్లు తనిఖీ చేశారు.దాతలుక మంచి ఉద్దేశంతో ఈ భవనాన్ని మున్సిపాలిటీకి అప్పగించారని మీరు సక్రమంగా పనిచేయకపోతే ఎలా,అంటూ ప్రశ్నించారు. అనంతరం మెప్మా సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మహిళలకి వివిధ రంగాల్లో ట్రైనింగ్ ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు.తెనాలిలో డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్ణయించారు. ఈ నెల 25న స్వయం సహాయక సంఘాల మహిళలతో మెగా మీటింగ్ నిర్వహించి అవగాహన కల్పించనున్నారు. డిసెంబర్ 1 నుంచి 45 రోజుల పాటు వివిధ రంగాల్లో ఆసక్తిగల మహిళలకు శిక్షణ ఇవ్వాలని మెప్మా అధికారులను ఆదేశించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత:

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 7 (ప్రభాతవార్త): నవంబర్ 8 శనివారం,తెనాలి పట్టణంలో 11కెవి విద్యుత్ లైన్ లలో మరమ్మత్తుల దృష్ట్యా మరియు విద్యుత్ లైన్ లకు అడ్డుగా ఉన్న కొమ్మలు తొలగించే నిమిత్తం పట్టణంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని,ఏపీ సిపిడిసిఎల్,తెనాలి సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.అశోక్ కుమార్ ఒక ప్రకటనలు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## రంగా జయంతి సందర్భంగా రైతుసంఘాల నివాళి

తెనాలి టౌన్ నవంబర్ 7 (ప్రభాతవార్త):స్వాతంత్ర సమరయోధులు, ప్రముఖ రైతు నాయకులు, సీనియర్ పార్లమెంటేరియన్, దివంగత ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి సందర్భంగా, పలువురు



రైతుసంఘం నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఐతానగర్ లో ఉన్న రంగావిగ్రహం వద్ద పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ,రంగా పార్లమెంటు సభ్యునిగా, భారత రైతాంగ ఉద్యమ పితగా,ఆయన ఎందరికో స్ఫూర్తిగా నిలిచారన్నారు. రైతు జన బాంధవుడు ఆచార్య ఎన్జీరంగా గుంటూరు జిల్లా పొన్నూరు ప్రక్కన నిడుబ్రోలు లో నవంబర్ 7,1900 సం.లో జన్మించారని, ఇంగ్లాండ్లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకొని, అనంతరం దేశస్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీకి అత్యంత సన్నిహితునిగా మారి,స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని,1934 లో పార్లమెంటులో రైతుల ప్రతినిధిగా అడుగుపెట్టి, ఉభయసభల్లో సభ్యునిగా 1991 వరకు కొనసాగి సీనియర్ పార్లమెంటేరియన్ గా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకు ఎక్కారన్నారు. అంతేకాకుండా నిడుబ్రోలులో రామినీడు రాజకీయ పాఠశాలను ఏర్పాటుచేసి ఎందరో రాజకీయ నాయకులకు రాజకీయపాఠాలు బోధించారన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రైతులు,రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో మంత్రి నాదెండ్ల ఆకస్మికతనిఖీలు, అధికారులపై ఆగ్రహం:

తెనాలి టౌన్ నవంబర్ 7 (ప్రభాతవార్త): శుక్రవారం పట్టణంలో,స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సుడిగాలి పర్యటన చేపట్టారు,కొత్తపేట తదితర ప్రాంతాల్లో,ప్రతీవీధి తిరుగుతూ అక్కడ పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. చాలా చోట్ల రోడ్లపై



వ్యర్థాలు, కాలువల్లో మురుగు తొలగించకపోవడం చూసి డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.పట్టణంలో పారిశుధ్యం ఇలా ఉంటే స్వచ్ఛ తెనాలి ఎలా సాధ్యం అవుతుందన్నారు.పురపాలక సిబ్బంది,పారిశుద్ధ కార్మికులతో సమన్వయంతో పట్టణ పరిశుభ్రతకి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.అనంతరం పట్టణంలోని ఐతానగర్లో లోని ఫైకస్ థీమ్ పార్క్ నిర్మాణం పనులు ఆకస్మికంగా పరిశీలించారు. అక్కడి అపరిశుభ్ర వాతావరణం చేసిన పనుల పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.15 ఏళ్ల క్రితం రూ.1 కోటి నిధులు మంజూరు చేసినా ఇంకా పనులు పూర్తి కాలేదని అసహనం వ్యక్తం చేశారు,వచ్చే జనవరి నాటికి ప్రజలకు ఉపయోగపడే విధంగా,అనవసర ఖర్చులు లేకుండా పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు,మున్సిపల్ ఇంజనీర్లు,డిఎస్పి బి. జనార్ధనరావు,ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు నిత్యావసరాలు,మందులు పంపిణీ

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 7 (ప్రభాతవార్త): ఉమ్మడి గుంటూరు,కృష్ణ జిల్లాల పరిధిలో పలు గ్రామాల్లో సమాజ సేవలు, సువార్త ప్రకటన సేవలు కొనసాగిస్తూ ఆదినిత్య సమాజ బాధ్యతను మోస్తూ ఆర్ఈఅ అండ్ ఫీడ్ మై పీపుల్ సంస్థలు ముందుకు సాగుతున్నాయని, ఆ సంస్థ అధినేత బిషప్ గద్దం సాధుథామస్ జూనియర్ తేజ



థామస్ దంపతులు వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఐతానగర్ లోని బిషప్ గద్దం థామస్ మిషన్ కాంపౌండ్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఐటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశానికి హాజరైన దైవ సేవకులు, వృద్ధులు వితంతు మహిళలకు సంస్థ సమకూర్చిన బియ్యం, కూరగాయలు,దుప్పట్లు,కొన్ని రకాల మందులను ముఖ్య అతిథి చేతుల మీదుగా బిషప్ సాధు జూనియర్ తేజ దంపతులు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా జరిగిన సభలో ఐ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లవరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ,ఆర్ఈఅ అండ్ ఫీడ్ మై పీపుల్ మినిస్ట్రీస్ సంస్థలు చేస్తున్న సేవలు కొనియాడదగినవన్నారు. సంస్థ నిర్వాహకులు బిషప్ గద్దం సాధు థామస్ జూనియర్ తేజ దంపతులను అభినందనీయులని అన్నారు. సమాజ బాధ్యతలను మోస్తూ సమాజానికి క్రీస్తు వర్తమానాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్న సంస్థ మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సంస్థ అధినేత గద్దం సాధుథామస్ జూనియర్ మాట్లాడుతూ, దేవుడిచ్చిన ఆశీర్వాదాలు మేరకు తాము సువార్త ప్రకటిస్తూనే హితోదికంగా సమాజానికి సేవలందిస్తున్నట్లు చెప్పారు.సంస్థ సేవలు అభివృద్ధి కొరకు దైవ సేవకులు ప్రార్థనలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గద్దం జాన్ బాబు,కోళ్ళపూడి రాజు, జామియా,రావూరి విక్టర్ పాల్,ఆర్ఈఅ ఫీడ్ మై పీపుల్ మినిస్ట్రీస్ సంస్థల సిబ్బంది, అధిక సంఖ్యలో దైవ సేవకులు వృద్ధులు వితంతువులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్,రాష్ట్ర కో కన్వీనర్‌గా ధర్మారావు మాదిగ నియామకం



తెనాలి టౌన్ నవంబర్ 7 (ప్రభాతవార్త): ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ గా ఉన్నం ధర్మారావు మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు పట్టణంలోని హోటల్ ప్రిన్సెస్ లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ప్రకటించారు.ఈ సందర్భంగా ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల ఉద్యమ చరిత్రలో ధర్మారావు మాదిగ పాత్ర ఎంతో ఉందన్నారు.జాతి కోసం అహర్నిశలు కృషి చేసిన ధర్మారావు మాదిగను రాష్ట్ర కో కన్వీనర్ గా ప్రకటిస్తున్నామన్నారు.ఈ నెల 20న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కిన్నెర నాగరాజు మాదిగ,ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ, రాబట్ మాదిగ,కొమరాల శ్రీనివాసరావు మాదిగ,కొండమూది శ్రీనివాసరావు మాదిగ,కరసాల వీరబాబు మాదిగ,నలుకుర్తి గోపి మాదిగ,కటేవరపు రవి మాదిగ,ఏటుకూరి రాజేష్ మాదిగ పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## బాపట్లలో మెగా వైద్య శిబిరం

బాపట్ల,నవంబర్7,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వ శాఖలున్నా... పోలీస్ శాఖ విధుల్లో ఉండే కఠినత్వం, అప్రమత్తత మరెక్కడా ఉండదు. ప్రతీ రోజు 24 గంటలు విధులకు సిద్ధంగా ఉండాల్సిన పరిస్థితి. ఈ ఒత్తిడిలో సిబ్బంది తమ ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ విషయాన్ని గుర్తించిన బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారు. వారి ఆదేశాల మేరకు శుక్రవారం బాపట్ల జిల్లా పోలీసులు, రమేష్ హాస్పిటల్ బృందం సహకారంతో





పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతేకాదు, తానే స్వయంగా కంటి పరీక్షలు చేయించుకుని సిబ్బందికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం వైద్య పరీక్షల విధానాన్ని పరిశీలించి, సిబ్బందిని వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, "పోలీస్ సిబ్బంది 365 రోజులు ప్రజల భద్రత, శాంతి భద్రతల కోసం అప్రమత్తంగా విధులు నిర్వహించే క్రమంలో వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతున్నారు. దీని ఫలితంగా తక్కువ వయసులోనే డయాబెటిస్, హైపర్‌టెన్షన్ వంటి సమస్యలు చుట్టుముడుతున్నాయన్నారు. ముఖ్యంగా కరోనా తర్వాత ఆరోగ్య సమస్యలు మరింత పెరిగాయన్నారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన రక్షణ కల్పించగలరు అందువలన వారి సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నామన్నారు. ఇటీవల నిర్వహించిన వైద్య పరీక్షల్లో కొందరు సిబ్బందికి కార్డియాలజీకి సంబంధించిన సమస్యలు గుర్తించామన్నారు.. వారికి మరల క్షుణ్ణంగా పరీక్షించి, అవసరమైన వారికి ఆరోగ్యభద్రత పథకం ద్వారా మెరుగైన చికిత్స అందించడం జరుగుతుందన్నారు.సుమారు 200 మంది సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో షుగర్, బీపీ, ఇతర రక్త పరీక్షలతో పాటు ఈసీజి,, 2డిఎకో వంటి కీలక పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. కార్డియాలజీ, గైనిక్, ఆర్థో వంటి పలు విభాగాల స్పెషలిస్టు వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ. మోలుద్దీన్, స్పెషలిస్టు వైద్యులు డాక్టర్ కిరీటి, మధుప్రియ, రోషన్ లు, ఇతర వైద్య సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన వందేమాతర మహోత్సవం

బాపట్ల,నవంబర్ 7,ప్రభాతవార్త: వందేమాతర గేయం యొక్క స్ఫూర్తిని యువత తమ జీవిత విలువల్లో ప్రతిబింబించాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్, పిలుపునిచ్చారు. వందేమాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఎం.ఎస్.ఆర్. కళ్యాణ



మండపంలో ఘనంగా వందేమాతర మహోత్సవంను జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యులు మరియు స్థానికులు ఏకకంఠంతో వందేమాతర గేయాన్ని ఆలపించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వందేమాతర గేయ రచయిత బంకించంద్ర ఛటర్జీ సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, అడ్మిన్ ఆర్.ఐ. మోలుద్దీన్, జిల్లాలోని ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ప్రొడిజీ విద్యార్థి ఎంపిక

బాపట్ల,నవంబర్ 7,ప్రభాతవార్త: క్రమశిక్షణతో ఉంటూ ఉత్తమ శిక్షణ తీసుకొని ఉమ్మడి జిల్లాస్థాయి యోగా పోటీలలో విశిష్ఠ ప్రతిభ కనబరిచి నక్కల కౌషిక్ బంగారు పతకం సాధించి ప్రొడిజీ




విద్యాలయ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చాడని ప్రిన్సిపల్ బ్రజేష్ కానూన్గో అన్నారు.స్థానిక ప్రొడిజీ విద్యాలయంలో బంగారు పతకం సాధించిన విద్యార్థినక్కల కౌషిక్‌కు శుక్రవారం అభినందనసభను నిర్వహించారు. ఈస ందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రావెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల నాల్గవ తేదీన జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 14 విభాగమ్ యోగా పోటీలలో నక్కల కౌషిక్ పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారన్నారని రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక అయ్యారన్నారు..నక్కల కౌషిక్ కు బంగారు పతకాన్ని మెమొంటో ను యోగా గురూజీ స్వాత్మ రామస్వామి,మల్లిఖార్జున్ గురూజీ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డిలు అందచేసి అభినందించారన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మాచబత్తిని శ్రీనివాస రావు ,చింతకాయల పార్థసారథి,పెదమల్లు ఉదయ చంద్ర రావు,ఉపాధ్యాయులు అభినందించారు

## అర్ధరాత్రులు అక్రమంగా మట్టిని తరలించేవారిపై చర్యలు తీసుకోండి

కర్లపాలెం,నవంబర్7,ప్రభాతవార్త: కర్లపాలెం మండలం, యాజలి గ్రామం దుండివారిపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో గల అక్కిరాజు దిబ్బ సమీపంలో ఉన్న సర్వే నెంబర్లు 794/1బి మరియు 794/1బి1 రులలో ఉన్న అసైన్డ్ భూమిలో అక్రమ మైనింగ్ వాళ్ళు ఇసుకను త్రవ్వి 25 అడుగుల




లోతు గుంతలు త్రవ్వినారు. 25 అడుగులు లోతు ఉన్నటువంటి ఆ క్వారీలో నా కుమారుడు అయిన ఉన్నం ప్రవీణ్, వయస్సు 15 సం లు ప్రమాదవశాత్తు ఆ 25 అడుగుల లోతులో ఉన్న క్వారీలో పడి మరణించినాడు. మాకు ఎలాంటి న్యాయం జరగకుండానే అదే ప్రాంతంలోనే మరల ది. 06.11.2025 రాత్రి 10. 00గం.ల సమయంలో 10 ట్రాక్టర్లు, ఒక క్రేను అక్రమ ఇసుక త్రవ్వటం ప్రారంభించారు. అదే సమయంలో మేము అక్కడికి వెళ్ళాము. మమ్మల్ని చూసి వారు వెనుకకు వెళ్ళిపోయారు. తహాశీల్దారు వారికి మేము తెలియజేశాము. వారు వచ్చి క్రేనును పోలీసిస్టేషన్కి తీసుకువెళ్ళారు. పచ్చని పంటలు పండే పొలాలలో అక్రమ మైనింగ్ చేసి సుమారు 25 అడుగుల లోతు త్రవ్వి వదిలివేశారు. అటు భద్రత విషయములో చర్య తీసుకోవాలని అక్రమ మైనింగ్ ఈ యాజలి గ్రామంలో అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు త్రవ్వి వదిలివేశారు. దీని అనేక మంది పిల్లలు ఈత కొట్టటానికి వెళ్ళి ప్రమాదాలు జరుగుతున్నాయి కనుక చర్యలు తీసుకోవాలి అని కోరారు.

## వ్యవసాయ శాఖ పనితీరుపై ఎమ్మెల్యే ఆనందబాబు ఆగ్రహం

వేమూరు నవంబరు 7 (ప్రభాతవార్త) : మొంధా తుఫాను కారణంగా రైతులు పంట నష్టపోతే వ్యవసాయశాఖ అధికారులకు పంటలను పరిశీలించే తీరిక లేదా అంటూ వ్యవసాయ శాఖ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనందబాబు ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించారు. మొంధా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన తమ పంటలను నష్టపరిహారం జాబితాలో రాయలేదంటూ బలిజేపల్లి గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా దీనిపై ఎమ్మెల్యే ఆనందబాబు వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేమూరు మండలం నుండి నష్టపరిహారం లేదంటూ రిపోర్టులు ఎలా పంపారని మీరు క్రింది స్థాయిలో అంతమంది సిబ్బంది ఉండి పంటలను ఎందుకు పరిశీలన చేయలేదని ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అదే



విధంగా రెవెన్యూ పరమైన సమస్యలు గురించి కొందరు ఫిర్యాదు చేయగా అక్కడే ఉన్న రెవెన్యూ అధికారులను ప్రశ్నించి ఆ సమస్య పరిష్కారం చేయాలంటూ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం పొందే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచించు ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే రీతిలో పని చేయడం జరుగుతుందన్నారు.

## భక్తిశ్రద్ధలతో కార్తీమాస పూజలు



పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని పట్టణ, మండల పరిధిలోని దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోతున్నాయి. వేకువ జామునే స్నానాలు ఆచరించి దేవాలయాలకు భక్తులు బారులు తీస్తున్నారు. అన్ని దేవాలయాలను కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రంగు రంగుల విద్యుద్దీపాలతో, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. నిడుబ్రోలు శ్రీ చౌడేశ్వరస్వామివారి దేవాలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకుంటున్నారు. చౌడేశ్వరస్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి, కమిటి సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ధాన్యం కొనుగోలుపై సిబ్బంది అవగాహన పెంచుకోవాలి

చేబ్రోలు(పొన్నూరు), నవంబరు 7,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ శ్రీనివాసశర్మ ఆదేశించారు. చేబ్రోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి



రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేసేవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, విలేజి రెవెన్యూ అసిస్టెంట్లు, వ్యవసాయ విస్తరణాధికారులు, మండల వ్యవసాయాధికారులు పూర్తి బాధ్యత వహించి రైతులకు మేలు చేసే విధంగా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రానికి అవసరమైన పరికరాలను, గోతాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా గృహ నిర్మాణ పథకంలో ఇంటి నిర్మాణం చేసుకొనేవారికి పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో కూడా విఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అన్నిశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. సమావేశంలో ఎంపిడిఓ ఊహారాణి, పొన్నూరు మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులున్నారు.

## ఉత్తమ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్జీ రంగా



పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: భారతపార్లమెంట్‌లో సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యుడుగా కొనసాగి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఖ్యాతి గడించిన ఘనత ఆచార్య ఎన్జీ రంగాకే దక్కుతుందని వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా జయంతి సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని రంగా సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతు సమస్యలపై, రైతు కూలీల సమస్యలపై సుదీర్ఘంగా పార్లమెంట్‌లో చర్చించి వారి ప్రయోజనం కోసం అహర్నిశలు శ్రమించిన ఘనత రంగాకే దక్కుతుందన్నారు. ఆచార్య ఎన్జీ రంగా భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన చేసిన సేవలు ఆయన్ను చిరస్మరణీయులుగా చేశాయన్నారు. నిడుబ్రోలు రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసి ఎందరిచేతో రాజకీయ ఓనమాలు దిద్దించారన్నారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది రాజకీయ నాయకులను తయారు చేసిన ఘనత నిడుబ్రోలు రాజకీయ పాఠశాలకే దక్కుతుందన్నారు. రంగాజీ ఎంపిగా ఉన్న సమయంలో నెహ్రూ సహకార వ్యవసాయం పెడదామంటే దాన్ని వ్యతిరేకించి, రైతులకు అండగా నిలుస్తామని స్వతంత్ర పార్టీని స్థాపించి ఆనేక రాష్ట్రాల్లో గెలిచి ప్రభుత్వాలను స్థాపించి రైతు పక్షాన నిలిచారన్నారు. అంతటి మేధావి, గొప్ప వ్యక్తి మన ప్రాంత వాసి అయినందుకు మనమందరం గర్వపడాలన్నారు. ఆచార్య ఎన్జీ రంగా బంధువులు, ఆప్తులు, మిత్రులు, కార యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగా ట్రస్ట్ ఉత్సవ కమిటి ఛైర్మన్ రామినేని కిషోర్‌బాబు, వెలగా సుబ్బారావు, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, జిల్లా వ్యవసాయ సలహామండలి మాజీ డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, గోగినేని వెంకయ్య చౌదరి, నన్నపనేని మధుకర్, గోగినేని రజనీకుమార్, ఆకుల జానకీబాబు, గోగినేని శివప్రకాష్, ఆరేటి రామారావు, సజ్జా కృష్ణబాబు, పాములపాటి రవీంద్రనాథ్, నారాయణం మేఘనాథ్, రాజేంద్రచౌదరి, ఎంఎం ఖుద్దూస్, నన్నపనేని బాలకృష్ణ, యాసం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: డిసెంబరు 13వ తేదీ, రెండవ శనివారం స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి కోరారు. స్థానిక కోర్టు ఆవరణలో పొన్నూరు కోర్టు




పరిధిలోని అన్ని బ్యాంకుల మేనేజర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకునేందుకు చక్కటి అవకాశమన్నారు. కేసుల పరిష్కారానికి తీసుకోవలసిన సూచనలను, సలహాలను తెలియజేశారు. కక్షిదారులతో మాట్లాడి లోక్ అదాలత్ యొక్క ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. రాజీ మార్గం ద్వారా కేసులను సులభంగా పరిష్కరించుకునే అవకాశాన్ని వివరించాలన్నారు. అనంతరం లీగల్ సర్వీసెస్ డే సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయాధికారి జి.రుక్మిణితోపాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్, మాజీ అధ్యక్షుడు పొందుగల జయరాజ్, న్యాయవాదులు మగ్బుల్‌బేగ్, ఎన్.వెంకటేశ్వరరావు, కె.సతీష్‌కుమార్, జానీబాష, బ్యాంకు మేనేజర్లు, న్యాయవాద గుమాస్తాలు, కోర్టు, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు పలు ప్రాంతాల్లో మరమ్మత్తులను చేపట్టనున్నట్లు ఎపిసిపిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ రావూరి విజయ శంకరరావు చెప్పారు. మరమత్తు నేపథ్యంలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు అంబేద్కర్ కాలనీ, ఇటికంపాడురోడ్డు, పాత పొన్నూరు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

## నేడు ఉచిత గుండె-కంటి వ్యాధుల పరీక్షా శిబిరం

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: లయన్స్‌క్లబ్ ఆఫ్ పొన్నూరు ఫ్రెండ్లీ వాకర్స్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9గంటలకు గుండె-కంటి వ్యాధుల పరీక్షా శిబిరం నిర్వహించనున ్నట్లు క్లబ్ అధ్యక్షుడు సీఎస్ఆర్కే శర్మ తెలిపారు. లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో మాన్విత హెల్త్ కేర్, చెన్నై, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో గుండెకు సంబంధించిన పరీక్షలు ఉచిత ఇసిజి, షుగర్ పరీక్షలు, కంటికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సి.బాలస్వామి, విశిష్ట అతిథులుగా రీజియన్ ఛైర్‌పర్సన్లు పరాశరం రంగవల్లి, కె.నరసింహాచారి, ఆత్మీయ అతిథులుగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్, స్వర్ణపురి మహిళాక్లబ్ అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి, మాజీ సైనికుల అసోసియేషన్ అధ్యక్షుడు లెఫ్టినెంట్ షేక్ మస్తాన్ పాల్గొంటారని సీఎస్ఆర్కే శర్మ చెప్పారు.

## నేడు రూరల్ గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

పొన్నూరు, నవంబరు 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలక సంబంధించిన మరమ్మత్తులు చేపట్టనున్నట్లు అసిస్టెంట్ ఇంజనీరు నామా నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొన్నూరు రూరల్ పరిధిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గుర్తించి సహకరించాలన్నారు.విద్యుత్ లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, ఎక్కడైనా పోల్ ్స మరమ్మత్తులు చేయాల్సి ఉంటే చేసేందుకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాగరాజు చెప్పారు.

## హ్యాండ్ బాల్ లో సత్తా చాటిన పెదరావూరు విద్యార్థులు

తెనాలి టౌన్ నవంబర్ 7 (ప్రభాతవార్త): నవంబర్ 3నుంచి5వ తేదీ వరకు తెనాలి అన్నాబత్తుని సత్యనారాయణ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో ప్రథమ స్థానం



సాధించిన, గుంటూరు జిల్లా టీం లో పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులం, చందు నాయక్, వరుణ్ నాయక్. వీరిలో వరుణ్ నాయక్ నవంబర్ నెలాఖరున కర్ణాటక రాష్ట్రంలో జరుగనున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు.అలాగే నవంబర్ 8నుండి విజయవాడలో జరుగనున్న అండర్ 17 హ్యాండ్ బాల్ స్టేట్ మీట్ కు,విద్యార్థిని స్వప్న ఎంపికయ్యింది. అలాగే నవంబర్ నెలాఖరుకు అన్నమయ్య జిల్లా కలికిరి లో జరుగనున్న అండర్ 14 హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు హర్షవర్ధన్ మరియు అలేఖ్య ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఇంతటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు వినయ్ కుమార్ మరియు సామ్రాజ్యం కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సరళ మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేశారు.

## పట్టణ పోలీసు స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం: ఎమ్మెల్యే

మాచర్ల, నవంబరు 7 ప్రభాతవార్త: పట్టణ పోలీసు స్టేషన్ నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ పోలీసు స్టేషన్‌ను సందర్శించిన



ఆయన భవనాల ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. పైకప్పు, గోడల క్రాక్‌లను పరిశీలించి, సిబ్బంది, కక్షిదారులు పడుతున్న ఇబ్బందులను సీఐ వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మోడరన్ పోలీసు స్టేషన్ అందుబాటులోకి రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కొమెర రాములు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి శతజయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

మాచర్ల, నవంబరు 7 ప్రభాతవార్త: సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవా సమితి, సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీ సత్యసాయి సామాజిక సేవా ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 9న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు



సత్యసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనరు జక్కా శ్రీనివాసరావు, సత్యసాయి విద్యావిహార్ ప్రిన్సిపల్ వై.రమాదేవి తెలిపారు. శుక్రవారం సత్యసాయి విద్యావిహార్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఉత్సవాల్లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన, క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం జరిగే రక్తదాన శిబిరంలో రక్తదాతలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వందేమాతరం ఐక్యతా నినాదం: సీఐ వెంకటరమణ

మాచర్ల, నవంబరు 7 ప్రభాతవార్త: వందేమాతర జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాచర్ల అర్బన్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి గీతాన్ని



సామూహికంగా ఆలపించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం. ఈ గీతం ఇచ్చిన ప్రేరణతో ప్రతి పౌరుడు ఓ ఉద్యమ కణికగా మారారు. ఉరికొయ్యలు కళ్లముందు కనిపించినా వందేమాతరం గీతాన్ని విడవని అమరులు చాలా మంది ఉన్నారు. పండితుల నుంచి పామరుల వరకు ఇది ఒక విప్లవ సాహిత్యం అని అన్నారు. స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన ఈ జాతీయ గీతానికి నేటితో 150 ఏళ్ల పూర్తయ్యాయి. బంకిం చంద్ర ఛటర్జీ 1875 నవంబరు 7న వందేమాతరం రచించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై అనంతకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్‌హైస్కూలులో ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం

కారంపూడి, నవంబరు 7 ప్రభాతవార్త: వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలైన సందర్భంగా స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూలులో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు కలిసి ఐక్యంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తహశీల్దారు వెంకటేశ్వర్లునాయక్, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రవికుమార్‌లు హాజరై ప్రసంగించారు. వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదు, భారత





స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిన మంత్రం. ఈ గీతం మన మాతృభూమి పట్ల ప్రేమ, గౌరవానికి చిహ్నం. 150 సంవత్సరాల తరువాత కూడా దేశభక్తి జ్యోతిని వెలిగిస్తోందన్నారు. బెంగాల్ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబరు 7న బంగ్లా బాషలో రచించారు. 1882లో ఆనందమఠ నవలలో ప్రచురితమైన వందేమాతరం ఓ తల్లీ నీకు నమస్కారాలు అని అర్థం. కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ మర్రి అనిల్‌కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గీతం రణహుంకారంగా మారి, లక్షలాది భారతీయులను ఉద్యమ మార్గంలో నడిపించింది. ఈ గీతం జాతీయ భావాన్ని ప్రజల హృదయాల్లో నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ బినోమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కమ్మ సంఘం అధ్యక్షుడిగా చప్పిడి రాము

కారంపూడి, నవంబరు 7 ప్రభాతవార్త: కారంపూడి మండలం కమ్మ సంఘం అధ్యక్షుడిగా చప్పిడి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో కమ్మకుల సంఘ పెద్దల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. అధ్యక్షునిగా చప్పిడి రామును టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య



ప్రతిపాదించగా, బోల్నేడి శ్రీనివాసరావు, లాయర్ కొంగర హరి సత్యనారాయణ, మద్దిరాల ఉమామహేశ్వరరావు, గుండాల వెంకటేశ్వర్లు, నాయుడు లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు తదితరులు మద్దతు తెలపడంతో రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా గుట్లపల్లి వెంకటప్పయ్య, కార్యదర్శిగా ఉన్నం మల్లయ్య, కోశాధికారిగా కొండపల్లి అప్పారావు, కార్యనిర్వహణాధికారిగా గర్నేడి రోశయ్యలు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చప్పిడి రాము మాట్లాడుతూ మండలంలోని కమ్మ సేవా సమితి తరపున పేద విద్యార్థులకు అండగా ఉంటాం. కమ్మజనుల అభ్యున్నతికి, యువత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉన్నం లక్ష్మీనారాయణ, మునుగోటి సత్యం, దొడ్డ వెంకటనారాయణ, కోదాటి ప్రభాకర్, కందిమళ్ల లక్ష్మయ్య, పెమ్మసాని ఏడుకొండలు, సాంబశివరావు, యరపతినేని రామయ్య, నర్రా శ్రీను, వసంత రామారావు, మాదల సత్యనారాయణ, పంగులూరి లక్ష్మయ్య, ఉన్నం ముక్కంటి, కుల సంఘ పెద్దలు పాల్గొని నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.

## సభ్యత్వ నమోదు పార్టీకి బలం: ఎమ్మెల్యే జూలకంటి



వెల్దుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పార్టీ బలోపేతానికి కారణమైతే, కార్యకర్తలకు కష్టకాలంలో ఆర్థిక భరోసాను సభ్యత్వ ప్రమాద బీమా భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల నియోజకవర్గ పరిధిలో రూ.100 సభ్యత్వం తీసుకొని వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రూ.5 లక్షల నగదు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. బీమా చెక్కులను అందుకున్న వారిలో మాచర్లకు చెందిన టీడీపీ కార్యకర్త మామిళ్ల ఆంజనేయులు ప్రమాదంలో మృతి చెందగా ఆయన భార్య సాగరుకు వెల్దుర్తి మండలం శిరిగిరిపాడుకు చెందిన కోలా శ్రీనివాసరావు ప్రమాదంలో మృతి చెందగా ఆయన భార్య నాగమణికి, రెంటచింతల మండలం గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు మృతి చెందగా ఆయన భార్య యేసమ్మలకు నగదు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ కొమర దుర్గారావు, టీడీపీ యువనాయకులు తోట వీరాంజనేయులు, లోయపల్లి హనిమిరెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్ర సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం



వెల్దుర్తి, నవంబరు 7 ప్రభాతవార్త: ఆరోగ్యాంధ్ర సాధనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు రూ.29 లక్షల 72 వేలు విలువ చేసే చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యచికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ప్రతిఒక్కరికీ కూటమి ప్రభుత్వం అందించే సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## యం.వి రెడ్డి కంటి ఆసుపత్రిలో విజన్ స్క్రినింగ్ చాట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నరసరావుపేట, నవంబరు7 ప్రభాతవార్త : పట్టణంలోని యంవి రెడ్డి కంటి ఆసుపత్రిలో శుక్రవారం విజన్ స్క్రినింగ్‌చాట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఆసుపత్రి ఎండీ డాక్టర్ ముద్దంవివేకానందరెడ్డి, డాక్టర్ ఎం సృజనాలు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే



మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వైద్యులను అభినందించారు. ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి పల్నాడులో మంచి పేరు తెచ్చుకున్నారని వైద్యులను వారికి మంచి భవిష్యత్ ఉంటుదన్నారు. డా.వివేకానందరెడ్డి మాట్లాడుతూ పల్నాడులో మంచి కార్యక్రమానికి శ్రీకారం చూట్టమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, ఆర్ఎంపి క్లినిక్స్ వంటి పబ్లిక్ ప్రాంతాలలో విజన్ స్క్రినింగ్ చాట్‌లు ఏర్పాటు చేయటం వలన ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తమ వంతుగా కంటి వ్యాధులకు సంబంధించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయటంతో పాటు ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆరోగ్యంపై వైద్య సలహాలు, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. తమ విజన్ చాట్‌ను వినియోగించుకోవాలని డాక్టర్ వివేకానందరెడ్డి విజ్ఞప్తి చేసారు.

## భారతీయుల ఐక్యతా గీతం వందేమాతరం ర్యాలీ

నరసరావుపేట, నవంబరు7 ప్రభాతవార్త : వంద కోట్ల భారతీయుల ఐక్యతా గీతం వందేమాతరమని జిల్లా కలెక్టర్‌కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబులు అన్నారు. శుక్రవారం వందేమాతరం రచించి 150సంవత్సరాలు గడిచిన సందర్భంగా స్దానిక ఎస్ఎస్‌అండ్ఎన్ కళాశాల



నుండి 2వేల మంది విద్యార్ధులతో భారీ ర్యాలీ నినిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తాలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్ధులనుద్దేశించి మాట్లాడారు. వందేమాతరం దేశ ప్రార్దన గీతమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం వేలాది మంది ప్రాణత్యాగాలు చేసారని గుర్తు చేసారు. వీరుల త్యాగం గీతంలో ఇమిడి ఉంటుందన్నారు. జాతీయ జెండాతో ర్యాలీలో వేలాది మంది విద్యార్ధులు, ప్రముఖులు పాల్గొనటం తమకు సంతోషంగా ఉందన్నారు. జాతీయ క్రీడా వేదికలపైన ఈ గీతం అందరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్దలు, పబ్లిక్ ప్రాంతాలలో ఈ కార్యక్రమం దేశభక్తిని ప్రతి ఒక్కరిలో నింపుతూ నిర్వహిస్తున్నారని తెలిపారు. కుల, మతం, ప్రాంతం ఎక్కడ ఎటువంటి భేదాలు లేని ఈ కార్యక్రమం దేశ ఐక్యతాకు అద్దం పడుతుందని కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డా,అరవిందబాబులు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, డిఆర్ఓ మురళి, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ రాతి నిర్మాణానికి భారీ విరాళం

నరసరావుపేట, నవంబరు7 ప్రభాతవార్త : పట్టణంలోని కోట బజార్, పులుపుల వారి వీధిలో వేంచేసియున్న వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ రాతి నిర్మాణానికి భారీ విరాళం భక్తులు శుక్రవారం అందించారు. వివరాలను ఆలయ కమిటి సభ్యులు వనమా సాంబ, వనమా కృష్ణ, కోవూరు శ్రీనుబాబు, జి మురళి, ఎంసత్యనారాయణ, ఆర్ వెంకటేశ్వరరావులు



తెలిపారు. ఎం హనుమంతురావు-ఇందిరలతో పాటు వారి కుమారుడు విఆర్ నరసింహరావు జ్ఞాపకార్ధం కుమార్తె వాసంతి రూ.3,00,001లను ఆలయ నిర్మాణానికి అందించారు. కొంపల్లి హరీష్ కిరణ్-హేమలక్ష్మి రూ.25,116లు, గుంటూరు అప్పారావు-రాజ్యలక్ష్మి దంపతులు రూ.25,116లను దేవస్దాన కమిటికి అందించారు. వారికి స్వామి వారి దర్శనంతో పాటు తీర్ధప్రసాదాలను అందించారు.

## పట్టణంలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

నరసరావుపేట టౌన్, నవంబరు7 ప్రభాతవార్త : పట్టణంలో శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. స్దానిక ప్రభుత్వాసుపత్రి నుండి జరిగిన ర్యాలీని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్



డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్దానిక డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం అధికారుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషమని తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే దానిని నయం చేయవచ్చన్నారు. ప్రస్తుతం క్యాన్సర్‌ను జయించేందుకు అనేక రకాల వైద్య పరీక్షలు, మందులు, చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి ఒక్కరూ స్క్రినింగ్ టెస్టులు చేయించుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పద్మావతి, నోడల్ ఆఫీసర్ డా.హనుమకుమార్, డా.రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యలపై గ్రీవెన్స్



నరసరావుపేట, నవంబరు7 ప్రభాతవార్త : స్దానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు గ్రీవెన్స్‌ను నిర్వహించారు. నియోజకవర్గంలోని వార్డులు, గ్రామాల నుండి వచ్చిన వారి నుండిఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 18నెలలుగా కార్యాలయంలో ప్రజల వైపుగా వస్తున్న సమస్యలను పరిష్కారించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఖచ్చితంగా తమ సమస్యలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో సామాన్యులు తమ వద్దకు వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఇంటి స్దలాలు, త్రాగునీరు, విద్యుత్, పెన్షన్‌లు, రైతుల గిట్టుబాటు ధరలు తదితర అంశాలపై అత్యధికంగా ఆర్జీలు రావాటం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలకు సాధ్యమైనంత వరకు సంబంధిత అధికారులతో మాట్లాడి ఆర్జీదారులకు పరిష్కారం చూపుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

**రెండు కాళ్లు కోల్పోయిన వ్యక్తికి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆర్ధిక సహాయం...**

స్దానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం రెండు కాళ్లు కోల్పోయిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా రూ.20వేల ఆర్ధిక సహాయం చేసారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నగదును ప్రమాదంలో కాళ్లు కోల్సోయిన బాధితునికి అందించారు. పెద్ద మనుస్సుతో కష్టంలో ఉన్న వ్యక్తికి సహాయం చేసిన సుబ్బరాయ గుప్తాను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు

క్రోసూరు( నవంబర్ 7 ప్రభాతవార్త ) : జాతీయ గీతమైన "వందేమాతరం" గీతానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భముగా ప్రభుత్వం ఆదేశాల మేరకు క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో వందేమాతరం గీతం ఆలపించబడింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు,



ఎంపీడీవో గారు, మరియు డిప్యూటీ ఎంపీడీవో గారు పాల్గొని ప్రసంగించారు. వారు తమ ప్రసంగంలో బంకిమ్‌చంద్ర చటర్జీ గారు రచించిన "ఆనందమఠం" నవలలో ఈ గేయం చోటు చేసుకుందని, ఈ గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిన దేశభక్తి గీతంగా విశేషమైన స్థానం సంపాదించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, తివిలీలు, ఉపాధి హామీ సిబ్బంది, మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమానికి ధైర్యాన్నిచ్చిన ధ్వని తరంగం వందేమాతరం

విజయపురిసౌత్, నవంబరు 7 ప్రభాతవార్త: స్వాతంత్ర్య పోరాటంలో సూర్ఫిదాయికంగా నిలిచినన గీతం వందేమాతరం. బంకించంద్ర ఛటర్జీ స్వరపరచిన ఈ గీతానికి 150 వసంతాలైన సందర్భంగా స్థానిక ఏపీఆర్‌డీసీలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఐక్యంగా వందేమాతర గీతాన్ని





ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ నయీంభాను మాట్లాడుతూ వందేమాతర గేయం కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య పోరాటంలో ఒక రణని నాదంలా పనిచేసిందన్నారు. సమరయోధులకు మనోబలాన్ని, దేశ ప్రజలకు ఉద్యమస్ఫూర్తిని అందించిందని గుర్తు చేశారు. అనంతరం సీఆర్పీఎఫ్ ఇన్స్‌స్పెక్టర్ జయచంద్రనాయుడు మాట్లాడుతూ ఈ గేయం దేశానికి స్ఫూర్తినిచ్చిందని, స్వాతంత్ర్య సంగ్రామంలో యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గేయం స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, సిబ్బంది, సీఆర్పీఎఫ్ జవాన్లు జాతీయ పతాకాలతో వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే బాషు, అసిస్టెంట్ ప్రిన్సిపల్ కెప్టెన్ విజయ్‌కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థులు, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గిరీష్‌చంద్ భట్, ఎస్సై కిమెస్సింగ్, ఎస్సై బసవరాజు, ఎఫ్234 సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కిశోరి వికాసం... బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

విజయపురిసౌత్, నవంబరు 7 ప్రభాతవార్త: బాలికలకు విద్య, నైపుణ్యాలు, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వాన్ని పెంపొందించడం, ప్రతిభను గుర్తించి, ఉత్తమ కెరీర్‌గా మార్చుకోవడానికి ప్రోత్సహించడం, బాల్య వివాహాలు నియంత్రించడం




వంటివి కిశోర వికాసం కార్యక్రమం ద్వారా బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక చింతలతండా సచివాలయంలో నాలుగు సెంటర్ల అంగన్‌వాడీ టీచర్ల అధ్యక్షతన కిశోర వికాసం శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మహాలక్ష్మి, అఖిల మాట్లాడుతూ 11 నుంచి 18 ఏళ్ల బాలికలు చదువుపై దృష్టిపెట్టేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. 18 ఏళ్లు నిండకుండా పెళ్లి చేసుకోకూడదని చెప్పారు. 18 ఏళ్లలోపు వివాహాలు చేస్తే పోలీసు స్టేషన్లో గానీ, ఐసీడీఎస్ అధికారులకు గానీ సమాచారం అందించాలని సూచించారు. ప్రతి బాలిక తన పూర్తిసామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధికి చేయూతనివ్వనున్నట్లు తెలిపారు. బాలికలను చదువుకునేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, యోగా, శారీరక వ్యాయామన్ని ప్రోత్సహించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డీసీపీఓ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## షాపింగ్‌మాల్‌లో అగ్ని ప్రమాదం

### -రూ.15నుండి 20లక్షల ఆస్ది నష్టం

నరసరావుపేట క్రైం, నవంబరు7 ప్రభాతవార్త : పట్టణంలోని కోట సెంటర్‌లో ఉన్న స్వాతి షాపింగ్‌మాల్‌లో శుక్రవారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. రెండవ ఫ్లోర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగటంతో మంటలుఅన్నీ ఫ్లోర్లకు వ్యాపించాయి. భారీగా పొగ కమ్ముకు రావటంతో ఫైర్



సిబ్బందికి మంటలు అదుపు చేయటం సాధ్యం కాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో 50మందికి పైగా మాల్ సిబ్బందితో పాటు కొందరు కస్టమర్స్ లోపల ఉన్నారు. పొగాతో ఒకరు స్పృహను కోల్పోయారు. మరి కొందరు వెంటనే తేరుకుని బైటకు పరుగులు పెట్టారు. ఎటువంటి ఎగ్జిట్ మార్గాలు షాపింగ్ మాల్‌లో లేక పోవటంతో మంటలు, పొగను తేలికగా ఆగ్నిమాపక సిబ్బంది అదుపులోకి తీసుకుని రాలేక పోయారు. ఉదయం నుండి నరసరావుపేట, చిలకలూరిపేట స్టేషన్‌ల సిబ్బంది సాయంత్రం వరకు తీవ్రంగా శ్రమించారు. షాపింగ్ మాల్ ప్రక్కన ఉన్న బిల్డింగ్ నుండి జెసిబితో గోడను పగుల కొట్టి లోపలకు వెళ్లే పరిస్దితి కనిపించింది. ప్రమాదం జరిగిన తీరు పైన, షాపింగ్ మాల్ నిర్మాణ అనుమతులకు సంబంధించి అన్నీ ప్రభుత్వాశాఖలపై తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసమైన ఆగ్నిమాపక నిబంధనలు బిల్డింగ్‌లో నామ మాత్రనికి సైతం కనిపించలేదు. ఏ విధంగా అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అనుమతులు ఎలా లభించాయి అనేవిషయాలపై తీవ్రమైన అసంతృప్తి కనిపించింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణపాయం లేక పోవటంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం మీద రూ.15నుండి 20లక్షల ఆస్ది నష్టం వాటిల్లిందని షాపింగ్ మాల్ సిబ్బంది తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుతో పాటు వివిధ శాఖల అధికారులు సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## భావనరుషి నగర్ ప్రజల సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు

సత్తెనపల్లి టౌన్, నవంబర్ 7ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణంలోని31వవార్డు, శుక్రవారం క్రోసూరు రోడ్డు సమీపంలోని భావన రుషి నగర్ రెండవ లైన్ లోని మట్టి రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. రోడ్డు అంతటా పెద్ద గుంతలు ఏర్పడటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. ఈ ప్రాంతం చిన్న కాలనీ కావడంతో రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయని, దీనిపై అధికారులు దృష్టి సారించడం లేదని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంతలమయమైన ఈ రోడ్డు కారణంగా పాఠశాలకు వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. ఆటోలు సైతం ఇక్కడ తిరగడానికి నిరాకరించడంతో వారి కష్టాలు రెట్టింపు అయ్యాయి.

స్థానికుల స్వచ్ఛంద కృషి:అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో, కాలనీ వాసులు వినూత్నంగా స్పందించారు. సమస్యను స్వయంగా పరిష్కరించుకోవడానికి ప్రతి ఇంటి నుంచి కొంత అమౌంట్ జమచేసి, స్వంత ఖర్చులతో డస్ట్ (మట్టి/కలిపిన కంకర) తోలించుకుని రోడ్డును తాత్కాలికంగా సరిచేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి మరియు సత్తెనపల్లి శాసనసభ్యులు అయిన కన్నా లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్తామని స్థానికులు తెలిపారు.

## ఆరోగ్యకరమైన జీవన శైలితో క్యాన్సర్ ను నివారించవచ్చు

క్రోసూరు(నవంబర్ 7 ప్రభాతవార్త ): ఆరోగ్యకరమైన జీవన శైలితో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని వైద్యాధికారులు మహమ్మద్ షాద్, జాఫ్రీన్, సిరి చందనలు అన్నారు శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా కోసూరు మండలం క్రోసూరులో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన, ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ పండ్లు



కూరగాయలు చిరుధాన్యాలు ఆరోగ్యకరమైన సంపూర్ణమైన పోషక ఆహారం తీసుకోవడం ప్రతిరోజు వ్యాయామం చేయడం వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం ద్వారా మరియు ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ నుండి రక్షించుకోవచ్చు అన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అమరావతి బస్టాండ్ మీదుగా మెయిన్ బజార్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ ర్యాలీలో సమయానికి స్క్రీనింగ్ చేయించండి ఆరోగ్యంగా జీవించండి, క్యాన్సర్ కు భయపడకండి అవగాహనతో ముందుకు సాగండి, క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అని వైద్య సిబ్బంది నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శివుడు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసి బాలల హక్కులను కాపాడాలి

క్రోసూరు( నవంబర్ 7ప్రభాతవార్త ): క్రోసూరు మండల పరిషత్ ఆఫీసులో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో బాలల హక్కులు మరియు పిల్లలు యువతపై జరుగుతున్న హింసపై జిఓ, ఎన్జీవో ప్రతినిధులతో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత క్రోసూర్ మండల ఇంచార్జ్ తండు లక్ష్మణ్ వహించారు. ముఖ్యఅతిథిగా క్రోసూర్ మండల పరిషత్ అధికారి రవికుమార్ విచ్చేసి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రభుత్వం ,స్వచ్ఛంద సంస్థలతో పాటు తల్లిదండ్రులకు కూడా పిల్లలపై బాధ్యత ఉండాలన్నారు. రిసోర్స్ పర్సన్ గా బచ్పన్ బచావో ఆందోళన స్టేట్ కోఆర్డినేటర్ తిరుపతి రావు ,ఎంపీపీ కోటయ్య డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస్ నుండి డిపిఓ ప్రశాంత్ ఆరోగ్య విస్తరణ అధికారి శాంసన్ , డియానా పాల్గొన్నారు.

8-11Pg5 9_8-11Pg5.qxd 07/Nov/25 10:27 PM Page 1





# మీరు ప్రశాంతంగా రిటైర్ కాలేరు

**- బీహార్ ఎన్నికల సభలో సిఇసిపై ప్రియాంక గాంధీ హెచ్చరికలు**

**పాట్నా, నవంబరు 7:** ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ నేరుగా కేంద్ర ఎన్నికల సంఘంను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. సిఇసి జ్ఞానేష్ కుమార్ పేరు ప్రస్తావిస్తూ, మీరు ప్రశాంతంగా పదవీ విరమణ చేయలేరంటూ హెచ్చరికలు చేశారు. రీగాలో శుక్రవారం ఎన్నికల సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... "జ్ఞానేశ్ కుమార్.. మీరు ప్రశాంతంగా రిటైర్ అవుతారని అనుకుంటున్నారేమో.. అది జరగదు. జ్ఞానేశ్ కుమార్ పేరును మరిచిపోవద్దని ప్రజలకు చెప్పదలచుకున్నా"ను అని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు ఇసిలు ఎస్‌ఎస్ సంధు, వివేక్ జోషి పేర్లను కూడా గుర్తుపెట్టుకోవాలని ప్రియాంకగాంధీ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా "చోర్ చోర్" అంటూ ప్రియాంక మద్దతుదారులు నినాదాలు చేయడం కనిపించింది. హర్యానా ఎన్నికల్లో ఓట్ల అవకతవకలకు పాల్పడ్డారని, ప్రజలు తమకు జరిగిన మోసాన్ని మరిచిపోరని ప్రియాంక అన్నారు. ఇందులో ప్రమేయమున్న జ్ఞానేశ్ కుమార్, ఎస్‌ఎస్ సంధు, వివేక్ జోషిలు ప్రశాంతంగా రిటైర్ అవుతామని అనుకుంటే పొరపడినట్టేనని పేర్కొన్నారు. కాగా, ప్రియాంక గాంధీ వ్యాఖ్యలపై రాజకీయ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియ జరుగుతుండగా ఎన్నికల అధికారులను బెదిరించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. రాజకీయ ప్రసంగాల పరిధి ఏమేరకు ఉండవచ్చనే దానిపై రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది.

# అహ్మదాబాద్ ప్రమాదంలో పైలట్ ఇన్ కమాండ్‌ను నిందించలేం

**పిటిషన్ విచారణలో సుప్రీం సంచలన వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, నవంబరు 7:** అహ్మదాబాద్‌లో 260 మంది ప్రాణాలను బలిగొన్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనలో పైలట్‌ఇన్‌కమాండ్‌ను నిందించలేమని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనకు సంబంధించి పైలట్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)లకు నోటీసులు జారీ చేసింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి పైలట్‌ఇన్‌కమాండ్‌గా పనిచేసిన సుమీత్ సబర్వాల్ ఈ ప్రమాదంలో మరణించారు. ఆయన తండ్రి పుష్కరాజ్ సబర్వాల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్‌ఐపీ) ఈ ఘటనపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ఈ ఏడాది జులైలో విడుదల చేసిన ప్రాథమిక నివేదికను వారు తమ పిటిషన్‌లో సవాల్ చేశారు. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయిందని ఏఏఐబీ తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. రెండు ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఒకదాని తర్వాత ఒకటి వేగంగా "కటాఫ్" పొజిషన్‌లోకి వెళ్లాయని తెలిపింది. సుమారు 10 సెకన్ల తర్వాత స్విచ్‌లను తిరిగి ఆన్ చేసినప్పటికీ, అప్పటికే ఇంజిన్లు ఆగిపోయి (ఫ్లేమ్డ్ అవుట్) విమానం కుప్పకూలిందని నివేదికలో వివరించింది. ఈ నివేదికతో విభేదిస్తూ పైలట్ తండ్రి, పైలట్ల సంఘం దాఖలు చేసిన పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, పైలట్‌ను నిందించలేమని వ్యాఖ్యానిస్తూ కేంద్రం, డీజీసీఏల నుంచి వివరణ కోరింది. ఈ కేసులో తదుపరి విచారణ జరగనుంది.

**సుఖోయ్ తయారీ పరిజ్ఞానం మొత్తం బదలీకి రష్యా సుముఖం**

# ఇక భారత్‌లోని హిందూస్థాన్ ఏరోనాటిక్స్‌లోనే జెట్‌ల తయారీ



**మాస్కో, నవంబరు 7:** భారత రక్షణ రంగం మరో కీలక మైలురాయిని చేరుకోబోతోంది. రష్యాకు చెందిన అత్యాధునిక ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ ఎస్‌యు57 (సుఖోయ్57)ను భారీ ఎత్తున ఉత్పత్తి చేసే సామర్థ్యం హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు ఉందని రష్యా టెక్నికల్ బృందం నిర్ధారించింది. కేవలం ఉత్పత్తికి అనుమతి ఇవ్వడమే కాకుండా, సోర్స్ కోడ్‌లు సహా పూర్తి టెక్నాలజీని బదిలీ చేయడానికి కూడా రష్యా ముందుకొచ్చింది. ఈ ఒప్పందం ఖరారైతే, ప్రపంచంలోని అత్యంత శక్తిమంతమైన యుద్ధ విమానాల్లో ఒకటైన ఎస్‌యు57 ఇకపై భారత్‌లోనే తయారు కానుంది. సుఖోయ్ డిజైన్ బ్యూరో, ఇతర రక్షణ సంస్థలతో కూడిన రష్యా బృందం సెప్టెంబర్ నెలలో హెచ్ఏఎల్ సౌకర్యాలను సందర్శించింది. ఎస్‌యూ57ఈ యుద్ధ విమానాల దేశీయ ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాల్లో దాదాపు 50 శాతం ఇప్పటికే హెచ్ఏఎల్ వద్ద ఉన్నాయని ఈ బృందం తన నివేదికలో స్పష్టం చేసింది. హెచ్ఏఎల్ సుమారు 505 స్టెల్త్ జెట్లను తయారుచేయగలదని నివేదికలో పేర్కొన్నది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఢిల్లీ పర్యటనకు కొద్ది రోజుల ముందు ఈ నివేదికను సమర్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్ పర్యటనలోనే ఈ కీలక ఒప్పందంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని భావిస్తున్నారు. గతంలో సుఖోయ్‌ఎస్‌యు30 ఫైటర్ జెట్లను భారత్‌లో విజయవంతంగా ఉత్పత్తి చేసిన అనుభవం హెచ్ఏఎల్‌కు ఉంది. 2000 సంవత్సరంలో కుదిరిన ఒప్పందం మేరకు ఈ జెట్లను హెచ్ఏఎల్ తయారు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రష్యా బృందం బెంగళూరు, నాసిక్, కోరాపుట్‌లోని హెచ్ఏఎల్ యూనిట్లను సందర్శించి, ఇక్కడి తయారీ సామర్థ్యాలను, సాంకేతిక సంసిద్ధతను అంచనా వేసింది. రష్యా నివేదిక నేపథ్యంలో, పెట్టుబడులు పెట్టాల్సిన కీలక రంగాలను గుర్తిస్తూ హెచ్ఏఎల్ కూడా ఒక అంతర్గత నివేదికను సిద్ధం చేస్తోంది. అత్యాధునిక కాంపోజిట్ మెటీరియల్స్, రాడార్‌ను తప్పించుకునే కోటింగ్స్, డిజిటల్ డిజైన్, నెక్స్ట్ జనరేషన్ ఇంజిన్ టెస్ట్ బెడ్స్ వంటి వాటిపై దృష్టి సారించనుంది. ఎస్‌యు57ని జెట్ల సంయుక్త ఉత్పత్తి భారత వైమానిక దళాన్ని గణనీయంగా బలోపేతం చేస్తుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తగ్గుతున్న ఫైటర్ జెట్ల స్క్వాడ్రన్ల సమస్యను అధిగమించడంతో పాటు, ప్రపంచ ఏరోస్పేస్ రంగంలో భారత్ స్థాయిని ఇది మరింత పెంచుతుంది. దేశీయంగా అభివృద్ధి చేస్తున్న ఐదో తరం ఫైటర్ జెట్ ప్రోగ్రామ్‌కు కూడా ఈ ప్రాజెక్ట్ అదనపు బలాన్ని ఇస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

# బీహార్‌లో ఎన్డీయె గెలుపు ఖాయం

**- మా ట్రాక్ రికార్డును నమ్మే రికార్డు స్థాయి పోలింగ్, - ఆర్‌జెడి, కాంగ్రెస్ పాలనలో రెడ్ టెర్రర్, - ఎన్‌డిఎ వచ్చాకే నక్సల్ హింసాకాండకు విముక్తి, - ఔరంగాబాద్ ఎన్నికల సభలో ప్రధాని మోడీ**



**పాట్నా, నవంబర్ 7:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్‌లో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావిస్తూ, ఓటు హక్కును వినియోగించుకున్న ప్రతి ఓటరుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలోని ఎన్‌డిఏ డబుల్ ఇంజినీర్డ్ ప్రభుత్వంపై ప్రజలలో పెరుగుతున్న విశ్వాసం, నమ్మకానికి నిదర్శనమన్నారు. అలాగే తనకు, ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఉన్న ట్రాక్ రికార్డు, తమ పట్ల ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఏ) అఖండ విజయం సాధిస్తుందని మోడీ ధీమా వ్యక్తం చేశారు. ఔరంగాబాద్‌లో శుక్రవారం ఎన్నికల సభలో ప్రధాని మాట్లాడుతూ... "బీహార్ ప్రజలు అన్ని రికార్డులను బద్దలు కొట్టారు. స్వాతంత్రనయం తర్వాత రాష్ట్రంలో ఇది అతిపెద్ద పోలింగ్ శాతం. మొదటి దశలో దాదాపు 65శాతం ఓటింగ్ జరిగింది. బీహార్ యువత, రైతులు, మహిళలు బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏను ఆశీర్వదిచడానికి వస్తున్నారని ఇది చూపిస్తుంది" అని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఓటర్లు తరలి వచ్చినందుకు భారత ఎన్నికల కమిషన్‌ను ప్రశంసించారు. ఆర్‌జెడి- కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతంలో జరిగిన రెడ్ టెర్రర్ భయానకతను గుర్తు చేస్తూ, ఔరంగాబాద్ చాలాకాలంగా నక్సల్ హింసాకాండ ఎదురొనకందని, నితీశ్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం హయాంలోనే హింసాకాండ నుండి విముక్తి పొందిందని ప్రధాని మోడీ అన్నారు. "మోడీ- నితీశ్ ట్రాక్ రికార్డు ప్రజల ముందుంది. తాము ఏదైతే చెప్పానో అదే చేశా. రామాలయం నిర్మిస్తామన్నాం. అది జరిగిందా లేదా? 370వ అధికరణ కుప్పకూలుతుందని చెప్పాం. అది సాకార మైందా లేదా?" అని మోడీ ప్రశ్నించారు. నితీష్ కుమార్ సీఎంగా ఉన్న మొదటి తొమ్మిదేళ్ల కేంద్రం లోని కాంగ్రెస్- ఆర్‌జెడి ప్రభు త్వం ఆయనను పనిచేయనీయలేదని, 2014లో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత బీహార్ అభివృద్ధి కోసం మూడు రెట్లు అధికంగా నిధులు కేటాయించా మని వివరించారు. మహాకూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్‌జెడి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సైతం విశ్వసించడం లేదని అన్నారు. కాంగ్రెస్ బిహార్ అధ్యక్షుడిని ఆర్‌జెడి అవమానించిందని చెప్పారు. గత 35-40 ఏళ్లుగా ఎప్పుడూ గెలవని సీట్లను మాత్రమే కాంగ్రెస్‌కు ఆర్‌జెడి ఇచ్చిందన్నారు. పలుచోట్లు రెండు పార్టీలు ఒకరిపై మరొకరు పోటీ చేస్తున్నాయని, సొంత సహచరులను నమ్మని వారు ఎవరికైనా ఎలా మేలు చేస్తారని ప్రధాని ప్రశ్నించారు. ఎన్‌డిఏ మేనిఫెస్టోను ప్రజలు విశ్వ సించారని, రాష్ట్రంలో లక్షలాది రిక్రూట్‌మెంట్లు తాము జరపడమే ఇందుకు కారణమని చెప్పారు. ఆర్‌జెడి, కాంగ్రెస్ ట్రాక్ రికార్డు ఏమిటో ప్రజలకు బాగా తెలుసునని, భూములకు ఉద్యోగాలిచ్చారన్నారు.

## టిఎంసి ఎంపికి తప్పని సైబర్ మోసం

**బ్యాంక్ ఖాతానుంచి రూ.50 లక్షలు స్వాహా**

**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సొమ్ము కాజేసేందుకు నేరగాళ్లు కొత్త కొత్త దారులను వెతుక్కుంటున్నారు. సామాన్యులతోపాటూ సెలబ్రిటీలు కూడ వీరి ఉచ్చులో పడి రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా ఓ ఎంపీ సైబర్ మోసానికి బలయ్యారు. ఆయన బ్యాంక్ అకౌంట్ నుంచి నేరగాళ్లు ఏకంగా రూ.50లక్షలు వరకూ కాజేశారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, నాలుగుసార్లు లోక్‌సభ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సైబర్ మోసానికి బలయ్యారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎంపీ ఖాతాను సైబర్ నేరగాళ్లు నకిలీ పత్రాలను ఉపయోగించి యాక్సెస్ చేశారు. నకిలీ పాన్, ఆధార్ కార్డులను ఉపయోగించి మోసానికి పాల్పడ్డారు. అకౌంట్ నుంచి ఏకంగా రూ.56లక్షలు కాజేశారు. ఈ సొమ్మును వివిధ ఖాతాలకు తరలించడం, ఏటీఎమ్ ద్వారా విత్‌డ్రా చేయడంతోపాటూ ఆభరణాల కొనుగోళ్లకు ఉపయోగించినట్లు తేలింది.




# భారత్‌నుంచి వచ్చిన ఫోన్‌కాలే ప్రాణాలు కాపాడింది!: షేక్ హసీనా

**ఢాకా, నవంబర్ 7:** బంగ్లాదేశ్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన అల్లర్లలో ముష్కరుల దాడి నుంచి కేవలం 20 నిమిషాల వ్యవధిలో ఆమె తప్పించుకుని సురక్షితంగా భారత్‌కు చేరుకున్నారు. ఆమె అక్కడి నుంచి తప్పించుకోవడానికి భారత్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ కారణమని తెలుస్తోంది. ఆమె ప్రాణాలను కాపాడింది భారత్ నుంచి వచ్చిన ఫోన్ కాలేనని తెలియజేస్తూ ఒక పుస్తకం త్వరలో విడుదల కానుంది. ది స్టోరీ ఆఫ్ ఆన్ అన్‌ఫినిష్డ్ రెవెల్యూషన్ అనే పేరుతో రానున్న ఈ పుస్తకంలో పలు ఆసక్తికర విషయాలను పొందుపరిచారు. గత ఏడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఘర్షణలు హింసాత్మకంగా మారాయి. ఆ నిరసనల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు తీవ్ర హింసాత్మకంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, దేశం విడిచి భారత్‌కు వచ్చారు. ఆమె అధికారిక భవనం గణభవన్ నుండి బయటకు వచ్చిన సరిగ్గా 20 నిమిషాలకు నిరసనకారులు అక్కడకు చొచ్చుకువచ్చారు. వారు రావడానికి ముందే ఆమె సురక్షితంగా బయటపడ్డారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నప్పటికీ, తాను బంగ్లాదేశ్‌ను విడిచి వెళ్లబోనని షేక్ హసీనా కరాఖండీగా చెప్పినట్లు ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఆమెను బంగ్లాదేశ్ విడిచి వెళ్లేందుకు ఒప్పించాలని సోదరి రెహానా, అమెరికాలో ఉంటున్న ఆమె కుమారుడు వాజీద్‌కు బంగ్లా ఆర్మీ చీఫ్, ఎయిర్ ఫోర్స్, నేవీ చీఫ్‌లు సూచించినట్లు సమాచారం. నిరసనకారులు గణభవన్ వైపుకు దూసుకొస్తున్న సమయంలో హసినా ప్రయాణించే విమానానికి తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది ఆ పుస్తకంలో పేర్కొన్న వివరాల ప్రకారం, 2024 ఆగస్టు 4న మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు భారత్ నుంచి ఫోన్ కాల్ వచ్చిందని, ఆ ఫోన్ చేసింది హసీనాతో బాగా పరిచయమున్న ఒక ఉన్నతాధికారి అని తెలుస్తోంది. ఆ సంభాషణ చాలా క్లుప్తంగా ముగిసింది. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, వెంటనే గణభవన్‌ను వీడకపోతే ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఆ అధికారి హసీనాను అప్రమత్తం చేశారని, భవిష్యత్తులో పోరాటం చేయడానికి ప్రాణాలతో ఉండటం ముఖ్యమని సూచించారని ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఆ మాటలకు షాక్ తిన్న హసీనా, బంగ్లాదేశ్‌ను వీడాలని నిర్ణయం తీసుకోవడానికి ఆ తర్వాత కూడా అరగంట సమయం తీసుకున్నారని ఆ పుస్తకంలో పేర్కొన్నారు. ఆ సందేశాన్ని పూర్తిగా విశ్వసించిన ఆమె, దేశం విడిచి వెళ్ళే ముందు తన ప్రసంగాన్ని రికార్డు చేయాలని భావించారని వెల్లడించారు. అయితే, ముష్కరులు ఏ క్షణమైనా లోపలకి చొచ్చుకు వచ్చే అవకాశం ఉండటంతో సైన్యాధికారులు ప్రసంగం రికార్డు చేయడానికి అంగీకరించలేదు. అనంతరం సోదరి రెహానా హసీనాను బలవంతంగా కారులో కూర్చోబెట్టారు. మధ్యాహ్నం 2.33 గంటల సమయంలో చాపర్ బంగ్లాదేశ్‌లో టేకాఫ్ అయి అరగంటలో భారత్‌లో దిగిందని, అప్పటి నుంచి ఢిల్లీలో ఆమెకు భారత ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని ఆ పుస్తకం పేర్కొంది. ఆ రోజు భారత్ నుంచి ఫోన్ కాల్ రాకపోతే తన తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్‌లాగే హసీనా కూడా హత్యకు గురయ్యేవారని ఆ పుస్తకంలో ఆందోళన వ్యక్తం చేశారు.

# వెనిజులాపై కమ్ముకుంటున్న అమెరికా యుద్ధమేఘాలు!

**కారకాస్, నవంబరు 7:** అమెరికా, వెనిజులా మధ్య ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. నిన్న రెండు అమెరికా ఎఫ్52 బాంబర్లు కరేబియన్ సముద్రంలో వెనిజులా తీరం వెంబడి ప్రయాణించాయి. అమెరికా సైనిక విమానాలు ఈ ప్రాంతంలో శక్తి ప్రదర్శన చేయడం ఇది నాలుగోసారి కాగాఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న వైరాన్ని మరింత పెంచింది. విమాన కదలికలను ట్రాక్ చేసే వెబ్‌సైట్ ఫ్లైట్ రాడార్ 24 డేటా ప్రకారం, ఈ రెండు బాంబర్లు వెనిజులా తీరానికి సమాంతరంగా ప్రయాణించాయి. ఆ తర్వాత రాజధాని కరాకస్‌కు ఈశాన్య దిశలో కాసేపు చక్కర్లు కొట్టి, తిరిగి తీరం వెంబడి ప్రయాణిస్తూ ఉత్తర దిశగా సముద్రంలోకి వెళ్లిపోయాయి. అక్టోబర్ మధ్య నుంచి అమెరికా సైనిక విమానాలు వెనిజులా సమీపంలో ప్రయాణించడం ఇది నాలుగోసారి. గతంలో ఒకసారి ఎఫ్52, రెండుసార్లు బి1బిబాంబర్లు ఇలాంటి విన్యాసాలు చేశాయి. ఈ ప్రాంతంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు సైనిక చర్యలు చేపడుతున్నామని వాషింగ్టన్ చెబుతోంది. ఇందులో భాగంగానే యూఎస్‌ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ యుద్ధనౌక బృందాన్ని లాటిన్ అమెరికాకు పంపింది. ప్యూర్టోరికోలో ఎఫ్35 స్టెల్త్ యుద్ధ విమానాలను, కరేబియన్ సముద్రంలో ఆరు నౌకాదళ నౌకలను మోహరించింది. సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు డ్రగ్స్ రవాణా చేస్తున్నాయనే ఆరోపణలతో 17 నౌకలపై దాడులు చేశామని, ఈ దాడుల్లో 67 మంది మరణించారని అమెరికా పేర్కొంది. అయితే, లక్ష్యంగా చేసుకున్న నౌకలు మాదకద్రవ్యాల రవాణాకు ఉపయోగించబడ్డాయని గానీ, అవి దేశానికి ముప్పుగా పరిణమించాయని గానీ అమెరికా ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలను విడుదల చేయలేదు. ఈ సైనిక కదలికలు, దాడులతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. డ్రగ్స్ నిరోధం అనేది కేవలం ఒక సాకు మాత్రమేనని, అధ్యక్షుడు నికోలస్ మాదూరో ప్రభుత్వాన్ని కూలదోయడానికే వాషింగ్టన్ కుట్ర పన్నుతోందని వెనిజులా తీవ్రంగా ఆరోపిస్తోంది.

# నాన్సీపెలోసీ రిటైర్‌మెంట్‌ప్రకటించి అమెరికాకు ఎంతో మేలుచేసారు: ట్రంప్



**వాషింగ్టన్, నవంబరు 7:** చట్టసభలో స్పీకర్‌గా పనిచేసిన నాన్సీ పెలోసీ తాను ఇక రాజకీయాలనుంచి రిటైర్ అవుతానని ప్రకటించడంతో డొనాల్డ్‌ట్రంప్ ఛలోక్తులు వేస్తూ ఆమెచాలా చెడ్డనేత అని అవినీతిపరు రాలంటూ ఆమె పోవడం వల్ల అమెరికాకు ఎంతోమేలు జరిగిందని వ్యాఖ్యలుచేసారు. నాన్సీ పెలోసీ తాను ఇక రిటైర్ కావాలనుకుంటున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ట్రంప్ ఆమెపై ఉన్న వ్యతిరేకతను మొత్తం వెళ్లగక్కారు. దేశానికి చెడుజరిగే అంశాలపైనే నాన్సీ ఫోకస్‌పెట్టారని, ఆమె అవినీతి పరురాలని, ఎంతో చెడ్డపనులుచేసే మహిళ అని ఆమె రిటైర్‌కావడం అమెరికాకు ఎంతోమేలు జరిగిందని వ్యంగ్యోక్తులు విసిరారు. దేశప్రతిష్టను ఎంతో దెబ్బతీసారని, ఆమె రిటైర్ అవుతూ దేశానికి ఎంతో మేలుచేసారని వైట్‌హౌస్‌లో మీడియాతోమాట్లాడుతూ వ్యాఖ్యలుచేసారు. అమెరికా ప్రతినిధుల సభకు మళ్లీఎన్నికకావాలని కోరుకోవడంలేదని నాన్సి పెలోసీ ప్రకటించారు. శాన్‌ఫ్రాన్సిస్కోకు 40 ఏళ్లపాటు ప్రాతినిధ్యం వహించిన ఆమె గురువారం తాజాగా తన రిటైర్‌మెంట్ నిర్ణయాన్ని ప్రకటించారు. స్పీకర్ కార్యాలయంలో తన చివరి ఏడాది పూర్తి చేసానని ఆమెచెపుతూ తాను శాన్‌ఫ్రాన్సిస్కోను ఎంతోప్రేమించానని, చరిత్ర సృష్టించానని ఆమె పేర్కొన్నారు. ప్రగతిపథంలోనే నడిచామని ఆమె చెప్పారు.

## సంక్షిప్తంగా..

### శబరిమలకు 60 ప్రత్యేక రైళ్లు



**తిరువనంతపురం, నవంబర్ 7:** శబరిమల వెళ్లే భక్తులకు శుభవార్త. భక్తుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసింది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల మీదుగా శబరిమలకు మొత్తం 60 ప్రత్యేక రైళ్లు నడుపు తున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు నవంబర్, డిసెంబర్, జనవరిలోని పలు తేదీల్లో సర్వీసు లందించనున్నాయి. చర్లపల్లి, కొల్లం, చర్లపల్లి ప్రత్యేక రైళ్లు పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంట మీదుగా మొత్తం 20 సర్వీసులందించనున్నాయి. నర్సాపూర్ - కొల్లం - నర్సాపూర్ రైళ్లు విజయవాడ, గూడూరు, రేణిగుంట మీదుగా 20 సర్వీసులు అందించనున్నాయి. మచిలీపట్నం - కొల్లం - మచిలీపట్నం రైలు గూడూరు, రేణిగుంట మీదుగా 10 సర్వీసులు అందిస్తాయి. మచిలీపట్నం - కొల్లం - మచిలీపట్నం రైళ్లు గుంటూరు, నంద్యాల, కడప, రేణిగుంట మీదుగా 10 సర్వీసులందిస్తాయి.

### 15 యేళ్లనాటి హత్యకేసులో భర్త అరెస్టు!



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దాదాపు 15 ఏళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసు మిస్టరీని ఢిల్లీ పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. భార్యను హత్య చేసి, అది ఆత్మహత్యగా చిత్రీకరించి పరారైన భర్తను గుజరాత్‌లో అరెస్ట్ చేశారు. నిందితుడు నరోత్తమ్ ప్రసాద్‌ను ఢిల్లీకి తరలించి, తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. 2010 మే 31న ఢిల్లీలోని జహంగీర్‌పురి ప్రాంతంలోని ఒక ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకుని ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా, 25 ఏళ్ల మహిళ మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో నేలపై పడి ఉంది. సంఘటనా స్థలంలో ఒక సూసైడ్ నోట్ కూడా లభించింది. విచారణ ప్రారంభించిన పోలీసులకు మృతురాలి భర్త నరోత్తమ్ ప్రసాద్‌పై అనుమానం కలిగింది. అప్పటికే అతను పరారీలో ఉండటంతో అనుమానం బలపడింది. దీంతో పోలీసులు అతడిని నిందితుడిగా ప్రకటించి, అతడి ఆచూకీ తెలిపిన వారికి రూ.10,000 రివార్డు కూడా ప్రకటించారు.

### సైనిక్ స్కూల్‌లో ర్యాగింగ్




**గాంధీనగర్, నవంబర్ 7:** ఒక సైనిక్ స్కూల్‌లో జూనియర్లపై సీనియర్లు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. బలవంతంగా శిక్షించడంతో పాటు కర్రతో వారిని కొట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని బాలచాడి సైనిక స్కూల్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక సీనియర్ విద్యార్థి టవల్ ఉన్నాడు. జూనియర్ స్టూడెంట్స్‌ను అతడు వేధించాడు. పుష్ అప్‌లు తీయమని బలవంతం చేశాడు. ఆ పొజిషన్‌లో ఉన్నవారిని వరుసగా కర్రతో కొట్టాడు. దీంతో కొందరు జూనియర్లు బాధతో అల్లాడిపోయారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది.

### యువకుడిపై దాడి, నాలికతో కాళ్లు నాకించిన వైనం



**సూరత్, నవంబరు 7:** గుజరాత్‌లోని సూరత్ నగరంలో మానవత్వం సిగ్గుపడే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ యువకుడిని దారుణంగా కొట్టి, కత్తితో బెదిరించి, బలవంతంగా కాళ్లు నాకించారు. ఈ పైశాచిక చర్యను నిందితుడే స్వయంగా తన ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం గమనార్హం. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ కావడంతో ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సుధీర్ పాండే అనే యువకుడు ఉపాధి కోసం సూరత్‌కు వచ్చి అమ్రోలి ప్రాంతంలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. అక్కడే ఈ దాడి జరిగింది. దాడికి పాల్పడిన వ్యక్తిని బాధితుడు "భోలా భాయ్" అని పిలుస్తున్నట్లు వీడియోలో వినిపిస్తోంది. నిందితుడు కత్తి చూపించి సుధీర్‌ను బెదిరిస్తూ తీవ్రంగా కొట్టాడు. 'భోలా భాయ్, నన్ను క్షమించు. నేను ఇకపై ఎప్పుడూ సూరత్‌కు తిరిగి రాను' అని బాధితుడు వేడుకుంటున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# బంగారు, వెండి బల్లుల తాపడాలు మారలేదు : స్పందించిన కంచి ఆలయం



**చెన్నై, నవంబరు 7:** తమిళనాడులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు అందడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఆలయ మేనేజ్‌మెంట్ స్పందిస్తూ ఆరోపణలను తోసిపుచ్చింది. ఆ విగ్రహాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. 'ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాలు సీలింగ్‌కు అలాగే ఉన్నాయి. వాటిని తొలగించడం గానీ, తాపడాలను మార్చడం గానీ చేయలేదు. దీనిపై ఆలయాల ఉద్యమకారుడు తప్పుడు, నిరాధార ఆరోపణలు చేశారు. ఆయనపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం' అని ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి శుక్రవారం వెల్లడించారు. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటు చేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయ ఇఒ రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటలపాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు.

ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచారణకు రావాలని ఆయల ఇఒ, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది. 108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూలల ఉంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితే దోషనివారణ జరుగుతుందని నమ్మకం.

8-11pg6exHMNWJQE 10_8-11pg6exHMNWJQE.qxd 07/Nov/25 10:30 PM Page 1



### అమరావతిలో రూ.212 కోట్లతో

# గవర్నర్ బంగ్లా నిర్మాణం

### టెండర్లు పిలిచిన ఎపిసిఆర్‌డిఏ

రాజంపేట, నవంబరు 7 ప్రభాతవార్త: రాజధాని అమరావతిలో రాష్ట్ర గవర్నర్‌కు బంగ్లా, ఉద్యోగులు అతిథి గృహాలు, ఇతర పనులు చేపట్టేందుకు రూ.212.22 కోట్ల అంచనా వ్యయంతో పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏపి సిఆర్‌డిఏ టెండర్లను శుక్రవారం ఆహ్వానించింది. అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్ పరిధిలోనే గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్ నిర్మిస్తారు. అసెంబ్లీ దర్బార్ హాల్, రెండు అతిథి గృహాలు, సిబ్బందికి 68 క్వార్టర్స్ నిర్మిస్తారు. 144 మందికి అకామిడేషన్ కల్పించేలా బరాక్స్ నిర్మిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణం పనులు జరుగుతున్న ప్రాంతంలోనే గవర్నర్ రెసిడెన్సీ కాంప్లెక్స్ చేపడతారు. బిడ్‌లో పాల్గొనేందుకు ఈనెల 20 వరకు గడువు నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేసి గుత్తేదారును ఖరారు చేస్తారు.

### తహసీల్దార్లు, ఆర్డీవోలు, డీఆర్వోలకు

## టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వండి

### - మోర్త్ కార్యదర్శికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని జాతీయ రహదారుల మీదుగా ప్రయాణించే తహసీల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు (ఆర్డీఓ కేడర్), స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు (డీఆర్వో కేడర్) తదితర అధికారుల వాహనాలకు టోల్ ఫీజుల నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అధికారిక కార్యక్రమాల కోసం ప్రయాణించే ఆయా అధికారుల సొంత, అద్దె వాహనాలకు వారి వద్ద ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు చూసి టోల్‌ఫీజు వసూలు చేయకుండా మినహాయించాలని కోరింది. ఈ మేరకు ఆర్అండ్‌బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటి కృష్ణబాబు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (మోర్త్) కార్యదర్శికి లేఖ రాశారు. ఈ అధికారుల వాహనాలకు టోల్ ఫీజు తీసుకోకుండా చూడాలంటూ ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు ముఖ్యమంత్రికి వినతిపత్రం అందచేశారు. దీంతో ఆర్అండ్‌బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మోర్త్‌కు లేఖ రాశారు. ఆయా అధికారులంతా ఎన్నికలు, జనాభా లెక్కలు, ప్రకృతి విపత్తులు, జాతీయ రహదారులకు భూసేకరణ విధుల కోసం, ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర, ప్రాంతీయ, జిల్లా స్థాయి సమావేశాలకు వివిధ కోర్టుల్లో కేసుల నిమిత్తం హాజరయ్యేందుకు జాతీయ రహదారులపై ప్రయాణిస్తుంటారని, వీరికి టోల్ ఫీజు నుంచి మినహాయించేలా జాతీయ రహదారుల అధికారులకు తగిన ఆదేశాలివ్వాలని లేఖలో కోరారు.

# ఆ గోడ కూల్చేందుకు రూ.32 లక్షలు చెల్లించండి

### - విజయసాయిరెడ్డి కుమార్తెకు హైకోర్టు ఆదేశం

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: భీమిలి బీచ్‌కు సమీపంలో సిఆర్‌జడ్ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన కాంక్రీట్ గోడలో ఇప్పటికే కొంతభాగాన్ని కూల్చేయగా, మిగిలింది కూడా కూల్చేందుకు రూ.31.97 లక్షలు 2 వారాల్లో జీవీఎంసీకి జమ చేయాలని వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డిని, అవ్యాన్ రియల్టర్స్ కంపెనీని హైకోర్టు ఆదేశించింది. కాంక్రీట్ గోడ నిర్మించి పర్యావరణానికి నష్టం చేసినందుకు రూ.17.46 కోట్లు చెల్లించాలని కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ (ఎంఒఈఎఫ్) నేతృత్వంలోని కమిటీ ఇచ్చిన నివేదికపై అభ్యంతరాలు తెలిపేందుకు 2 వారాల సమయం ఇచ్చింది. ఎంఒఈఎఫ్ తుది నిర్ణయంపై అభ్యంతరం ఉంటే తగిన వేదికలో సవాలు చేసుకునేందుకు నేహారెడ్డికి, ఆమె కంపెనీకి అవకాశం ఇచ్చింది. మరోవైపు షోకాజ్ నోటీసులకు సమాధానంగా రెస్టోబార్ల యజమానులు ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకొని 2 వారాల్లో తగిన ఉత్తర్వులు జారీ చేయాలని జివిఎంసి అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్.రఘునందన్ రావుతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.


## టిడిపి కార్యాలయంలో ప్రజావేదిక షెడ్యూల్

గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించే 'ప్రజా వేదిక'కు సంబంధించి శనివారం నుండి పాల్గొనే నాయకుల షెడ్యూల్ వివరాలను టిడిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు వెల్లడించారు. ఈనెల 8వ తేదీ శనివారం రోజున మంత్రి కొల్లు రవీంద్ర, ఎపిసిఒబి ఛైర్మన్ గన్ని వీరాంజినేయులు, 10న 'మండలి' చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎపిఎఫ్‌డిసిఎల్ ఛైర్మన్ సుజయకృష్ణా రంగారావు, 11న మంత్రి ఎన్ఎండి ఫరూక్, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, 12న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎపిఐడబ్ల్యూఎబి ఛైర్మన్ డాక్టర్ శివ ప్రసాద్, 13న మంత్రి కొలుసు పార్థసారథి, ఎపిహెచ్‌బి ఛైర్మన్ బత్తుల తాతయ్య బాబు, 15న శనివారం ఎమ్మెల్సీ బిటి నాయుడు, ఎపి కెవిఐబి ఛైర్మన్ కెకె చౌదరి పాల్గొంటారని తెలిపారు. ఇదిలా ఉండగా, ప్రతి శుక్రవారం ఎమ్మెల్యేలు వారివారి నియోజకవర్గాల్లో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. కావున ఆరోజున కేంద్ర కార్యాలయంలో ఎలాంటి గ్రీవెన్స్ కార్యక్రమం ఉండదన్నారు.



## సూరమాలలో సురక్షిత తాగునీటి ప్రాజెక్టు ప్రారంభం

తొట్టంబేడు, నవంబరు 7 ప్రభాతవార్త: గ్రామీణులకు సురక్షితమైన మంచినీటిని పొందేలా తిరుపతి ఐఐటి ఇంక్యూబేటెడ్ చేయబడిన ప్రాజెక్టును తొట్టంబేడు మండలంలోని మారుమూల గ్రామం రౌతుసూరమాలలో శుక్రవారం ప్రారంభించారు. తిరుపతి ఐఐటి సౌజన్యంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎన్‌జిఇఎన్ డైరెక్టర్ ప్రొఫెసర్ షాహాబుద్దీన్ వివరించారు. ఈ ప్రాజెక్టు ఆధునాతన కెపాసిటవ్ డియోనైజేషన్ (సిడిఐ) ఆధారిత నీటి శుద్ధీకరణ వ్యవస్థను విజయవంతంగా పనిచేస్తుందన్నారు. పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇంజనీర్‌తోపాటు బొజ్జల బృందమ్మ, మండల తెలుగుదేశం నాయకుడు రావిళ్ళ మునిరాజా నాయుడు తదిరులు పాల్గొన్నారు.




ట్రోంసోలోని నార్వే సీఫుడ్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయంలో ఎంపి పుట్టా మహేష్, భారత ఎంపిల బృందం

# ఎపి ఆక్వా పరిశ్రమతో కలిసి పనిచేయండి

### నార్వే సీఫుడ్ కౌన్సిల్‌కు ఎంపి పుట్టా వినతి

ఏలూరు, నవంబరు 7 ప్రభాతవార్త: నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ ట్రోంసోలోని "నార్వే సీఫుడ్ కౌన్సిల్" ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. నార్వేలో ఆక్వా రంగం అభివృద్ధి, సముద్ర ఆధారిత ఉత్పత్తుల వాణిజ్యం లాభదాయకంగా నడిపిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లలో నార్వేజియన్ సముద్ర ఆహార విలువను పెంచడానికి ఆక్వా పరిశ్రమలతో కలిసి కౌన్సిల్ పనిచేస్తున్న విధానాన్ని ఆసక్తిగా విన్న ఏలూరు ఎంపి, భారతదేశం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, దీనిపై తన పర్యటనలో దృష్టి పెట్టాలని మంత్రి నారా లోకేష్ చెప్పిన విషయాన్ని నార్వే అధికారులకు తెలియచేసారు. ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించవలసిందిగా "నార్వే సీఫుడ్ కౌన్సిల్" సభ్యులను ఎంపి ఆహ్వానించారు. అంతకు ముందు ఆర్కిటిక్ కౌన్సిల్ కార్యాలయాన్ని, నార్వేజియన్ పోలార్ ఇన్స్టిట్యూట్‌ను భారత ఎంపిల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మత్స్య, మైనింగ్, సముద్ర రవాణా, పెట్రోలియం రంగాలలో సమగ్ర వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులపై పరిశోధన, పర్యవేక్షణ జరుగుతున్న తీరును ఆర్కిటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మాథ్యూ పార్కర్ భారత బృందానికి వివరించారు. ట్రోంసోలోని ఫిన్‌మార్క్ కౌంటీలోని కారజోహ్కా గ్రామంలో ఉన్న "సామీ పార్లమెంట్"ను సందర్శించారు. నార్వేలోని సామీ వారసత్వం కలిగిన ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ, సామీ ప్రజల కోసం సాంస్కృతిక స్వయంప్రతిపత్తి సంస్థగా పనిచేస్తున్న తీరును అక్కడి అధికారులు భారత ప్రతినిధి బృందానికి వివరించారు.

### ఇంధన సామర్థ్య, సంరక్షణ కార్యక్రమాల

# అమలుకు చర్యలు తీసుకోండి

### ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.నాగలక్ష్మి



విజయవాడ, నవంబరు 7 ప్రభాత వార్త ప్రతినిధి: రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇంధన సామర్థ్య, ఇంధన సంరక్షణ కార్యక్రమాలను వేగవంతంగా అమలు అమలు చేసి రాష్ట్ర ఇంధన సామర్థ్య లక్ష్యాలను సాధించాలని ఎపి జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్, స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఎపిఎస్ఇసిఎం) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని విద్యుత్ సౌధలో ఎపిఎస్ఇసిఎం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఇఒ మాట్లాడుతూ, ఇంధన సామర్థం రాష్ట్ర ఇంధనరంగ పురోగతిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. భవనాలు, పరిశ్రమలు, మునిసిపాలిటీలు, వ్యవసాయం, రవాణా రంగాల్లో ఇంధన సామర్థ్యం, ఇంధన పొదుపుకు సంబంధించి స్పష్టమైన ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని సిఇఒ సూచించారు. అన్ని కార్యక్రమాలు స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఏక్షన్ ప్లాన్, ఎనర్జీ కన్సర్వేషన్ ఎఫిషియెన్సీ పాలసీ 2023-28కు అనుగుణంగా అమలు కావాలని, అలాగే ప్రాజెక్టుల పర్యవేక్షణ, ధ్రువీకరణ సమర్థవంతంగా జరగాలని సిఇఒ ఆదేశించారు. అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో ఎనర్జీ కన్సర్వేషన్ బిల్డింగ్ కోడ్ (ఇసిబిసి) ఖచ్చితంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భవనాల్లో ఇసిబిసి ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పద్ధతులు అవలంబించేలా ప్రోత్సహించాలని, సిఇఒ వివరించారు. అలాగే ఇంజనీర్లు, ఆర్కిటెక్టులు, పట్టణ స్థానిక సంస్థల అధికారులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. పరిశ్రమల క్లస్టర్లతో సమన్వయం సాధించి ఇంధన సామర్థ్య సాంకేతిక పరిజ్ఞానాల వినియోగాన్ని ప్రోత్సహించాలని పెర్ఫార్మ్, అచీవ్, ట్రేడ్ (పాట్) కార్యక్రమం నుంచి కార్బన్ క్రెడిట్ ట్రేడింగ్ వ్యవస్థ వైపు మార్పును సులభతరం చేయాలని ఆదేశించారు. ఇంధన వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా పరిశ్రమలు ఉత్పాదకతను, పోటీ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని సిఇఒ పేర్కొన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్లు ఇంధన సామర్థ్య పరికరాలు, పద్ధతులు ఉపయోగించేందుకు సాంకేతిక, ఆర్థిక సహాయాన్ని కొనసాగించాలని సూచించారు. పరిశ్రమల అసోసియేషన్ల సంఘాలతో కలిసి క్లస్టర్ స్థాయి కార్యక్రమాలను చేపట్టి, ఉత్పాదకతను పెంచి, వ్యయాన్ని తగ్గించి, కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతన విధానాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా భాగస్వామ్యంతో రాష్ట్రం మరింత పురోగతి సాధిస్తుందని నాగలక్ష్మి పేర్కొన్నారు.




## రైల్వేలో వందేమాతర గీతం ఆలాపన

గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాత వార్త: ఆధునిక భారతీయ సాహిత్య సృష్టలలో, భారత జాతీయ పునరుజ్జీవనోద్యమంలో తీవ్ర ప్రభావాన్ని చూపిన వందేమాతర గీతం ఆలాపన రైల్వేలో భక్తిశ్రద్ధలతో ఆడంబరంగా జరిగింది. భారత జాతీయ గీతమైన వందేమాతర గీతం 150 వసంతాల సంస్మరణోత్సవ కార్యక్రమం స్థానిక డిఆర్ఎం కార్యాలయ ఆవరణలో రైల్వే అధికార యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెటిరియల్ మేనేజర్ రాజేష్ పి.ఖడే, అదనపు డిఆర్ఎం సుధాకర్, ఎపిఒ వి.కల్పన, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూదన్ రావు, రైల్వేలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో

## డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపు

గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాతవార్త: రాయలసీమలోని దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పదవీ విరమణ చేసిన రైల్వే పెన్షనర్ల సౌకర్యార్థం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ 4.0కు సంబంధించి తమ కార్యాలయంలో ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేసినట్లు అఖిల భారత రైల్వే పెన్షనర్ల సంక్షేమ సమాఖ్య (ఏఐఆర్‌పిడబ్ల్యూఎఫ్) డివిజనల్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ తెలిపారు. కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ, రైల్వేబోర్డు, జోనల్ అధికార యంత్రాంగం ఆదేశాల మేరకు పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్లను ఈ నెలాఖరులోగా నమోదు చేసుకోవలసి ఉంటుందని డివిజనల్ కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ తెలిపారు.
పెన్షనర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండ పెన్షనర్ల సౌకర్యార్థం గుంతకల్లులోని రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలోని సమాఖ్య కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. కావున లైఫ్ సర్టిఫికేట్లను నమోదు చేసుకోవాలనుకునే వారు తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తమ తమ పెన్షన్ పేమెంట్ ఆర్డర్, ఆధార్, బ్యాంకు ఖాతా పాస్ బుక్‌లను, బ్యాంకు ఖాతాతో లింక్ ఉన్న మొబైల్ ఫోన్, పాన్ కార్డు, ఓటర్ ఐడి కార్డులను తీసుకొని తమ కార్యాలయంలో ఏర్పటుచేసిన జీవన్ ప్రమాణ్ కేంద్రంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌లను నమోదు చేయించుకోవల సిందిగా ఆయన తెలిపారు.



'వందేమాతరం' 150 ఏళ్ల సంబరాల్లో నేతలు కళావెంకట్రావు, పరుచూరి అశోక్‌బాబు, ఎవి రమణ, బ్రహ్మం చౌదరి, దారపనేని తదితరులు

### టిడిపి కేంద్ర కార్యాలయంలో

## 'వందేమాతరం' 150 యేళ్ల సంబరాలు

గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: స్వాతంత్ర్య పోరాటానికి బీజం వేసి కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలను ఒక తాటిపైకి తెచ్చిన గేయం వందేమాతరమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య, అయ్య దేవర కాళేశ్వరరావు లాంటి స్వాతంత్ర్య ఉద్యోమ నాయుకుల గొప్పతనం గుర్తు చేశారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు సభ్యుడు ఏవీ రమణ, కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బ్రహ్మం చౌదరి, హజ్ యాత్ర కమిటీ ఛైర్మన్ హసన్‌బాషా, పార్టీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర బాబు,కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయం ఆలపించారు.

# రైలు ప్రమాదాలపై మాక్ డ్రిల్



గుంతకల్లు రైల్వే, నవంబరు 7 ప్రభాతవార్త: గుంతకల్లు పట్టణ శివారులోని తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్ వద్ద శుక్రవారం రైలు ప్రమాదం జరిగిన అనంతరం తీసుకోవలసిన తక్షణ చర్యలను, క్షతగాత్రులను, ప్రయాణీకులను రక్షించేందుకు తీసుకోవలసిన చర్యలపై రైల్వే, ఎన్‌డిఆర్ఎఫ్ దళం సంయుక్తంగా మెగా మాక్ డ్రిల్ నిర్వహించాయి. అనంతరం డిఆర్ఎం సిఎస్ గుప్తా, ఎన్‌డిఆర్ఎఫ్ ఆర్ఆర్‌సి బెంగళూరు 10వ బెటాలియన్ కమాండర్ అఖిలేష్ కుమార్ చౌబే, హరిశ్చంద్ర పాండే, సీనియర్ డిఎంఇసి అండ్ డబ్ల్యూ పి.ఎస్. మణికుమార్, రైలే భద్రతా అధికారి సూర్యనారయణ మీడియాతో మాట్లాడుతూ... ఈ విన్యాసం రైలు ప్రమాదం జరిగిన సమయంలో చేపట్టవలసిన అత్యవసర పరిస్థితులలో రైల్వే, ఎన్‌డిఆర్ఎఫ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బృందాల సమన్వయ ప్రతిభను గురించి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ప్రజలకు విపత్తు నిర్వహణలో సరైన అవగాహన కల్పించడం ఈకార్యక్రమ ముఖ్య ఉద్యేశమన్నారు. కార్యక్రమంలో రైల్వేకు చెందిన అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్కౌట్స్, గైడ్స్ బృందాలు తదితరులు పాలొన్నాయి.

### రోడ్డు ప్రమాదంలో

## ఒకరు మృతి

కలిగిరి (నెల్లూరు), నవంబరు 7 ప్రభాత వార్త: కావలి- కలిగిరి రహదారిలో శుక్రవారం పెద్దపాడువద్ద బైక్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో కలిగిరిలోని జిర్రావారిపాలెంకు చెందిన మనోజ్ (26) మృతి చెందగా మరో ఇద్దరు గాయాలతో బయట పడ్డారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు కథనం మేరకున జిర్రావారి పాలెంకు ముగ్గురు స్నేహితులు తుమ్మల పెంట సముద్ర స్నానానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో రోడ్డుపై ఉన్న ప్రమాద హెచ్చరిక బోర్డును బైక్ ఢీకొని ప్రమాదం సంభవించింది. గాయాలపాలైన కిరణ్‌ది బెంగళూరు. బంధువుల ఇంటికి వచ్చి సరదాగా స్నేహితులతో కలసి సరదాగా సముద్ర స్నానానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బైక్ ప్రమాదం జరిగిందని మృతుని బంధువులు తెలిపారు.

## 17న పరశురామేశ్వరుని సన్నిధిలో భస్మాభిషేకం

శ్రీకాళహస్తిరూరల్, నవంబరు 7 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్ల సమేత పరశురామేశ్వరుని సన్నిధిలో కార్తీక నెల 17న నాల్గవ సోమవారం ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఛైర్మన్ బత్తల గిరిబాబునాయుడు, ఆలయ ఇఒ రామ చంద్రారెడ్డి తెలిపారు. ఆ రోజు ఇక్కడ వెలసిన స్వామికి ఉజ్జయిని మహంకాళి స్వామి అలంకారము నిర్వహించుటకు నిర్ణయించినట్లు వివరించారు. అలాగే భస్మాభిషేకం, సహస్ర దీపాలంకరణ సేవ, ఏకదశ రుద్ర పారాయణం, సహస్ర బిల్వ అర్చన, పలు విశేష కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సహస్ర దీపారాధనలో భక్తులే దీపాలను తమ స్వహస్తాలతో వెలిగించి మొక్కులు తీర్చుకోవచ్చునని తెలిపారు.

### 10న భరద్వాజతీర్థంలో లక్ష దీపోత్సవం

శ్రీకాళహస్తి, నవంబరు 7 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో భరద్వాజ మహామునిచే తపస్సు చేయటానికి తవ్వించిన భరద్వాజ తీర్థంలో ఈ నెల 10న సోమవారం లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయల ఇఒ డి.బాపిరెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు కోనేరుల్లో దీపార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 19 'స్వర్ణమ్మ' నదీ హారతులను ఏర్పాటు చేసినట్లు వివరించారు.



### యువత భవిష్యత్‌ను

## నాశనం చేయడమే జగన్ లక్ష్యం



గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్ల ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ గంజాయి, డ్రగ్స్ ఉన్నా వాటి మూలాలు ఎపిలోనే ఉన్నాయని, గత ఐదేళ్లు వైసిపి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని డ్రగ్స్, గంజాయి వ్యాపారం చేశారని కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మంచౌదరి అన్నారు. శుక్ర వారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు ఆంధ్రప్రదేశ్ నుండి ప్రపంచవ్యాప్తంగా దొరికిన ప్రతి గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థం వెనుక వైఎస్ఆర్‌సిపి నాయకులు లేదా వారి అధికార దుర్వినియోగం ఉన్నట్టు బయటపడింది. ఇది యాదృచ్ఛికం కాదన్నారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి నాయకుడు పులగం కొండారెడ్డి లిక్విడ్ డ్రగ్స్‌తో ఇంజినీరింగ్, కాలేజీ విద్యార్థులకు సప్లయ్ చేస్తూ పట్టుబడ్డాడని,. 48 గంటలు గడిచినా పార్టీ నుండి సస్పెండ్ చేయలేదని... అంటే జగన్ డ్రగ్స్‌ను ప్రోత్సహిస్తున్నాడని యువత అంచనా వేస్తోందన్నారు. నిన్న తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ పెట్టిన "స్టూడెంట్స్ మీటింగ్" అది డ్రగ్స్ వింగ్ సమావేశం. హాజరైన వారంతా గంజాయి, డ్రగ్స్ కేసుల్లో ఉన్న రౌడీ షీటర్లు, సప్లయర్లు, డీలర్లు. స్టూడెంట్ వింగ్ అని డప్పు కొట్టుకోవడం యువతను మోసం చేయడమే అన్నారు. ఇక రాష్ట్రానికి జగన్ లాంటి విపత్తు అవసరం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ యువత ఈ రోజు జగన్‌ను జోకర్‌గా చూస్తోందనే విషయాన్ని ఆయన తెలుసుకుంటే చాలని అన్నారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం



కోవూరు (నెల్లూరు), నవంబరు 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం కారణంగా గత నాలుగు దశాబ్దాలకు పైగా పటిష్టంగా ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు సమీపంలోని విపిఆర్ అతిథి గృహంలో శుక్రవారం సాయంత్రం కోవూరు మండలానికి సంబంధించి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను మరిచిపోయే ప్రసక్తే లేదన్నారు. కార్యకర్తలు కానీ, ప్రజలు కానీ ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తమ ఇంటి తులుపులు ఎప్పుడూ తెరచే ఉంటాయన్నారు. ఎక్కడైనా తప్పులు జరిగి ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని సరిదిద్దుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పెన్నా ఆయకట్టు ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జొన్న వాడ దేవస్థాన ఛైర్మన్ అశోక్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, సర్పంచ్‌లు విజయ, మాజీ ఎంపీపీ రమణమ్మ, ఉమా, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు ఇంతా మల్లారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, నీటి సంఘం అధ్యక్ష కార్యదర్శులు అత్తిపల్లి శివ ప్రసాద్‌రెడ్డి, గాదిరాజు సుధాకర్, బాలరవి, వెంకట్, సుబ్బానాయుడు, చింతలపూడి పెంచలయ్య, పురుషోత్తం, నాగరాజు, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం బిజెపి చేతిలో కీలుబొమ్మ



విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పుడు స్వయం ప్రతిపత్తి సంస్థ కాదని, బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విజయవాడలో మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల కమీషన్, కేంద్ర ప్రభుత్వ విధానాలపై పలు ఆరోపణలు చేసారు. మోడీ మోసం మీద, ఎన్నికల సంఘం దగాపై రాహుల్ గాంధీ హైడ్రోజన్ బాంబు పేల్చారన్నారు. ఈ దొంగ ఓట్లు లేకుంటే కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలిచేది అని చెప్పారు. ఎన్నికల సంఘం తన బాధ్యతను విస్మరించి బిజెపి పక్షాన పనిచేస్తోందని మండిపడ్డారు. ఓటర్ జాబితా, సిసిటివి ఫుటేజ్, డిజిటల్ డేటా వంటి ఆధారాలు ఇవ్వకుండా ఎన్నికల సంఘం దాచి పెడుతోందని తెలిపారు. బిజెపికి ఎన్నికల సంఘం మరో ఆర్ఎస్ఎస్ వంటి వ్యవస్థ అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేపట్టిన "ఓట్ చోర్ - గద్దీ చోర్" ప్రచారానికి ప్రజలు విశేష స్పందన చూపారని చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల నుంచి 17.65 లక్షల మంది ప్రజలు సంతకాలు చేసి ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని వివరించారు. ఈ సంతకాలను ఢిల్లీకి పంపిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు జెడి శీలం, మస్తాన్ వలి, నరహరిశెట్టి నరసింహారావు ఇదే ప్రకటనలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై విమర్శలు చేసారు.

8-11P g7exHMNWJQE 11_8-11P g7exHMNWJQE.qxd 08/Nov/25 12:07 AM Page 1



# వైఎస్సార్సీ నేత ఆత్మహత్య

తణుకు, నవంబరు 7 ప్రభాతవార్త: తణుకు పట్టణానికి చెందిన వైసీపీ నేత వీరమల్లు ఫణీంద్రకుమార్ (45) గురువారం రాత్రి ఆయన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నారు. తణుకు పట్టణ ఎస్ఐ కె.శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తణుకు బొమ్మల వీధిలో నివాసం ఉంటున్న ఫణీంద్రకుమార్ గురువారం ఉదయం తన భార్యతో మాటామాటా పెరిగి మనస్తాపం తో బయటకు వెళ్లిపోయారు. అనంతరం మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చిన ఆయన తన బెడ్రూమ్‌లోకి వెళ్లి తలుపు వేసుకున్నారు. అయితే పడుకున్నారని భావించిన కుటుంబ సభ్యులు సాయంత్రం సమయంలో తలుపులు కొట్టినప్పటికీ స్పందన లేకపోవడంతో బెడ్రూం తలుపులు పగలగొట్టారు. ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేళాడుతూ కనిపించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు హుటాహుటిన ఫణీంద్రకుమార్ నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతదేహానికి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం బంధువు లకు అప్పగించారు. పట్టణ ఎస్ఐ కె. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తుపాన్ నష్టంపై 10న కేంద్ర బృందం రాక

గన్నవరం, నవంబరు 7 ప్రభాతవార్త: మొంథా తుపాన్ నష్టాన్ని పరిశీలించేందుకు ఈనెల 10వ తేదీ కేంద్ర బృందం జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ డికె.బాలాజీ తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఉదయం కృష్ణాజిల్లా కంకిపాడు మండలంలో తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటపొలాలను బాలాజీ పరిశీలించి రైతులతో మాట్లా డారు. ఈదురుగాలులకు వరిపైరు నేలవాలి పోవటంతో పంటకు తీరని నష్టం జరిగిందని రైతులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ గన్నవరం యండిఓ కార్యాలయాన్ని సందర్శించి ఇక్కడ తుపాన్ నష్టం వివరాలతో ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



సహస్ర దీపాలంకరణలో అనుగ్రహిస్తున్న అమ్మవార్లు

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా కార్తీక పూజలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 7 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో గురువారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీప కాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధా కృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాల తో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

## సీతానగరంలో కృత్తికా దీపోత్సవం



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల అనుబంధ ఆలయ మైన శ్రీమద్వీరాంజనేయ సమేత కోదండ రామ స్వామివారి ఆలయంలో గురువారం జరిగిన కృత్తికా దీపోత్సవంలో ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణలు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన వి.లక్ష్మీనారాయణ, గాయత్రి దంపతులు వారి కుటుంబీకులు మహంకాళిరావు, రత్నకుమారిపేరిట రు.1,00,116ల విరాళాన్ని శుక్రవారం అందించారు. అలాగే విజయవాడకు చెందిన రత్నయ్య, దంపతులు రు.1,01,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటో అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

## భక్తుల సౌకర్యాల పెంపు



దుర్గమ్మవారి భక్తులకు పలు సౌకర్యాల కల్పన చేయడానికి పాలకమండలి సమావేశం నిర్ణయించింది. శుక్రవారం జరిగిన బోర్డు మీటింగ్‌లో ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు. ఆలయంలో భక్తులకు అందుబాటులో మార్గనిర్దేశం కోసం సూచీ బోర్డుల ఏర్పాటు, వేదపాఠశాలనుండి ఆలయానికి చేరుకోడానికి బస్సు ఏర్పాటు, ఆలయం తెరిచి వుంచినంతసేపు ఉచిత ప్రసాద వితరణ, కుంకుమ ప్రసాదం వితరణ, కొండపైన, క్రింద దేవస్థానం స్టాల్స్ ఏర్పాటు చేసి కొబ్బరికాయలు, పంచెలు, కుంకుమ, చీరలు, పలు పూజా సామాన్లు అందుబాటులో వుంచడం, కేశఖండన శాలలో మహిళలు దుస్తులు మార్చుకోడానికి గదుల ఏర్పాట్లు, అన్నదానం క్యూలైన్లో కూర్చునే సౌకర్యం, ఆలయంలో ప్రయివేటు విక్రయ షాపులు నిషేధం తదితర అంశాలను ప్రస్తావించి అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఇఓ శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ తెలిపారు.



వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలో జాతీయ గీతాలాపన కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇతర ప్రముఖులు

# వందేమాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణం

- విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించింది
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించిందన్నారు. వందేమాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. వందే మాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కేబీఎన్ కళాశాలలో ప్రత్యేక వేడుకలు జరిగాయి.

ఇందులో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ(సుజనా చౌదరి), రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కేబీఎన్ కళాశాల సెక్రటరీ టి.శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి.నారాయణరావు, ప్రిన్సిపల్ డా. జి.కృష్ణవేణి తదితరులతో కలిసి భరతమాత చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. అదేవిధంగా వందే మాతరం రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాదాపు మూడువేల మంది విద్యార్థులతో వందేమాతరం గేయాలాపన చేశారు. ప్రధానమంత్రి సందేశాన్ని వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని.. ఈ సందర్భంగా ఆ మహనీయులకు నివాళి అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి వేదికగా నిలిచిందని, ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపిందన్నారు. ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు కారణమైన వందేమాతరం ఔన్నత్యాన్ని యువత తెలుసుకొని, దేశభక్తిని, జాతీయతా భావనను పెంపొందించుకొని ముందడుగు వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో...

వందేమాతరం గేయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరూ ఐక్యంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా వి.రాధికారెడ్డి అన్నారు. నగరంలోని డా.ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో శుక్రవారం వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గేయాన్ని డిప్యూటీ రిజిస్ట్రార్లు, జాయింట్ రిజిస్ట్రార్లు, సిబ్బందితో రిజిస్ట్రార్ రాధికా రెడ్డి ఆలపించి వేడుకలను ప్రారంభించారు. వందేమాతరం వేడుకలలో పాల్గొనడం తమకు చాలా ఆనందంగా ఉందని రిజిస్ట్రార్, డా. వి.రాధికా రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్లు, జాయింట్ రిజిస్ట్రార్లు తెలిపారు.

# అట్టహాసంగా రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు



అనంతపురం కలెక్టరేట్, నవంబరు 7 ప్రభాతవార్త: అనంతపురం జిల్లాలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో 3 రోజుల పాటు నిర్వహించే 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవములను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సీసీఎల్ఏ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్‌లు శివ్‌నారాయణ్ శర్మ, మౌర్య భరద్వాజ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అమరావతి ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వందేమాతరం 150వ స్మారకోత్సవాల సందర్భంగా సీసీఎల్ఏ, స్పెషల్ సిఎస్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, తదితరులు వందేమాతరం జాతీయ గీతం ఆలాపన చేశారు. ముందుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన రెవెన్యూ ఉద్యోగులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ , స్పెషల్ సిఎస్ జి.జయలక్ష్మి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ఒక టీమ్‌గా కలిసి పనిచేయాలి.. ఉద్యోగులంతా మంచి ఉత్సాహభరిత వాతావరణంలో క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. క్రీడలకు సంబంధించి కంటింజెంట్ కెప్టెన్లతో ప్రమాణం చేయించారు. తదనంతరం క్రీడలను సీసీఎల్ఏ, స్పెషల్ సిఎస్ ప్రారంభించారు. మార్చ్ ఫస్ట్‌లో కాకినాడ జిల్లా 1వ బహుమతి, 2వ బహుమతి అనంతపురం జిల్లా, 3వ బహుమతి ఈస్ట్ గోదావరి జిల్లా, 4వ స్థానం నంద్యాల జిల్లా కైవసం చేసుకోగా, వారికి సీసీఎల్ఏ స్పెషల్ సిఎస్ చేతులమీదుగా చిరు సత్కారం చేశారు. అనంతరం సీసీఎల్ఏ కమిషనర్, కలెక్టర్, జెసి, అసిస్టెంట్ కలెక్టర్ క్రికెట్ ఆటలో పాల్గొని బౌలింగ్, బ్యాటింగ్ చేశారు.




# మాటల వాణ్ని కాదు.. పాటల వాణ్ని

- ప్రఖ్యాత సంగీత మాంత్రికుడు ఇళయరాజా

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త: తాను మాటల వాణ్ని కాదు.. పాటల వాణ్ని.. మాటలు మాట్లాడటం కంటే నాకు పాటలు పాడటమే సులభం అనీ "నిజజీవితంలో జరిగిన ఘటనలు, పరిణామాలే నా స్వరాలనీ. వాటినే తాను పాటలుగా మార్చాను" అని ప్రఖ్యాత సంగీత మాంత్రికుడు ఇళయరాజా అన్నారు. 8న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ట్రెండ్ సెట్టర్ ఈవెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ సంబంధించి శుక్రవారం మీడియాతో ముచ్చటించారు. తాను స్వరపరిచిన గీతాలను విన్నవారికి తమ జీవితాల్లో జరిగిన ఘటనలను గుర్తుకు చేసుకుంటారని, ఆ పాటతో ఆ సందర్భాలు ఆ జీవిత సంఘటనలు మనసులో ముద్రితమై ఉంటాయన్నారు. ఇప్పుడు పాట రాస్తున్న వారు ఎవరో పాడే వారికి తెలియడం లేదని ఆవేదన వ్యకం చేశారు. గాయనీ గాయకులు ఒకరికొకరు తెలియని పరిస్థితి ఇప్పుడు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్న ట్రెండ్ సెట్టర్స్ లైవ్ అధినేత సుధాకర్, పద్మనాభుని రవి, అంబటి శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య రాజూరు రామకృష్ణారెడ్డికి రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోషిప్



అనంతపురం, నవంబరు 7 ప్రభాతవార్త బ్యూరో: రాయల సీమలో ఓ మారుమూల గ్రామం లో జన్మించి వివిధ విశ్వవిద్యాల యాల్లో పనిచేసి పదవీ వివరణ పొందిన ఆచార్య రాజూరు రామ కృష్ణారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోషిప్ ఆచార్య రావూరికి దక్కడం విశేషం. పదవీ విరమణ తర్వాత కొంతమంది ఏ పని చేయకుండా, ఏ యాపకము పెట్టు కోకుండా జీవితం గడుపుతూ ఉంటారు. అయితే ఆచార్య రామకృష్ణారెడ్డి తీరు వేరు.. సైన్స్ రంగంపై ఉన్న అపారమైన ప్రతిభ, కష్టపడే తత్వము, ఏదో చేయాలని తపన ఉండటం వల్ల సైన్స్ పై పుస్తకాలు రాయడం, అంతర్జాతీయ సెమినార్లకు నివేదికలు పంపడం లాంటి చర్యలను చేస్తుంటాడు... అమెరికా లాంటి వివిధ దేశాల్లోనీ గ్రంథాలయాల్లో ఆచార్య రామకృష్ణారెడ్డి రాసిన పుస్తకాలు ఉన్నాయంటే ఆయన కృషి ఏంటో అర్థం చేసుకోవచ్చు. గతంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో భౌతికశాస్త్ర ఆచార్యుడిగా పనిచేశారు. ఇటీవల ఆచార్య రాజూరు రామకృష్ణారెడ్డిని రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ప్రకటించింది. ఇందులో సభ్యత్వం పొందినందుకు ఎంతో గర్వంగా ఉందని రామ కృష్ణారెడ్డి తెలిపారు. ఆచార్య రెడ్డి, సైద్ధాంతిక, భౌతిక, పర్యావరణ శాస్త్రాల్లో పరిశోధన చేశారు. అతిసులభమైన సైద్ధాంతిక పద్ధతులను ముఖ్యంగా రసాయన శాస్త్ర సంబంధిత క్వాంటం సిద్ధాంత పరమైన రసాయన బంధనాల్ని, భౌతిక రసాయనక పదార్థ ధర్మాల పైన అధ్యనం చేశారు. దుర్భిక్ష, వెనుకబడిన, కరువు ప్రాంతమైన, అనంతపురం పర్యావరణ క్షేత్రం అంశంగా కూడా పరిశోధన చేశారు. ఈ రంగాలలో ఆచార్యరెడ్డి 244 పరిశోధనా ప్రతుల్ని, గూగుల్ సైటేషన్స్ 6439, ఐ10 ఇండెక్స్125, హెచ్.ఇండెక్స్ 45ను పొందారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం రూపొందించిన వరల్డ్ టాప్–2 శాస్త్రవేత్తల పట్టికలో ఆచార్య రెడ్డి పేరును ప్రస్తావించడం జరిగింది. ఈయన పరిశోధనలకు ఇస్రో, యూజీసీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు కోట్ల ఆర్థిక సాయం అందించారు. ఈయన పర్యవేక్షణలో 21 మంది డాక్టరేట్లు పొందారు. బెస్ట్ టీచర్, బెస్ట్ సైంటిస్ట్, యూజీసీ ఏమిరేట్స్ ఆచార్యుడుగా, బిఎస్సార్ ఫాకల్టీ ఫెలో, మ్యాన్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు కూడా పొందారు. గతంలో ఈయనకు ఎప్ఎన్ ఈఎస్ఎ, ఇండియా వారు కూడా ఇచ్చారు. విదేశాల్లో ఈయన పుస్తకాలు ప్రచురింపబడ్డాయి. పాపులర్ సైన్స్ రచయితగా కూడా ఈయనకు పేరుంది.

# హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్‌లోనూ ఓట్ల చోరీ

**ఆధారాలతో బయటపెట్టినా ఇసి స్పందించలేదెందుకు?**

**నేడు బీహార్‌లోనూ ఆ దిశగా బిజెపి పన్నాగం**

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్రఆరోపణలు**



న్యూఢిల్లీ, నవంబరు 7: ఓట్ చోరీ అంశంపై లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తన దాడిని తీవ్రతరం చేశారు. దేశంలో ఎక్కడ ఏ ఎన్నిక జరిగినా అధికార బిజెపి 'చువాన్ చోరీ' (ఎన్నికలను దొంగలించడం)లో పాల్గొంటుందని, నరేంద్రమోడీ చువాన్ చోరీ ద్వారానే ప్రధానమంత్రి అయ్యారని రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో హోల్‌సేల్‌గా ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ ఓట్ల చోరీపై తన దగ్గర చాలా ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఓట్ల చోరీపై ప్రజెంటేషన్లు కొనసాగుతాయని చెప్పారు. ప్రధాని మోడీ 'చువాన్ చోరీ' ద్వారా ప్రధాని అయ్యారని తెలిపారు. బిజెపి ఓట్ల చోరీపై యువతకు స్పష్టంగా తెలియజేస్తామన్నారు. హర్యానాలో జరిగిన ఎన్నికలు... అసలు ఎన్నికలే కాదన్నారు. హర్యానాలో జరిగిన ఓట్ల చోరీపై అనేక ఆధారాలు చూపించామన్నారు. బిజెపి నేత కుమారుడు రెండు చోట్ల ఓటు వేశారని ఆరోపించారు. అయితే తాను చేసిన ఆరోపణలకు ఇప్పటి వరకు ఎన్నికల సంఘం స్పందించలేదని తెలిపారు. నకిలీ ఓటు, నకిలీ ఫొటోలతో బిజెపి నాయకులు ఓట్లు వేశారని, దీనిని బిజెపి కూడా సమర్థిస్తోందని విమర్శించారు. తన ప్రజెంటేషన్‌లో చూపిస్తున్న చిన్న ఉదాహరణలనే మీడియా తీసుకుంటోందని, బ్రెజిలియన్ మహిళ ఓటు వేసింది ఎవరని ప్రశ్నించారు. మోడీ, అమిత్ షా, ఇసి కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ఒక మనిషి... ఒక ఓటు అని చెబుతోంది. కానీ హర్యానాలో మానరతం ఒక మనిషి... బహుళ ఓట్లు అని బిజెపి అంటోందని పేర్కొన్నారు. ఇప్పుడు బీహార్‌లో కూడా అదే ఒరవడిని బిజెపి చేయబోతున్న దన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో జరిగింది కూడా ఇదేనన్నారు. బీహార్‌పై కూడా ఇలాంటి ప్రజెంటేషన్‌తో తిరిగి వస్తానని, అక్కడ కూడా ఓట్ చోరీ జరుగుతుందని అనుమానం వ్యక్తంచేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్


## మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర



గన్నవరం(కృష్ణా), నవంబరు 7 ప్రభాతవార్త: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని టిడిపి కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో 110 అర్జీలు రాగా వాటిలో అత్యధికంగా ఇళ్ళస్థలాలు, పింఛన్‌లకు సంబందించినవే ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయటంలో కూటమి ప్రభుత్వం విజయవంతమైందన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మన్ కుంచే దుర్గాప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ యంపిపి కాగిత వెంకటేశ్వరావు, మాజీ జడ్‌పిటీసి లంకే నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లు నువ్వు చేసింది అంతా క్రెడిట్ చోరీనే జగన్

## మీడియా సమావేశంలో మంత్రి పార్థసారధి



గుంటూరు, నవంబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్లు నువ్వు చేసింది అంతా క్రెడిట్ చోరీనే, అంతా దోపిడినే, విధ్వంసమే కదా జగన్ రెడ్డి అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుపాను సమయంలో చంద్రబాబు ప్రభుత్వం సత్వర స్పందన చూపిందని, నష్ట అంచనా నుంచి కేంద్ర కమిటీని రప్పించడం వరకు పార్టీఅధికార యంత్రాంగాలను సమన్వయం చేసి క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని నడిపించిన తీరును అందరూ ప్రశంసిస్తున్నారని చెప్పారు. కేంద్ర మాజీ కార్యదర్శి సుభాష్ చంద్ర ఘార్గ్ కూడా చంద్రబాబును "విజన్‌కు మారు పేరు" అంటూ అభినందించారని, రాష్ట్ర ప్రయోజనాల్లో రాజీపడని నాయకుడని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ విధ్వంసాన్ని విజన్‌గా చూస్తే, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, ఉద్యోగాలు, పెట్టుబడులతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎపి అభివృద్ధి, పెట్టుబడుల గురించి చర్చిస్తుంటే పులివెందుల ఎమ్మెల్యే మానసిక స్థితి దెబ్బతిని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అభివృద్ధి జరిగిందని, క్రెడిట్‌ను చంద్రబాబు దోచుకుంటున్నారని చెప్పడం అమాయకత్వమా లేక నవ్వాలా అని ప్రశ్నించారు. 151 సీట్ల నుంచి 11కి పడిపోవడానికి మోసాలు, విధ్వంసమే కారణమని, ప్రజలు శిక్షించారని గుర్తుచేశారు.




# విజయవాడలో అలెన్ విద్యా కేంద్రం

విజయవాడ, నవంబరు 7 ప్రభాతవార్త: దేశంలో ప్రతిష్టాత్మకమైన అలెన్ విద్యా సంస్థ బ్రాంచ్ ఎపిలో విజయవాడ, విశాఖలో నెలకొల్పడం అభినందనీయమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సంస్థ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉండడంతో జాతీయ అంతర్జాతీయ సంస్థలు తమ బ్రాంచ్లను నెలకొల్పుతున్నాయన్నారు. డిసిపి కేజీవి సరితా, అలెన్ ఆంధ్ర, తెలంగాణ సమన్వయకర్త సీతారాం నండూరి, వైస్ ప్రెసిడెంట్ అండ్ జోనల్ హెడ్ మహేష్ యాదవ్, టీఎన్ హెడ్ సంతోష్ సింగ్, తెలంగాణ హెడ్ సౌరభ్ తివారీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై జిల్లా కలెక్టర్ సీరియస్

## హాస్టళ్లలో టాయిలెట్లు నిర్మాణంపై సమీక్ష

ఏలూరు, నవంబరు 7 ప్రభాతవార్త: విధుల పట్ల నిరక్ష్యం, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయని అధికారులను ఉపేక్షించేది లేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను హెచ్చరించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలు, పర్యాటక శాఖకు చెందిన ప్రదేశాలలో టాయిలెట్లు నిర్మాణ పనులపై ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ శుక్రవారం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. సంక్షేమ వసతి గృహాలకు టాయిలెట్లు మంజూరు చేసి 3 నెలల సమయం దాటినా ఇంకా టాయిలెట్లు నిర్మించకపోవడంతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కామవరపుకోట, జీలుగుమిల్లి, కైకలూరు, ముదినేపల్లి, పోలవరం, కలిదిండి మండలాల ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, 24 గంటలలోగా పనులలో పురోగతి ప్రదర్శించని సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మంజూరు చేసిన టాయిలెట్లు, త్రాగునీటి పనులు వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖకు చెందిన వసతి గృహాలకు మంజూరైన పనులు పూర్తిఅయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించాలన్నారు. పనులు పూర్తి నాణ్యతతో ఉండేలా పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు దోమ తెరలు అందించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. సిపిఒ వాసుదేవరావు, సంక్షేమ శాఖల అధికారులు, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

## మహిళల ఐపిఎల్ మెగావేలంలో..

# భారత్ క్రీడాకారిణులకు బిగ్ ఛాన్స్



హర్మన్‌ప్రీత్ కౌర్



జెమీమా రోడ్రిగ్స్



షఫాలీ వర్మ



స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచకప్ 2025 విజయంతో భారత మహిళల క్రికెట్ జట్టుకు మంచి క్రేజ్ ఏర్పడింది. భారత అమ్మాయిల విజయం వెనుక వుమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పాత్ర కూడా ఉంది. టీమిండియా జట్టులోని పలువురు సభ్యులు డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీల టీముల్లో ఉన్నారు. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్న డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్ కోసం సమాయత్తమవుతుంది. గత మూడు సీజన్లలో ముంబై ఇండియన్స్ రెండు సార్లు డబ్ల్యూపిఎల్ టైటిల్ గెలవగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకసారి గెలిచింది. ఇక 4వ విడత డబ్ల్యూపీఎల్ 2026కు సంబంధించిన మెగా వేలం ఈ నెల 27న జరగనుంది. ఈ మెగా వేలం రూల్స్ ప్రకారం ప్రతి జట్టు గరిష్టంగా ఐదుగురు ప్లేయర్లను మాత్రమే రిటైన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో గరిష్టంగా ముగ్గురు భారత క్యాప్డ్ ప్లేయర్లు, ఇద్దరు ఫారిన్ ప్లేయర్లు, ఇద్దరు క్యాప్డ్ ప్లేయర్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక వేలం పర్స్ వాల్యూను రూ.15 కోట్లుగా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆయా ఫ్రాంచైజీలు తమ జట్లలోని ప్లేయర్ల రిటైన్, రిలీజ్ జాబితాలను ఖరారు చేశాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌తో పాటు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తమకు కలిసొచ్చే ఆటగాళ్లను రిటైన్ చేసుకొని

### ఫ్రాంచైజీల రిటైన్ లిస్ట్‌లో ప్లేస్ సేఫ్

అవసరం లేని ఆటగాళ్లను వేలంలోకి వదిలేసాయి. ముంబై, బెంగుళూరు, ఢిల్లీ ఐదుగురి ఆటగాళ్లను, యూపీ ఒకే ఒక్క ప్లేయర్‌ను అంటిపెట్టుకుంది. ముంబై అట్టిపెట్టుకునే జాబితాలో నాట్ సీవర్ బ్రంట్ (రూ.3.5 కోట్లు), హర్మన్‌ప్రీత్ కౌర్ (రూ.2.5 కోట్లు), కమిలిని, రిలీజ్‌లో అక్షితా మహేశ్వరి, పూజా, ఢిల్లీ రిటైన్‌లో జెమీమా రోడ్రిగ్స్(రూ.2.2 కోట్లు), షఫాలీ వర్మ(రూ.2.2 కోట్లు), నికీ ప్రసాద్, రిలీజ్ లిస్ట్‌లో చరణి, నందిని కశ్యప్, అరుంధతిరెడ్డి, మిన్ను మణి, రాధా యాదవ్, స్నేహ దీప్తి, టిటాస్ సాధు. రాయల్ ఛాలెంజర్స్ రిటైన్‌లో స్మృతి మంధాన(రూ.3.5 కోట్లు), రిచా (రూ.2.75 కోట్లు), రిలీజ్‌లో రాఘవి బిస్త్, మేఘన, శోభనా, సోఫీ డివైన్, రేణుకా, యూపీవారియర్స్ రిలీజ్‌లో క్రాంతి, దీప్తి శర్మ, చమరి అతపత్తు, సోఫీ ఎక్లెస్టోన్, సైమా, గుజరాత్ జెయింట్స్ రిలీజ్ లిస్ట్ దయాళన్ హేమలత, మేఘనా సింగ్.



# ఫిడే వరల్డ్ కప్‌లో.. భారత్ గ్రాండ్ మాస్టర్ల దూకుడు

**న్యూఢిల్లీ:** ఫిడే వరల్డ్ కప్‌లో భారత గ్రాండ్ మాస్టర్లు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇందులో భాగంగా విదిత్ గుజరాతీ ఎట్టకేలకు రెండో ర్యాపిడ్ గేమ్‌లో అర్జెంటీనా వండర్ కిడ్ ఫాస్టినో ఓరో డిఫెన్స్‌ను ఛేదించగలిగాడు. వి ప్రణవ్, ఎం ప్రాణేష్ కూడా ఈ టోర్నమెంట్‌లో మూడవ రౌండ్‌కు చేరుకుని మొదటి సెట్ ర్యాపిడ్ గేమ్‌లలో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. రెండు క్లాసికల్ గేమ్‌లలో 12 ఏళ్ల ఓరో ఒత్తిడి తెచ్చినా కానీ విదిత్ రెండవ రాపిడ్ గేమ్‌లో బ్లాక్ పావులతో 52మూవ్‌ల విజయాన్ని సాధించాడు. అలాగే ప్రణవ్ నార్వేకు చెందిన ఆర్యన్ తారిని ఓడించగా, ప్రాణేష్ జర్మనీకి చెందిన దిమిత్రిజ్ కొల్లార్స్‌ను ఓడించి ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్, ఎరిగాసి అర్జున్, పి హరికృష్ణ, కార్తీక్ వెంకట్రామన్, దీప్తయన్ ఘోష్ వంటి వారితో తదుపరి రౌండ్‌లో చేరాడు. అయితే మరో భారత్ గ్రాండ్ మాస్టర్ నిహాల్ సరిన్ బిలీ స్టామటిస్ కౌర్కొలోస్ ఆర్దిటిస్ (గ్రీస్) చేతిలో ఓడిపోయాడు. ఇక విదిత్ ఇప్పుడు అమెరికాకు చెందిన సామ్ షాంక్లాండ్‌తో తలపడనున్నాడు. అతను రెండవ రౌండ్‌లో గ్రాండ్‌మాస్టర్ వాసిల్ ఇవాన్‌చుక్‌ను ఓడించాడు. ఇతర బోర్డులలో జరిగిన రెండవ క్లాసికల్ గేమ్‌లో ప్రపంచ జూనియర్ ఛాంపియన్ ప్రణవ్, రూక్‌పాన్ ముగింపులో 44 కదలికలలో మొదటి రాపిడ్ గేమ్‌ను గెలుచుకున్నాడు. ఆ తర్వాత అతను రెండవ గేమ్‌లో బ్లాక్‌తో నార్వేజియన్‌ను డ్రాగా ముగించాడు. ప్రాణేష్, కొల్లార్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో, బ్లాక్ గేమ్ ఆడుతున్న భారత ఆటగాడు, రెండవ రాపిడ్ గేమ్‌లో 24వ మూవ్‌లో ఆధిక్యాన్ని సాధించాడు.

## వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికా పాకిస్థాన్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. ఫైసలాబాద్‌లోని ఇక్బాల్ స్టేడియంలో శుక్రవారం జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్‌పై 8 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఈ విజయం దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను 1-1తో సమంచేయడంలో సహాయపడింది. దక్షిణాఫ్రికా 270పరుగుల లక్ష్యంలో భాగంగా లువాన్‌డ్రే ప్రిటోరి యస్ (46) తో కలిసి 81 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం ఇన్నింగ్స్‌కు వేదికగా నిలిచింది. డి కాక్, టోనీ డి జోర్జ్ (63 బంతుల్లో 76) ల మధ్య 153 పరుగుల భాగస్వామ్యంతో ఇన్నింగ్స్ నిజంగా సజీవంగా మారింది. డి జోర్జ్ బౌండరీలతో నిండిన ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌కు భారీ నష్టాన్ని కలిగించాడు. డి కాక్, స్టాండ్‌ఇన్ కెప్టెన్ మాథ్యూ బ్రీట్జ్కే (17) తో కలిసి, దాదాపు 10 ఓవర్లు మిగిలి ఉండగానే ఛేజింగ్‌ను 40.1 ఓవర్లలో 270/2 వద్ద ముగించాడు. మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్తాన్, దక్షిణాఫ్రికా పేస్ దాడికి ప్రారంభంలోనే విఫలమైంది. ఎడమచేతి వాటం సీమర్ నాండ్రే బర్గర్ మొదటి 5 ఓవర్లలోనే ఫఖర్ జమాన్, బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్ వికెట్లతో సహా 4/46 వికెట్లు తీసుకు న్నాడు. అతని కఠినమైన పేస్, స్వింగ్ పాకిస్తాన్‌ను 22/3 వద్ద కుప్పకూల్చాయి. లెగ్‌స్పిన్నర్ న్యాబా పీటర్ కెరీర్‌లో అత్యుత్తమ గణాంకాలు 3/55 సాధించాడు. ప్రారంభ పతనం ఉన్నప్పటికీ, సైమ్ అయూబ్ (53), సల్మాన్ అలీ ఆఘా (69), మహ్మద్ నవాజ్ (59) ప్రతిఘటించి పాకిస్తాన్‌ను 269/9కి పెంచారు. అయితే, దక్షిణాఫ్రికా ఫామ్‌లో ఉన్న టాప్ ఆర్డర్‌ను అధిగమించలేకపోయారు.

## అనధికారిక మ్యాచ్‌లో..

# భారత్‌కు 34 రన్స్ ఆధిక్యం



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్ 34 పరుగుల ఆధిక్యంలో ఉంది. రెండో అనధికారిక టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 47.3 ఓవర్లలో 221 పరుగులకే ఆలౌట్ అయింది. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అకెర్‌మన్ విధ్వంసకర శతకంతో ఒంటరి పోరాటం చేశాడు. సహచరులు సహకరించకపోయినా, ఒక్కడే నిలబడి 200 పరుగుల మార్కును దాటించాడు. కేవలం 118 బంతుల్లోనే 17 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 134 పరుగులుచేశాడు. అకెర్‌మన్ కాకుండా దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో జోర్డన్ హెర్మన్ (26), సుబ్రాయన్ (20) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో టీమ్ కెప్టెన్ టెంబా బావుమా సహా నలుగురు డకౌట్లయ్యారు. అంతకు ముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 255 పరుగులకు ఆలౌట్ అయింది. ధృవ్ జురెల్ (132) వీరోచిత శతకంతో టీమిండియా పరువు కాపాడాడు. 126 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన జురెల్ టెయిలెండర్లు కుల్దీప్ (20), సిరాజ్ (15) సహకారంతో టీమిండియాకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. భారత్ ఇన్నింగ్స్‌లో సీని యర్లు కెఎల్ రాహుల్ (19), సాయి సుదర్శన్ (17), అభిమన్యు ఈశ్వరన్ (0), దేవదత్ పడిక్కల్ (5), రిషబ్ పంత్ (24) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. ఇక దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 221 పరుగులకు ఆలౌట్ కావడంతో భారత్ 34 పరుగుల ఆధిక్యంలోఉంది.

## హాంగ్‌కాంగ్ సిక్సస్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్‌కు పరాభవం



**న్యూఢిల్లీ:** భారత్ చేతిలో పాకిస్థాన్‌కు మరోసారి పరాభవం ఎదురైంది. హాంగ్‌కాంగ్ సిక్సస్ టోర్నీలో పాకిస్థాన్‌పై భారత్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 2 పరుగుల తేడాతో విజయం సాధించింది. మాంగ్ కాక్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 6 ఓవర్లలో 4 వికెట్లు నష్టానికి 86 పరుగులు చేసింది. ఓపెనర్లు రాబిన్ ఊతప్ప (28), భరత్ చిప్లి (24) ఒక మాదిరిగా ఆడారు. ఆఖర్లో కెప్టెన్ దినేశ్ కార్తిక్ (17 నాటౌట్) సైతం బ్యాట్‌కు పనిచెప్పాడు. భారత్ ఇన్నింగ్స్‌లో స్టువర్ట్ బిన్ని 4, మిధున్ 6 పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో మహమ్మద్ షెహజాద్ 2, అబ్దుల్ సమద్ ఒక వికెట్ తీశారు. అనంతరం పాకిస్థాన్ 87 పరుగుల లక్ష్య ఛేదనలో వరుణుడు అడ్డు పడ్డాడు. దీంతో పాక్ స్కోర్ 41/1 (3 ఓవర్లు) వద్ద ఉండగా వర్షం మొదలైంది. ఎంతకీ తగ్గకపోవడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం భారత్‌ను విజేతగా ప్రకటించారు. మ్యాచ్ ముగిసే సమయానికి ఖ్వాజా సఫీ (18 నాటౌట్), అబ్దుల్ సమద్ (16 నాటౌట్) క్రీజులో ఉన్నారు. మాజ్ సదాఖత్ (7) ఔట్ కాగా, సదాఖత్ వికెట్ స్టువర్ట్ బిన్నికి దక్కింది. ఈ టోర్నీలో భారత్ తమ తదుపరి మ్యాచ్ కువైట్‌తో తలపడనుంది.

# స్టాక్ మార్కెట్లకు మూడో రోజూ తప్పని నష్టాలు




**ముంబయి, నవంబరు 7:** అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల ధోరణులు, విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకే ఎక్కువ ఆసక్తిచూపించడంతో భారత స్టాక్ సూచీలు మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయంనుంచే నష్టాలతోట్రేడింగ్ ప్రారంభం అయింది. పిఎస్‌యు బ్యాంకుల్లో కొనుగోళ్ల మద్దతుతో ఒకదశలో లాభాల్లోకి వచ్చి మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. దీనితో వారాంతంలో సూచీలకు భారీ నష్టాలకు కొంత బ్రేక్‌పడింది. నిఫ్టీ 25,500 దిగువన ట్రేడింగ్ ముగించింది. సెన్సెక్స్ 83,150.15 పాయింట్ల వద్ద ప్రారంభం అయి ఇంట్రాడేలో 82,670.95వద్ద కనిష్టస్థాయికి వెళ్లింది. ఆ తర్వాత లాభాల్లోకి వచ్చిన సూచీ చివరికి 94.73 పాయింట్లవద్ద నష్టంతో ముగిసింది. 83,216.28వద్దముగిసింది. నిఫ్టీకూడా 17.40 పాయింట్ల నష్టంతో 25,492.30వద్ద స్థిరపడింది. డాలరుతోరూపాయి మారకం విలువలు 88.65గా నడిచింది. సెన్సెక్స్ సూచీల్లో బ్లాక్‌డీల్ తో ఎయిర్‌టెల్ సుమారు 4శాతం నష్టపోయింది. 0.8శాతం వాటాను సింగ్‌టెల్ విక్రయించడంతో ఎయిర్‌టెల్‌షేర్లు ఒత్తిడిలో ముగిసాయి. టెక్‌మహీంద్ర, ట్రెంట్, రిలయన్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టాల్లోముగిసాయి. బజాజ్‌ఫైనాన్స్, టాటా స్టీల్, మహీంద్ర అండ్ మహీంద్ర, బజాజ్ ఫిన్‌సెర్వ్, ఐసిఐసిఐబ్యాంకు షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ ముడిచమురుబ్యారెల్‌కు 64 డాలర్లవద్ద కొనసాగితే ఔన్స్ బంగా రంధరలు 4004 డాలర్లవద్ద ట్రేడ్ అయింది.

# రిటైల్‌ద్రవ్యోల్బణం 0.6% అంచనా

### రేటింగ్ సంస్థల ఆర్థికవేత్తల విశ్లేషణ



**న్యూఢిల్లీ, నవంబరు 7:** దేశంలో రిటైల్‌ద్రవ్యోల్బణం రికార్డుస్థాయికి అక్టోబరులో నమోదు అయింది. కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకుకారణం. జిఎస్టీ, సేవలరంగ పన్నులు తగ్గింపు కూడా ఒకింత కారణం అయింది. రిజర్వుబ్యాంకు అంచనాలు కూడా ద్రవ్యోల్బణం పరంగా తగ్గించింది. మార్కెట్ నిపుణులు ఎక్కువశాతం 0.2నుంచి 0.6శాతంగా రిటైల్‌ద్రవ్యోల్బణం ఉంటుందని వెల్లడించారు. సెప్టెంబరులో నమోదయిన 1.5శాతంతో పోలిస్తే తగ్గుతుందని అంచనావేసారు. ఆర్‌బిఐ కూడా తన ఎంపిసి సమీక్షలో ఈ ఆర్థికసంవత్సరం రిటైల్‌ద్రవ్యోల్బణం 2.6శాతం మించకపోవచ్చని వెల్లడించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా అంచనాలు చూస్తే 0.4నుంచి మైనస్ 0.6శాతంగా ఉండవచ్చని వెల్లడించింది. జిఎస్టీ రేట్ క్రమబద్దీకరణ ఇందుకు దోహదంచేస్తుందని బీవోబీ అంచనావేసింది. ఇక్రా అంచనాలనుచూస్తే అక్టోబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 0.5శాతంగా ఉంది. ఎంపిసి కమిటీ డిసెంబరులో మళ్లీ సమావేశం కానుంది. అప్పటికి సగతున 2026లో రిటైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుతం ఉన్న 2.6శాతంనుంచి 2.6శాతంగా ఉండవచ్చని ఇక్రా ఆర్థికవేత్త అదితినాయర్ అన్నారు. డిబిఎస్ బ్యాంకు ఆర్థికవేత్త రాధికా రావు మాట్లాడుతూ రిటైల్‌ద్రవ్యోల్బణం మరింత తగ్గుతుందని వెల్లడించారు. వార్షికపద్దతిలోచూస్తే ద్రవ్యోల్బణం 0.2శాతం తగ్గుతుందని వెల్లడించారు.

# రూ.2 లక్షలకు చేరువకానున్న వెండి

### పెరుగుతున్న పెట్టుబడులే కారణమంటున్న రేటింగ్ సంస్థలు



**న్యూఢిల్లీ, నవంబరు 7:** అమెరికా, భారత్‌లమధ్య జరుగుతున్న వాణిజ్యచర్చలు కొలిక్కివచ్చేలోపే వెండి బంగారంధరలపై ఈ ప్రభావం ఎక్కువ చూపిస్తోంది. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న బంగారం, వెండి ధరలకు ఈ చర్చలు కొలిక్కివస్తే బ్రేక్ వేసే అవకాశం ఉంది. దేశ ఫ్యూచర్స్ మార్కెట్లో బంగారం ధరలు వాటి గరిష్ట స్థాయి నుండి 10 శాతానికి పైగా తగ్గాయి. ఇంతలో వెండి ధరలు వాటి గరిష్ట స్థాయి నుండి దాదాపు 14 శాతం తగ్గాయి. అంటే బంగారం,వెండి ధరలు ఇప్పటికే ఒక నెల రోజుల్లో గణనీయమైన దిద్దుబాటును చూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ప్రస్తుతం ఔన్సుకు 48 డాలర్లనుండి 50డాలర్ల వరకు ఉంది. ప్రస్తుత సంవత్సరం చివరి వరకు వెండి ధరలు ఈ శ్రేణిలో ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇంకా వచ్చే ఏడాది మధ్య నాటికి, వెండి ధరలు ఔన్సుకు 60 నుండి 75డాలర్ల వరకు చేరుకోవచ్చు. చైనా, భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా తిరిగి తెరిచినందున నిపుణులు వెండి ధరలపై గణనీయమైన పందెం వేస్తున్నారు. ఈనేపథ్యంలో కిలో వెండి రెండులక్షలరూపాయలు దాటినా ఆశ్చర్యపోనవసరం లేదని రేటింగ్ సంస్థలు పేర్కొంటున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలు, సౌర ఫలకాల ఉత్పత్తి పెరుగుతోంది. చైనా, యునైటెడ్ స్టేట్స్ మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారు కావడం వల్ల చైనా పరిశ్రమలు గణనీయమైన వృద్ధికి దారి తీస్తాయి. తత్ఫలితంగా వెండికి పారిశ్రామిక డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14